RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 307 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, ఫిబ్రవరి, 11, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

# ప్రభుత్వ భూములు కబ్జా ఆపై విక్రయాలు..?

- గత ప్రభుత్వంలోని పదుల సంఖ్యలో కబ్జాలు చేసిన కథానాయకుడు..?
- అమాయక ఎస్టి సామాజిక వర్గం ని మోసగించిన అగ్ర నాయకుడు..?
- రాజకీయాల మాటున కబ్జాలు చేసి లక్షల్లో విక్రయాలు..!
- ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వం భూములు పై కన్నేసిన ఘరానా మోసగాడు..!?
- భూములను కబ్జా చేసి అమాయక ఎస్టి యువకులను బానిసత్వం చేసుకున్న వైనం..!?
- ప్రశ్నించే తత్వంలేక మౌనం వహిస్తున్న బలహీన వర్గం..!?
- భూములు పోయి నేటికీ కూలీలుగా జీవనం కొనసాగిస్తున్న అమాయకులు...!



12లో..

# మహా కుంభమేళాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..

## త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం



ప్రయోగ్‌రాజ్,ఫిబ్రవరి 10: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళకు చేరుకున్నారు. ముందస్తు ప్రణాళిక లో భాగంగా పూర్తి బందోబస్తును యూపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ఉదయం 11 గంటలకు మహాకుంభమేళ జరుగున్న ప్రయాగ్‌రాజ్లోని సంగమంలో పవిత్ర స్నానం చేశారు. అనంతరం ఆమె భగవాన్ సూర్యునికి అర్ఘ్యం సమర్పించారు. స్నానానికి ముందు మాతా గంగకు పుష్పాలు అర్పించారు. అనంతరం గంగా పూజ, ఆరతి చేశారు. అనంతరం ఆమె అక్కడే ఉన్న అక్షయ వట,లేటే హనుమాన్ మందిరానికి వెళ్లి.. దర్శనం చేసుకోనున్నారు. అలాగే ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. రాష్ట్రపతితో పాటు ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి, గవర్నర్ ఆనందీబెన్ పటేల్ కూడా ఉన్నారు.



# ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు బయల్దేరిన మోడీ

ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ పర్యటనకు బయల్దేరారు. ఫ్రాన్స్, అమెరికా దేశాల్లో ఆయన పర్యటన కొనసాగనుంది.ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాబోయే కొన్ని రోజులు తాను ఫ్రాన్స్, అమెరికాలో ఉంటానని చెప్పారు.ఫ్రాన్స్ లో జరిగే ఏఐ యాక్షన్ సమ్మిట్ లో పాల్గొంటానని పేర్కొన్నారు. ఇండియా-ఫ్రాన్స్ సంబం ధాలను మరింత బలోపేతం చేసుకునే దిశగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తో చర్చలు జరుపుతానని వెల్లడించారు. మార్సిల్లేలో కాన్సులేట్ ను కూడా ప్రారంభించనున్నట్టు కూడా తెలిపారు.నా మిత్రుడుడొనాల్డ్ ట్రంప్‌ని కలవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నా" అని ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ట్రంప్ మొదటి పదవీకాలంలో నిర్మించబడిన ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడాని పర్యటన సహకరిస్తుందని మోడీ అన్నారు.

## ప్రజాస్వామ్యంలో పార్టీలకు

# హక్కులు ఉంటాయి

### పార్లమెంటరీ ప్రక్రియను ఫ్రస్టేషన్‌కు గురి చేయొద్దు: సుప్రీం




ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్ట్ కీలక వ్యాఖ్యలు...

**(తెలంగాణ పత్రిక బ్యూరో) ఫిబ్రవరి10:** బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ ఫిబ్రవరి 18కి వాయిదా పడింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయి,జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సమయంలో తెలంగాణ స్పీకర్‌తరపున ముకుల్‌రోహ్గతి వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. తమకు వాదనలు వినిపించేందుకు రెండు మూడు రోజులు సమయం కావాలని కోరారు. రోహ్గతి విజ్ఞప్తిపై స్పందించిన అత్యున్నత న్యాయ స్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్లమెంటరీ ప్రక్రియను ఫ్రస్టేషన్‌కు గురి చేయొద్దు. ప్రజాస్వామ్యంలో పార్టీలకు హక్కులు ఉంటాయి. తగిన సమయం అంటే ఏంటి? అని ప్రశ్నించింది.పార్టీ మారి పది నెలలు అవుతుంది. ఇది రీజనబుల్ టైంకాదా? అని వ్యాఖ్యానించింది. అందుకు సుప్రీం కోర్టు ఇచ్చిన టైం ప్రకారం, రీజనబుల్ టైం అంటే మూడు నెలలే అంటే బీఆర్ఎస్ తరుపు న్యాయవాది తన వాదనల్నివినిపించారు. ఇరు పక్షాలవాదనలు విన్న కోర్టు,ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత కేసు విచారణను వాయిదా వేసింది.

## ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీకి తగిన

# గుణపాఠం చెప్పాలి

### బీజేపీ మతతత్వ ఎజెండాతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తోంది : మంత్రి పొన్నం



**కరీంనగర్,ఫిబ్రవరి,10,తెలంగాణ పత్రిక :** కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, జిల్లా ఎమ్మెల్యేలు.. ఎమ్మెల్సీలు- మాజీ మంత్రులు షబ్బీర్ అలీ, జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్‌ని అర్బన్ నక్సల్స్ అని ముద్ర వేస్తున్నారు మతోన్మాదులు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ మతతత్వ ఎజెండాతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ కి తగిన గుణపాఠం చెప్పాలని అభ్యర్థిస్తున్నానని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరుతున్నాని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరంర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకమైన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలని, గ్రాడ్యుయేట్లకు కాంగ్రెస్ ఎంతో మేలు చేసిందన్నారు. నాలుగు జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, నాటి ప్రభుత్వాన్ని జీవన్ రెడ్డి గడగడలాడించారన్నారు. ఈ ఎన్నిక కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మక మన్నారు. అనంతరం పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. అన్ని కోణాల్లో నుంచి పరిశీలించి సత్తా ఉన్న నరేందర్ రెడ్డి ని అభ్యర్థిగా ఎంపిక చేయడం జరిగిందని, కాంగ్రెస్ అంటే కమిట్మెంట్ పార్టీ అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ ఇస్తామని చెప్పాము ఇచ్చామని, బీజేపీ తో కేసీఆర్ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. కేసీఆర్ ఏడాదికి 5వేల ఉద్యోగాలు ఇస్తే సీఎం రేవంత్ నెలకు 5వేల ఉద్యోగాలు ఇస్తున్నారన్నారు. ఖాళీలు భర్తీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని, కేంద్రమంత్రిగా ఉండి బండి సంజయ్ రూపాయి కూడ తీసుకు రాలేదన్నారు. బడ్జెట్ లో తెలంగాణ రూపాయి పెట్టించలేని బీజేపీ నలుగురు ఎంపీ లు సమాధానం చెప్పాలని, కాంగ్రెస్ మాట నిలుపుకుంది కాబట్టి నరేందర్ రెడ్డి కి ఓటు వేయాలన్నారు.

# అర్ధరాత్రి దాడులు.. ఆపై కేసుల నుండి తొలగింపు..?



పట్టుబడిన వారు పదిమంది
కేసులు పెట్టింది ఏడుగురుపైనేనా !
పట్టుబడిన వారిలో
బడిపంతులు ఉన్నట్లు సమాచారం
టీచర్ వద్ద నుండి భారీ స్థాయిలో సొమ్ము
వసూల్ అంటూ ప్రచారం
పట్టుబడిన వ్యక్తుల చరవాణి పై బారసారాలు ?
గాండ్ల గూడెం గ్రామ నడివుడ్డున పెద్ద చెరువు
వద్ద సెటిల్మెంట్లు అంటున్న ప్రజానికం
పేట రక్షక నిలయంలో వింత విధానాలు

12లో..

## కర్ణాటకలో వింత ఘటన...! తింటావా అని అడిగితే

# చనిపోయిన వ్యక్తి లేచాడు..?

**(తెలంగాణ పత్రిక బ్యూరో) ఫిబ్రవరి10, కర్ణాటక:** 45 ఏళ్ల బిష్ణప్ప అశోక గుడిమణి అలియాస్ మాస్టర్ జీవించి మరణిం చిన వ్యక్తి. బిష్ణప్ప బంకాపూర్‌లోని మంజునాథ నగర్ నివాసి. బిష్ణప్ప గత నాలుగు రోజులుగా అనా రోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ సమయంలో,అతను ధార్వాడ్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందు తున్నాడు. శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలు కనిపించ డంతో వైద్యులు ఆయన మృతి చెందినట్లు ప్రకటించారు. తరువాత, అతని భార్య షీలా,బంధువు లతో కలిసి, మృత దేహాన్ని అంబులెన్స్‌లో బంకాపూర్‌కు తీసుకెళ్లారు. బంకా పూర్ దగ్గరకు రాగానే, భార్య ధాబా వచ్చింది. మీరు భోజనం చేస్తారా? అనగానే ఒక్కసారే తల కదిలించాడు. దీనితో భయపడిపోయిన అతని భార్య షీలా వారి బంధు వులు బిష్ణప్పను షిగ్గావ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు అతన్ని పరీక్షించినప్పుడు,ఆ వ్యక్తి బతికే ఉన్నాడని నిర్ధా రించారు. ప్రాథమిక చికిత్స అందించిన తర్వాత వైద్యులు అతన్ని హుబ్బళ్లి కిమ్స్ ఆసుపత్రికి పంపారు. మృతదేహంగా తీసుకువచ్చిన అదే అంబులెన్స్‌లో మృతదేహాన్ని కిమ్స్ కు




తరలించారు. బిష్ణప్ప ప్రస్తుతం కిమ్స్‌లోని అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్నాడు. బిష్ణప్ప ఇంటి దగ్గర ఆయన అంత్యక్రియలకు కుటుంబం అన్ని ఏర్పాట్లు చేసింది. అతని స్నేహితులు దారి పొడవునా సంతాప బ్యానర్లు పెట్టారు. మరణ వార్త వాట్సాప్ సోషల్ మీడియాలో కూడా వ్యాపించింది. బంకాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన బ్యానర్లను తొలగించారు. మరోవైపు, బిష్ణప్ప హుబ్బళ్లిలోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కొనసాగిస్తున్నారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న కత్తి కార్తిక



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి10(తెలంగాణ పత్రిక):దుబ్బాక మున్సిపల్ పరిధిలోని 3 వ వార్డు లో వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కనకాల దేవయ్య కుమార్తె సుచరిత -వినయ్ ల నిశ్చితార్థ వేడుకలో సోమవారం బిఆర్ఎస్ రాష్ట్రనాయకురాలు కత్తి కార్తిక గౌడ్ హాజరై వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మాజి కౌన్సిలర్ మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, మహేందర్ గౌడ్, సాయగౌడ్, దుబ్బరాజా గౌడ్, అనిల్, కామేజి అనురాధ, ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన దుకాణం పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 10):జహీరాబాద్ పట్టణం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ పటేల్ గారి నూతన దుకాణం పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి పాల్గొని శంకర్ పటేల్ కుటుంబం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ మహ్మద్ అబ్దుల్ ముబీన్ జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నర్సింహారెడ్డి మాజీ %ూవీజ% వైస్ చైర్మన్ గౌని శివకుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి అరుణ్ కుమార్ అశ్విన్ పాటిల్ మరియు తదితరులు పాల్గొన్నారు

## నిత్యవసర సరుకులు మరియు ఆర్థిక సహాయాన్ని అందజేసిన తుమ్నూరి తుల్జయ్య



రాయికోడ్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10 రాయికోడ్ మండల పరిధిలోని రాయిపల్లి గ్రామానికి చెందిన బుర్జుకాడి మహమూద్ సాబ్ ఇటీవల కరెంట్ సర్క్యూట్ వల్ల ఇళ్లు మొత్తం కాలిపోవటం జరిగింది. వారి కుటుంబానికి భవాని ఫర్టిలైజర్ యజమాని తుమ్నూరి తుల్జయ్య 10000/- రూపాయలు ఆర్థిక సహాయం మరియు నిత్యావసర సరుకులు అందించటం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నేత కాశీ బస్వరాజ్ పాటిల్ మండల బీఆర్ఎస్ యువ నాయకుడు మల్లు పటేల్ మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి అశోక్ గ్రామ కుర్మసంఘం అద్యక్షులు రుక్మమొల్ల అశోక్ గ్రామ పెద్దలు విజప్ప పటేల్ మాణేప్ప పటెల్ యాదుల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## దాతల సహకారంతో మల్గి మల్లన్న గట్టు సిసి రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10 జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల పరిధిలోని మల్గి లో దాతల సహకారంతో మల్గి మల్లన్న పాదాల నుండి మల్గి మల్లన్న గుట్ట పై వరకు సిసి రోడ్ నిర్మాణం గురించి భూమి పూజ చేసిన మాజీ సర్పంచ్ మల్గి మల్లన్న ఆలయ కమిటీ అధ్యక్షులు జట్గొండ మారుతి వారితో పాటు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సిద్ధారెడ్డి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మహేష్ నగేష్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు

## వనపర్తి ప్రజావాణిలో జిల్లా ఎస్పీకి పిర్యాదులు

వనపర్తి పిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక రాతినిధి): ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన 07 మంది భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణిలో మొత్తం 07 ఫిర్యాదులు 3.భూ ఫిర్యాదులు, 3పరస్పర గొడవలు, 1.భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు.



# బీసీలు అన్ని రంగాల్లో ఎదగాలి :ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## తెలంగాణ బీసీ మహాసభ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో : షాద్‌నగర్: తెలంగాణ బీసీ మహాసభ నూతన సంవత్సర డైరీను షాద్‌నగర్ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో రాణించాలని, తమ హక్కుల కోసం పోరాడి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్, బీసీ మహాసభ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కక్కువే కృష్ణాజి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు ఏవీఎం శ్రీధర్ వర్మ, యువత విభాగం మంగ అశోక్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొడిచెర్ల యాదయ్య, జిల్లా కార్యదర్శి మాధవాచారి, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, యువత విభాగం తాలూకా అధ్యక్షులు పాలాది శ్రీనివాస్, బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా మీడియా ఇంచార్జ్ క్యాత్ర మోని మల్లేష్, దిల్లీ రమణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొంకళ్ళ చెన్నయ్య ముదిరాజ్, సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ జాతీయ అఖిల భారత బీసీ సంఘటన సమితి జాతీయ అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ బీసీ కులాలను చైతన్యవంతం చేసి, సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పన కోసం బీసీ మహాసభ నిరంతరం పోరాటం చేస్తుందని, అలాగే తెలంగాణలో 60 శాతం ఉన్న బీసీలకు సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, రాజకీయ అధికారాన్ని సాధించేందుకు బీసీ మహాసభ మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం బీసీ నాయకులు, కార్యకర్తలు, యువత తదితరుల చురుకైన పాల్గొనితో విజయవంతంగా నిర్వహించబడింది.

## ఇందిరమ్మ ఇల్లు నమూనా నిర్మాణ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



ధర్మసాగర్ ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం లో భాగంగా నమూనా ఇంటిని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్నారు. ఈ ఇందిరమ్మ ఇల్లు ఇంటి నిర్మాణ కార్యక్రమంలో భాగంగా పరిశీలన నిమిత్తం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఎంపీడీవో కార్యాలయంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు ఇంటి నమూనా గూర్చిన పూర్తి సమాచారంను హౌసింగ్ కార్పొరేషన్ ఎఇ ల నుండి అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణానికి కావలసిన సామాగ్రి సిమెంటు ఇసుక ఐరన్ ఇటుకలు వాటి ఖర్చు వాటిని ఎక్కడినుండి కొనుగోలు చేయాలి అనే విషయాలను అధికారులతో చర్చించారు. 5లక్షల వరకు ఖర్చుతో ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా ప్రణాళికను తయారు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈలు ఎంపీడీవో అనిల్ కుమార్ ఎమ్మార్వో జి సదానందం ఎం ఈ ఓ రామ్దాన్ తదితరులు పాల్గొన్నారు.

## చిరాగ్‌పల్లి గ్రామంలో పాఠశాల భవనానికి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్‌రెడ్డీ



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 10)జహీరాబాద్ మండలం చిరాగ్‌పల్లి గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్‌రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం ఉజ్వల్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని నిర్మిస్తున్నారు ఈరోజు పాఠశాల నిర్మాణానికి సోమవారం భూమిపూజ నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ మండలం మాజీ ఎంపీపీ నారాయణరెడ్డి గారు హాజరయ్యారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్‌రెడ్డి హాజరు అయి ప్రత్యేక పూజలతో పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నర్సింహారెడ్డి సీడీసీ చైర్మన్ ముబీన్ మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్ చిరాగ్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్ లు, మాజీ కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మరియు ఆయా మండలాల అధ్యక్షులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రాత్రికి రాత్రే త్రాగునీటి బోరు మాయం



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక10: చిన్నంబావి మండలంలోని కొప్పునూరు గ్రామంలో ఐదవ వార్డులో ఉన్నటువంటి ప్రజల దహర్తిని తీర్చే చేతిపంపు బోరును తొలగించి నేటికి నెల రోజులు అవుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు కాలనీ ప్రజలకు స్పందించి గ్రామపంచాయతీ కార్యదర్శికి, మరియు స్పెషల్ ఆఫీసర్ కు, ఎంపీడీవో కు, ఫిర్యాదు చేసి 20 రోజులు అవుతున్న బోరింగును అక్రమంగా తొలగించి ఇంకుడు గుంత చేసిన అధికార పార్టీ వ్యక్తిపై మరియు అతనికి సహకరిస్తున్న అధికార పార్టీ నాయకుని కి అధికారులు భయపడుతున్నారా మేము అడిగితే రెండు రోజుల్లో పునరుద్ధరిస్తారంట అని చెబుతున్నారు తప్ప 20 రోజుల నుంచి ఎలాంటి పునరుద్ధరణ చర్యలు చేపట్టకుండా కేసింగ్ పైపు పెట్టి మరమ్మతులు చేస్తున్నారు అని చెబుతున్నారే తప్ప యధావిధిగా బోరు పనిచేసే విధంగా చర్యలు మాత్రం తీసుకోవడం లేదు బోరును యధావిధిగా పునరుద్ధరించకుంటే చిన్నంబావి మండల కేంద్రంలో ఉన్నటువంటి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని కాలనీ ప్రజలు ప్రెస్ మీట్ లో చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తగరం కురుమయ్య, తగరం నరసింహ బిజెపి నాయకులు, చల్ల మధు, రాజు, లంకపల్లి వినోద్, సాయికుమార్, రమేష్, శీను, జీవన్ వీరితోపాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు

## భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అంటూ తెలంగాణ ప్రజల కోసం ప్రాణాన్ని అర్పించిన దొడ్డి కొమరయ్య.

కొత్తగూడెం ఆర్‌సి ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని దొడ్డి సినిమా వాళ్లు పోస్టర్ని ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ని ఆహ్వానించడం జరిగింది, జీవిత చరిత్రపై సినిమా నిర్మాణంలో భాగంగా ఈనెల 11వ తేదీన కొత్తగూడెం టౌన్ లో ఉన్న బీసీ భవనంలో దొడ్డి కొమరయ్య సినిమా వాల్పోస్టర్ని ఆవిష్కరిస్తున్నారు. అందులో భాగంగా. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా మాజీ మాజీ మంత్రివర్యులు శ్రీ వనమా వెంకటేశ్వరరావు గారిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ గౌరవాధ్యక్షులు పామర్తి అంకినీడు ప్రసాద్ గౌడ్, జిల్లా చైర్మన్ దూడల బుచ్చయ్య, జిల్లా కమిటీ మెంబర్స్ మహేష్ గౌడ్, దొడ్డి కొమరయ్య సినిమా డైరెక్టర్ ఎం సేనాపతి కలిసి ఆహ్వానించారు.



## మాదిగ ఉద్యోగిని వేధిస్తే సహించేది లేదు....

### అలవాల రాజా మాదిగ పెరియార్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు



కొత్తగూడెం ఆర్‌సి ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాల పరిధిలోని. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచల నియోజకవర్గంలో విధులు నిర్వహిస్తున్న మాదిగ ఉద్యోగిపై ఉద్దేశపూర్వకంగా విపక్షత ధోరణితో కొంతమంది ప్రవేటు వ్యక్తులతో బురద జలాలని ప్రయత్నం చేస్తున్న ఆధిపత్య భావజాలం కలిగిన వ్యక్తులు ఎవరైనా సహించేది లేదని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా మాదిగ పెరియార్ అన్నారు. మాదిగ ఉద్యోగి వ్యక్తిగత విలువలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న వారికి తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు. తను మాదిగ ఉద్యోగి కాబట్టే కావాలని కొంత మంది ప్రైవేట్ వ్యక్తులతో మానసికంగా ఇబ్బం దులకు గురి చేస్తున్నారని అన్నారు. మా మాదిగ ఉద్యోగికి అండగా ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని, జిల్లా కలెక్టర్ చేత అనేకసార్లు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసలు పొందిన చరిత్ర తనకు ఉందని గుర్తు చేశారు. మా మాదిగ ఉద్యోగానికి ఆటకం కలిగిస్తే ఎంతటి దాకైనా పోతామని హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు మా మాదిగ ఉద్యోగిపై వస్తున్న ఆరోపణలోపట్ల పూర్తి ఎంక్వయిరీ చేసి నిజనిర్ధారణ చేయాలని కోరారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉమ్మడి లక్ష్మీదేవిపల్లి మెజర్ గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలు పెంచాలి



కొత్తగూడెం ఆర్చి ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో కలెక్టరేట్ పరిధిలోని మహా ర్యాలీలో పాల్గొని జివో నెంబర్ 51 రద్దు చేయాలని కోరుతూ భద్రాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమంలో, పాల్గొని జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేస్తున్నా,బి ఆర్ యస్ నాయకులు మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, నవతన్ మరియు సర్పంచులు చింటూ, తాడురి రజాక్,ఎగ్బాల్, పొదిలి వెంకటాచలం, యర్రబడి శ్రీను మరియు అఖిలపక్ష నాయకులు సి ఐ టి యు నాయకులు రమెష్,సిపిఐ నాయకులు లగడపాటి రమేష్, ధనుంజయ్,యర్రయ్య, వాసం రామక్రిష్ణ, సి పి యం నాయకులు ఉబ్బనపల్లి నాగేశ్వరరావు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సంవత్సరకాలం గడిచిన ప్రారంభం కానీ మందమర్రి మార్కెట్ బస్టాండ్ లోని పబ్లిక్ టాయిలెట్స్



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక): మందమర్రి మార్కెట్లోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోనీ పబ్లిక్ టాయిలెట్స్ శంకుస్థాపన చేసి 13 నెలల గడిచిన ఇంతవరకు ప్రారంభించకపోవడంతో పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు గత సంవత్సరం జనవరి 21న లాంఛనంగా శంకుస్థాపన పనులు ప్రారంభించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మూడు నెలల కాలంలో అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్ తో పాటు సంబంధిత అధికారులను ఆదేశించారు శంకుస్థాపన చేసి 13 నెలల గడిచిన ఇంతవరకు ప్రారంభానికి నోచుకోవడం లేదు ఇప్పటికైనా ఎమ్మెల్యే పట్టణ ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే పబ్లిక్ టాయిలెట్స్ పనులను పూర్తి చేయించి అందుబాటులోకి తీసుకురావాలని పట్టణ ప్రజల తరఫున బి ఎస్ పి పార్టీ డిమాండ్ చేస్తుంది

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సంజయ్





బీర్పూర్ మండలం (తెలంగాణ దినపత్రిక)ఫిబ్రవరి 10బీర్పూర్ మండలం లో పలు వివాహా శుభ కార్యక్రమాలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .

# సంపాదకీయం

## కేంద్రీకరణ వల్ల ప్రమాదాలు

ఆధునిక భారతదేశంలో ప్రజల మనస్సుల్లో రెండు రకాల జాతీయ చైతన్యం ఉంటుందని, అందులో ఒకటి భాషా–ప్రాంతీయ జాతీయత– అంటే ఒక బెంగాలీగానో తమిళుడిగానో, ఒక గుజరాతీగానో, ఒక ఒడియాగానో–రెండవది యావత్ భారతదేశానికీ చెందిన భారత జాతీయతగా ఉంటాయని ప్రముఖ మార్క్సిస్టు పండితుడు లేటు అమలేందు గుహా ఎవ్వరూ కాదనలేని విధంగా వాదించారు. ఈ ద్వంద్వ స్వభావాన్ని గుర్తించి, ఆమోదించడం అవసరమని, ఈ రెండింటిలో ఏ ఒక్కదానిపైనో అతిగా నొక్కి రెండవదానిని విస్మరిస్తే చాలా ప్రమాదకరంగా ప్రతిస్పందనలు వస్తాయని ఆయన చెప్పాడు. అతిగా కేంద్రీకరణకు పూనుకోవడం అంటే విశాల భారత జాతీయత మీదనే ఎక్కువగా నొక్కడం అవుతుంది. అది దానికి వ్యతిరేకంగా ప్రతిచర్యలకు దారి తీస్తుంది. అది ప్రాంతీయ వేర్పాటువాదానికి, ఒక్కోసారి ఈ దేశం నుండే విడగొట్టుకోవాలనే ధోరణికి దారితీసి దేశ సమైక్యతకే ముప్పు తెస్తుంది. ఇందిరా గాంధీ హయాంలో జరిగిన కేంద్రీకరణ–అందులో హిందూత్వ–నయా ఫాసిస్టు లక్షణాలేమీ లేవు– 1980లలో అస్సాం వేర్పాటువాదానికి దారితీసిన నేపథ్యంలో అమలేందు గుహా తన వ్యాసాన్ని రచించారు. ఇప్పుడు నయా ఫాసిస్టు కేంద్రీకరణ మన ముందు అత్యంత దిగ్భ్రాంతికర వేగంతో ఆవిష్కరించబడుతున్న నేపథ్యంలో మళ్ళీ అటువంటి వేర్పాటువాద ప్రమాదమే దాని వెనుక పొంచివుంది. ఫాసిజం ఎక్కడ ఏయే ప్రత్యేకతలతో ఉన్నప్పటికీ, అనివార్యంగా కేంద్రీకరణతో ముడిపడి వుంటుంది. నిజానికి నాయకుని పట్ల భక్తితో వ్యవహరించే దాని స్వభావం వలన అధికారం యొక్క మూలాలు తల్లకిందులౌతాయి. మామూలుగా ప్రజాస్వామ్యంలో అధికార మూలాలు ప్రజల దగ్గర మొదలౌతాయి. నాయకులంటే ఆ ప్రజలకు ప్రతినిధులుగా వ్యవహరించేవారుగా ఉంటారు. కాని ఫాసిస్టు పాలన ఉన్న చోట నాయకుడు తానే యావన్మంది ప్రజలకీ ప్రతినిధిని అని ప్రకటించుకుంటాడు. ఇక్కడ ప్రజలు అంటే వాస్తవ ప్రజానీకం కాదు. ఒక ఊహాజనితమైన ఉనికి (అది కూడా మొత్తం ప్రజలలో ఒక భాగం మాత్రమే) కలిగి వుంటారు. అంటే ఇక్కడ హిందువులు లేదా ఇంకొక దేశంలో మెజారిటీ జాతిగా ఉండేవారు ఎవరైనప్పటికీ, ప్రజల్లో కొంతమందిని 'పరాయివారు'గా చిత్రించి వారిని మినహాయించి తక్కిన వారందరికీ ఏకైక ప్రతినిధి నాయకుడే ఔతాడు. ఆ నాయకుడే అధికారానికి మూలమూ, కేంద్రమూ కూడా ఔతాడు. ఈ విధంగా నిజమైన అధికారం ఎక్కడి నుంచి పుట్టుకొస్తుందో, ఆ వాస్తవాన్ని తల్లకిందులు చేసేసినప్పుడు అనివార్యంగా అది కేంద్రీకరణ రూపంలో వ్యక్తం ఔతుంది. అందుచేత ఎన్డీయే ప్రభుత్వం ముందెన్నడూ లేని విధంగా చాలా ఎక్కువగా వనరులను, అధికారాన్ని కేంద్రీకరించడం ఆశ్చర్యాన్ని కలిగించదు. నయా ఉదారవాదంతోబాటే కేంద్రీకరణ కూడా సాగుతుంది. స్వల్ప సంఖ్యలో ఉండే కార్పొరేట్–ఫైనాన్స్ గుత్తాధిపతులు నయా ఉదారవాద వ్యవస్థలో పెత్తనాన్ని చెలాయిస్తారు. తమకు అన్ని విధాలా లొంగివుండే ప్రభుత్వం చేతుల్లో అధికారాలు, వనరులు అన్నీ కేంద్రీకరించబడి వుండాలని వారు కోరుకుంటారు. ఐతే కార్పొరేట్–నయా ఫాసిస్టు కూటమి ఏర్పడడంతో, నయా ఉదారవాదం సంక్షోభంలో పడినప్పుడు, ఈ కేంద్రీకరణ క్రమం మరింత ఎక్కుగా బలపడుతుంది. ఇక్కడ ఎక్కువ వివరాల్లోకి పోనవసరం లేదు. పాత అమ్మకపు పన్ను స్థానంలో ప్రవేశపెట్టిన జిఎస్‌టి వనరుల కేంద్రీకరణకు స్పష్టమైన ఉదాహరణ. రాజ్యాంగంలో ఈ అమ్మకపు పన్ను అనేది రాష్ట్రాలకు ప్రధాన ఆదాయ వనరుగా పరిగణించబడింది. రాష్ట్రాలకు వచ్చే ఆదాయంలో దాదాపు 80 శాతం అమ్మకపు పన్ను ద్వారానే సమకూరేది. దాని స్థానంలో జిఎస్‌టి విధించినప్పుడు ముందుకు తెచ్చిన వాదనలు బూటకమైనవే అయినా, వాటికి నయా ఉదారవాదం అండ ఉంది. విలువ ఆధారిత పన్ను (వ్యాట్)–ఇదే తర్వాత జిఎస్‌టి అయింది–విధిస్తే అప్పుడు పన్ను మీద పన్ను విధించే పరిస్థితి ఉండదని, అంతేగాక, ప్రతీ వస్తువు మీదా దేశమంతటా ఒకే రేటులో పన్ను విధిస్తే దాని వలన జాతీయ మార్కెట్ అంతా ఐక్యంగా రూపొందుతుందని దీనిని సమర్థించినవారు వాదించారు. ఇలా దేశమంతటా ఒకే రేటు పన్ను విధించడానికి వేరు వేరు రాష్ట్ర ప్రభుత్వాల నుండి పన్ను విధించే అధికారాన్ని వేరే ఒక సంస్థకు అప్పగించాలని, రాష్ట్ర ప్రభుత్వాలు పన్ను విధించే తమ అధికారాలను ఆ సంస్థకు కట్టబెట్టాలని వారు చెప్పారు. ఆ సంస్థే జిఎస్‌టి కౌన్సిల్. ఇందులో రాష్ట్ర ప్రభుత్వాలతోబాటు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రాతినిధ్యం కలిగివుంటుంది. జిఎస్‌టి ని సమర్థిస్తూ చేసిన వాదనలు బూటకం అని చెప్పడానికి అమెరికా ఉదాహరణ చాలు. ప్రపంచంలోని అతి పెద్ద పెట్టుబడిదారీ దేశం అమెరికా. అక్కడ పన్ను రేట్లు రాష్ట్రాలను బట్టి మారుతూ వుంటాయి. అంటే అక్కడ సమాఖ్యతత్వం అమలు అవుతోందన్నమాట. అంతమాత్రాన అమెరికాలో ఏకీకృతమైన మార్కెట్ లేదని ఎవరూ అనలేరు. అలాగే వేర్వేరు రాష్ట్రాలలో వేర్వేరు పన్ను రేట్లు ఉండడం అమెరికా బలమైన ఆర్థిక శక్తిగా ఎదగడానికి ఆటంకం కాలేదు. జిఎస్‌టి అంటే రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన అధికారాన్ని అవి ఒదులుకోవడమే. ఐతే అలా ఒదులుకోడానికి ఒక హామీ ఇచ్చి రాష్ట్రాలను ఒప్పించారు. జిఎస్‌టి అమలు మొదలైన సంవత్సరం నుండి పన్ను ఆదాయంలో ఆ యా రాష్ట్రాలకు కలిగే వృద్ధి గనుక 14 శాతం కన్నా తక్కువ ఉంటే ఆ కొరవను ఐదేళ్ళపాటు కేంద్రం భర్తీ చేస్తుందన్నదే ఆ హామీ. నిజానికి జిఎస్‌టి అమలులోకి వచ్చిన తర్వాత కాలాన్ని ఆ ముందు కాలంతో పోల్చుకుంటే రాష్ట్ర జిఎస్‌టి (ఎస్‌జిఎస్‌టి) నుండి వచ్చే ఆదాయం, కేంద్రం నుండి వచ్చే నష్ట పరిహారం కలిపి పెరిగిన రేటు కన్నా జిఎస్‌టి ద్వారా వచ్చిన ఆదాయం పెరిగిన రేటు ఎక్కువగా ఉంది. అంటే జిఎస్‌టి వర్తించే సరుకుల మీద పాత విధానం ప్రకారమే రాష్ట్రాలు పన్నులు విధించివుంటే వాటికి ఎక్కువ ఆదాయం లభించి వుండేదన్నమాట. కేంద్రం ఇచ్చే నష్టపరిహారాన్ని కలుపుకున్నా, ఇంకా రాష్ట్రాలు నష్టపోతున్నాయి. అంతకన్నా ముఖ్యంగా రాష్ట్రాలు తమకు రాజ్యాంగబద్ధంగా లభించిన హక్కును కోల్పోయాయి. ఇప్పుడు కేంద్రం ముందు అడుక్కు తినేవాళ్ళుగా మిగిలిపోయాయి. ఫెడరల్ స్వభావానికి ఇది తీవ్ర విఘాతం. వనరుల కేంద్రీకరణతోబాటు అధికారాల కేంద్రీకరణ కూడా సాగుతోంది. ఇందుకు కేంద్రం నియమించే గవర్నర్లు ఒక సాధనంగా ఉపయోగపడుతున్నారు. నమ్మకమైన హిందూత్వవాదులో, లేకపోతే కేంద్రం చెప్పు చేతల్లో మెలిగే అధికారులో మాత్రమే ఈ మధ్య గవర్నర్లుగా నియమించబడుతున్నారు. దీనిని మొదట్లో ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. గవర్నరు పదవి అనేది గౌరవ సూచకమైనదని, నామక: అధికారాలు మాత్రమే ఉంటాయని, ఆ పదవిలో రిటైరైన రాజకీయ నాయకులనో, అధికారులనో నియమించడం వలన పెద్ద ప్రమాదం ఏమీ లేదని అనుకున్నారు. కాని ఈ మధ్య కాలంలో గవర్నర్లు అన్ని వ్యవహారాల్లో వేలు పెడుతూ ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వపు కార్యకలాపాలకు ఆటంకంగా తయారౌతున్నారు. గవర్నర్లు ఈ విధంగా వ్యవహరిస్తున్న ఒక కీలకమైన రంగం విశ్వవిద్యాలయాలు. ఇక్కడ గవర్నర్లు చాన్సలర్లుగా వ్యవహరిస్తారు. అదొక గౌరవపూర్వకమైన హోదాయే. ఆ హోదాలో గవర్నరు వైస్ చాన్సలర్లనుని యమిస్తూ ఆదేశాలు జారీ చేస్తారు.

# వెదురు సాగు చేసే రైతుల ఇంట సిరుల పంట

### -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 10 ( తెలంగాణ పత్రిక): వెదురు సాగు చేయడం వల్ల రైతుల ఇంట సిరుల పంట పండినట్టేనని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఐ డి ఓ సి కార్యాలయం మినీ సమావేశ మందిరంలో ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చుంద్రుగొండ, ములకలపల్లి గుండాల మండలాల ఏపిఎం లు, ఏపీవోలు, సీసీలు, ఎఫ్ పి సీలు, వివో ఏసీలు మరియు అటవీ శాఖ సిబ్బంది కి వెదురు పెంపకం పై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 6 లక్షల 18 వేల వెదురు సాగు లక్ష్యం ని కచ్చితంగా చేరుకోవాలని అందుకుగాను ఇండస్ట్రీస్ క్రాఫ్ట్ ఫౌండేషన్ వారు మన జిల్లాలో వెదురు సాగు చేయడానికి సులభమైన పద్ధతులు, వివిధ రకాల వెదురు సాగు, వెదురు సాగు వల్ల ఉపయోగాలు, వెదురు ఉత్పత్తులు తదితర వాటి మీద రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మన జిల్లాలో చంద్రుగొండ, ములకలపల్లి మరియు గుండాల మండలాలలోని భూములు వెదురు సాగుకు ఎంతో అనుకూలమని, అదేవిధంగా సాగుకు అవసరమైన నీటి వసతులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఎవరైతే ఐదు ఎకరాల వ్యవసాయం చేస్తూ బోరు సౌకర్యం వున్నఅటువంటి రైతులు ఒక ఎకరం వెదురు సాగు చేపట్టే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పెద్ద రైతులు వారికున్న భూముల్లో ఒక ఎకరం చిన్న రైతులు అర ఎకరం లోనైనా వెదురు సాగు చేపట్టాలని దాని ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి చెందుతారు అన్నారు. మునగ మరియు వెదురు సాగు అన్ని సమస్యలకు పరిష్కారమని కలెక్టర్ అన్నారు. మునగ సాగు ద్వారా స్వల్ప కాలంలోనే ఆదాయం సమకూరుతుందని, వెదురు సాగు ద్వారా ఎఫ్ డి లా ఒక్కసారి పెట్టుబడితో నిరంతర ఆదాయం చేకూరుతుందన్నారు. వెదురు ను ఉపయోగించి కేవలం ఫ్లోరింగ్ మరియు ప్యానలింగ్ మాత్రమే కాకుండా ఇప్పుడు థర్మల్ విద్యుత్ కేంద్రాలలో బొగ్గు వినియోగంతో ఎక్కువ వాయు కాలుష్యం ఏర్పడుతుందని, దానికి బదులు వెదురు గుళికలు వినియోగించడం జరుగుతుంది అన్నారు. తద్వారా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు భారీగా వెదురు గుళికలు అవసరం పడుతున్నాయని, ఈ అవసరమే వెదురు సాగును లాభాల బాటలో నడిపించనుంది అని తెలిపారు. అంతేకాకుండా నంద్యాలలో పెద్ద సిమెంట్ ఫ్యాక్టరీ వారు వెదురు కొనుటకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మన జిల్లాలో జామాయిల్ సాగుకు సమానంగా వెదురు సాగు చేపట్టాలని, ఆ దిశగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ఆదివాసీల అభివృద్ధికి వెదురు సాగు ఒక్కటే మార్గమని వెదురు సాగు ద్వారా ఆదివాసీల సాంప్రదాయ వస్తువుల తయారీ చేపట్టవచ్చని, అదేవిధంగా పోడు వ్యవసాయంలో వెదురు సాగు చేపట్టేలా అటవీశాఖ అధికారులు ఆదివాసీలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ రమ్య, డాక్టర్ శ్రీకాంత్, ఆపరేషన్ మేనేజర్లు అమృత, అక్షయ్, టెక్నికల్ మేనేజర్ కుసుమకుమారి, మూడు మండలాల అవి శాఖ అధికారులు, ఏ పీ ఎం లు, ఏపీవోలు, సీసీలు, ఎఫ్ పి సి లు, వివో ఏసీలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### శివాలయ ప్రతిష్ట సందర్బంగా 10 క్వింటాల బియ్యం వితరణ



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 10 ( తెలంగాణ పత్రిక):కొత్తగూడెం ( ) రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మేనల్లుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తంబూరి దయాకరరెడ్డి పుట్టిన రోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. సోమవారం కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పొంగులేటికి చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న దయాకరరెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముందుగా తుంబూరు దయాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జగన్నాధపురం పాల్వంచ లోని పెద్దమ్మ తల్లి గుడి ప్రక్కన జరుగుతున్న శివాలయ ప్రతిష్ఠ కార్యక్రమ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి 10 క్వింటాల బియ్యం వితరణ చేశారు. ఈ జన్మదిన వేడుకల్లో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, పెద్దబాబు, రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ రజాక్, పీతాంబరం, మాజీ కౌన్సిలర్స్ తలుగు అనిల్, పరమేష్ యాదవ్, మాసూద్, మైనార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ ఎండి గౌస్, నాయకులు జానీ భాయ్, కాంగ్రెస్ నాయకులు సుందర్ రాజ్, సుందర్ లాల్ కోరి, పూనెం శ్రీనివాస్, టిజేఎస్ ప్రసాద్, బాల పాసి, ఓబీసీ జయప్రకాష్, మహిళా నాయకురాళ్ళు వాణిరెడ్డి, హైమావతి, శాంతి, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల సత్యనారాయణ రెడ్డి, కుంచం వెంకటేశ్వర్లు, గులాం మతిన్ పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 10):ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు సోమవారం జహీరాబాద్ పట్టణం శాంతి నగర్ కి చెందిన వాజిదా బేగంకి మంజూరైన రూ 15,000ల సీఎంఆర్ఎఫ్ చెక్కును వారు స్థానిక మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా నాయకులు అలీంతో కలిసి లబ్దిదారుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకు స్థానిక బీఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

# బదిలీపై వెళ్లిన ఎంపీడీవోకు ఘన సన్మానం



పినపాక నియోజకవర్గ ప్రతినిధి,,, పిబ్రవరి 10,,తెలంగాణ పత్రిక :పినపాక ఎంపీడీవో గా విధులు నిర్వహించి బదిలీపై ఖమ్మం వెళ్లిన రామకృష్ణను ఘనంగా సన్మానించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తాసిల్దార్ అద్దంకి నరేష్, పినపాక ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు , ఏపీఓ వీరభద్రస్వామి ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఆయన మండలంలో చేసిన సేవలు అభినందనీయమన్నారు. అధికారులందరూ ఆయనతో గల అనుబంధాన్ని, అతను అందించిన సేవల గురించి కొనియాడారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ మండల ప్రజల సహకారం మరువలేదని అన్నారు. అధికారులకు బదిలీలు సర్వసాధారణం అన్నారు. సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏడీప తాతారావు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు సేకరణ పనులను తక్షణం చేపట్టాలి, టెండర్లు పూర్తిచేయాలి

### -సిపిఐ(ఎం) జిల్లా కమిటీ




కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 10 ( తెలంగాణ పత్రిక):పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనులు, గిరిజనేతర పేదలకు తునికాకు సేకరణ రెండో ప్రధాన పంటగా ఉంటుంది.అటువంటి తునికాకు టెండర్ల ను నిర్వహించటం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని, తునికాకు టెండర్ల ప్రక్రియ వెంటనే పూర్తి చేసి ఆకు సేకరణ పనులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. పేదలకు ఉపాధిని కల్పిస్తున్న తునికాకు సేకరణ పనులను ప్రతి సంవత్సరం జనవరి నాటికే టెండర్ల ప్రక్రియను అటవీశాఖ పూర్తిచేస్తుంది. కానీ ఈ సంవత్సరం తాత్సారం చేసింది. టెండర్ల పనులు పూర్తి చేయాలని కోరారు. సీజన్ మించిపోతుందనిని ఆదివాసీలు ఆందోళనలో వున్నారనీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టెండర్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది. రాష్ట్రంలో దాదాపు 14 జిల్లాల్లో తునికాకు సేకరణను అటవీశాఖ చేపడుతుందనీ, అందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తునికాకు సేకరణ కీలకమని అన్నారు. రాష్ట్రం లో దాదాపు 10లక్షల మంది గిరిజన , గిరిజనేతర ప్రజలు తునికాకు సేకరణ పై ఆధారపడి జీవనంసాగిస్తూలబ్ధిపొందుతున్నారనీ అన్నారు . లోడింగ్, అన్‌లోడింగ్, ఉల్టా , పల్టా, జట్కా తదితర పనులతో పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తున్నది. ప్రతి ఏటా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత ఫిబ్రవరిలో ప్రూనింగ్ చేస్తారు. ఫలితంగా ఎక్కువగా దిగుబడి వస్తుంది. కానీ ఈ పని ఈ సకాలంలో జరగలేదు. అటవీశాఖ స్పందించడంలో నిర్లక్ష్యం కనిపిస్తుంది. ఈ సీజన్‌ద్వారా వచ్చే ఆదాయంలో గిరిజనులు అనేక ఆర్థిక కార్యకలాపాలను, శుభకార్యాలను నిర్ణయించుకుంటారు. జాప్యం జరుగుతున్నందువల్ల గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో తునికాకు దొరికే ఏరియాల్లో కార్మికులు, గిరిజనులు ఉపాధి కోల్పోకుండా తక్షణమే చర్యలు చేపట్టాలి. టెండర్లు నిర్వహించకపోతే అటవీశాఖ ద్వారానైనా సేకరించడానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని సిపిఐ(ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 10( తెలంగాణ పత్రిక): సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు.లక్ష్మీదేవి పల్లి మండలం గట్టు మల్ల గ్రామ పంచాయతీ పరిధిలోని గంగమ్మ కాలనీకి చెందిన గిరిజన ప్రజలు గత 15 సంవత్సరాలుగా గంగమ్మ కాలనీలో నివాసముంటున్నామని, గట్టు మల్ల గ్రామానికి గంగమ్మ కాలనీకి మధ్య విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయా లని, తమ యొక్క పిల్లల ఆధార్ కార్డు జారీ చేయడానికి జనన ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సిందిగా అధికారులు సూచించారని, కానీ తమకు ఆ విషయం తెలియక ఇప్పటివరకు జనన ధ్రువీకర పత్రాలు తీసుకోలేదని కావున మా సమస్యను పరిష్కరించి తమ పిల్లలకు ఆధార్ ధ్రువీకరణ పత్రాలు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఈ ఈ ఎన్పీడీసీఎల్ మరియు డి సెక్షన్ సూపరింటెంట్ కు ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని కూలీ లైన్ లో నివాసం ఉంటున్న పరిమళ్ళ సుదర్శన్ రావులేటు వీరయ్య తమ యొక్క ఇంటి పట్టా రెగ్యులైజేషన్ లో తమ యొక్క ఇంటి పూర్తి విస్తీర్ణం 128 చదరపు గజాలు కాగా 58.99 చదరపు గజాలు అని డీడ్ ఆఫ్ కన్వీనియన్స్ పట్టా ఇచ్చినారని, కావున సవరణ చేసి డీడ్ ఆఫ్ కన్వీనియన్స్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం కొత్తగూడెం తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం జగన్నాధపురం లో నివాసం ఉంటున్న బానోత్ లక్ష్మి – లేటు బానోత్ ఈరు తన భర్త అనారోగ్యం కారణం చేత మరణించారని, వితంతువు అయిన తనకు కుటుంబ పోషణ భారంగా ఉందని తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాల్సిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డిఆర్ డి ఓ కు అండర్స్ చేయడం జరిగింది. జూలూరుపాడు మండలం జిపిఎస్ ట్రైబల్ వెల్ఫేర్ ఎల్.ఎల్.బి తండ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మంచినీటి, విద్యుత్, ఫ్లోరింగ్ మరియు మరుగుదొడ్లు రిపేరు చేసి ఉన్నామని కానీ ఇప్పటివరకు పనులకు సంబంధించిన నిధులు మంజూరు కాలేదని కాంట్రాక్టర్ రాములు చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పివో ఐ టి డి ఏ కు ఎండార్స్ చేయడం జరిగింది.ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచిన ఆదర్శవాణి విద్యార్థులు

## ముఖ్య అతిథులుగా శ్రీ ఆదర్శవాణి విద్య సంస్థల చైర్మన్ నాగనబోయిన రవి పాల్గొని క్రీడ కారులను సన్మానించారు.

నర్సంపేట ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక): నర్సంపేటలో ఆదివారం రోజు జరిగిన నేషనల్ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 షూటోకాన్ జపాన్ కరేటే పోటీలలో శ్రీ ఆదర్శవాణి విద్యార్థులు ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు మెడల్స్ సాధించిన క్రీడాకారులకు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి పాల్గొని క్రీడాకారులు 11 మంది గోల్డ్ మెడల్స్ ఐదుగురు సిల్వర్ మెడల్స్ ముగ్గురు బ్రౌన్ మెడల్స్ సాధించారని విలేకర్ల సమావేశంలో తెలియజేశారు అలాగే సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పూల బొకేలతో సన్మానం చేశారు అలాగే విద్యార్థులు కరాటే పోటీలలో ఇన్ని మెడల్స్ తీసుకురావడం చాలా గౌరవంగా ఉందని సంతోషాన్ని వ్యక్తపరిచారు విద్యార్థిని విద్యార్థులు కరాటే నేర్చుకోవాలని నేర్చుకోవడం వలన చాలా ఉపయోగాలు ఉన్నాయని సెల్ఫ్ డిఫెన్స్ లైఫ్ లో ఎక్కడైనా ఉపయోగపడుతుందని తెలియజేశారు అలాగే సెంట్రల్ గవర్నమెంట్ స్కీం సమగ్ర శిక్ష సెల్ఫ్ డిఫెన్స్ అనే స్కీం ద్వారా మహిళలకు ఉచితంగా కరాటే నేర్పిస్తుంది అని తెలియజేశారు దానిని ప్రతి ఒక్క మహిళా క్రీడాకారుని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు కరాటే నేర్చుకోవడం వలన మహిళలకు ఆత్మస్థైర్యం తమను



తాము రక్షించుకునే ఆయుధం కరేటే క్రీడ అని తెలియజేశారు అలాగే విద్యార్థిని విద్యార్థులు కటాసు స్పారింగ్ సెల్ఫ్ డిఫెన్స్ స్కూల్ లైఫ్ లోనే నేర్చుకోవాలని మొదటగా వైట్ బెల్ట్ నుండి బ్లాక్ బెల్ట్ ఏడు బెల్టులు ఉంటాయి వీటిని స్కూల్ లైఫ్ లో నేర్చుకోవడం లో చాలా ఉపయోగం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బిక్షపతి ఎగ్జిక్యూటివ్ ప్రిన్సిపాల్ మణికంఠ ప్రిన్సిపాల్ స్రవంతి కరాటే మాస్టర్ దుద్దే కుమార స్వామి ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గ దేవాలయంలో (పెద్దమ్మతల్లి గుడి) ఘనంగా శివాలయం విగ్రహ ప్రతిష్ట పూజలు

## పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని. తెలంగాణా రాష్ట్రంలోనే పేరొందిన పాల్వంచ మండలం పరిధిలోని కేశవాపురం - జగన్నాధపురం గ్రామంలోని, శ్రీ కనకదుర్గ దేవాలయం (పెద్దమ్మతల్లి గుడి) ప్రాంగణం లో, నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్ట, తోపాటు, మహాకుంబాభిషేఖం, కల్యాణ మండపం, అన్నదాన సత్రం ప్రారంభోత్సవ, కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గత ఐదు రోజులుగా జరుగుతున్న పూజలు సోమవారంతో ముగిశాయి. సోమవారం మాఘశుద్ధ త్రయోదశి సందర్భంగా స్థిర మంత్రం, విగ్రహ శిఖర ప్రతిష్ట, కుంభాభిషేఖం, ధ్వజస్తంభ ప్రతిష్ట, మహాన్నదాన కార్యక్రమంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎం ఎస్ చైర్మన్ కొత్వాలశ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు, పాల్గొని, పూజలు చేశారు. శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ ఆశీర్వా దం పొందిన కొత్వాల, పెద్దమ్మతల్లి గుడిలో శివలింగ ప్రతిష్టకు వచ్చిన, తుని తపోవనం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీహావారిని కొత్వాల కలిసి ఆశీర్వాదం పొందారు ఈ కార్యక్రమా ల్లో, పెద్దమ్మతల్లి గుడి మాజీ చైర్మన్ మహీపతి రామలింగం, మాజీ డైరెక్టర్లు ఎస్ వి ఆర్ కె, ఆచార్యులు, చింతా నాగరాజు, గంధం వెంగళరా వు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, నాయకులు సందు ప్రభాకర్, బాదార్ల జోషి, శ్రీకాంత్, బానోత్ బాలాజీ, గంధం నర్సింహారావు, కాపర్తి వెంకటాచారి, తిరుమల రమేష్, ఎస్.కె, బాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంత ఎస్సి, బిసి కులాల జడ్పిటిసి, ఎంపీటీసీ అమలు కొరకు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి అమలు చేయాలి.-ఎమ్మెల్యే కూనంనేనికివిన్నపం

షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకు, ఆయన నివాసంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సీ, బీసీ కులాల ఎంపీటీసీ, జడ్పీటీసీ రిజర్వేషన్ కాంగ్రెస్ ప్రభుత్వంతో చర్చించి అమలు చేయించాలని కోరారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర పిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డిని కలిసినప్పుడు ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్ జెడ్పిటిసి, ఎంపీటీసీ స్థానికంగా అభివృద్ధి, అవకాశాలు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వంలో ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు అన్యాయం జరిగింది, న్యాయం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేద్దామని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితికి రేవంత్ రెడ్డి మాట ఇచ్చి ఈ ఆనాటి వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ దొరకడం లేదు కావున కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులకు ప్రభుత్వంతో చర్చించి ఏజెన్సీ ప్రాంత ఎస్సీలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. 2014 నోటిఫికేషన్ ఆధారంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ అమలు చేస్తేనే న్యాయం జరుగుతుందని తెలియజేశారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కోరగాయని శ్రీనివాసరావు, మిట్టపల్లి సాంబయ్య, మహంకాళి బిక్షపతి, పుట్నాల సాంబయ్య, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు సలిగంటి కొమరయ్య, కండె రాములు, రజిని అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పైన కాంగ్రెస్ పార్టీ పునరాలోచించుకోవాలి. ఎస్సీ వర్గీకరణ మాదిగలు 32 లక్షలు, మాలలు 15 లక్షలు.

## ప్రజా పాలన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కొప్పుల రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు.

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పెల్లి మండల కేంద్రంలోని శేషగిరి నగర్ గ్రామపంచాయతీ నందు ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం, మాదిగలకు 12% రిజర్వేషన్ కల్పించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి వర్గీకరణ అమలయేలోపు వర్గీకరణ పై సమ ఆలోచన చేసి తుది ప్రకటన ప్రకటించాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా ఎదుర్కోవాలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పునరాలోచించి నిర్ణయం తీసుకుంటామని అదే కాక ఈ నెలాఖరులోగా లక్ష డబ్బులు వేల గొంతుకుల కార్యక్రమాన్ని చేపట్టి మాదిగల సత్తా ఏంటో సాటి చెబుతామని మాట్లాడటం జరిగింది ఈ రాష్ట్రంలో మాదిగల జనాభా 32,33,164 ఈ రాష్ట్రంలో మాలల జనాభా 15 లక్షల 27, 143, మాలల కంటే మాదగ జనాభా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని, మారాల కంటే రెండింతలు ఎక్కువగా ఉన్న మాదిగ జనాభా కి, తొమ్మిది శాతం ఇవ్వటం, ఎందుకింత వివక్ష చూపుతుందని, ఈ ప్రభుత్వాన్ని నిలదీసి అడుగుతున్నాం ఇకనైనా వర్గీకరణ



గురించి అసెంబ్లీలో చర్చించి ఈ రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొప్పుల రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల శీను మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు నల్లగంట్ల వెంకన్న మాదిగ పాల్గొన్నారు.

# చీటీల పేరుతో 20 కోట్ల రూపాయల, ఘరానా మోసం చేసిన హనుమంతు వెంకటరమణ.

## ప్రజావాణిలో కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందించిన బాధిత కుటుంబ సభ్యులు.

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక )తాటిపల్లి అపార్ట్మెంట్స్ చెందిన బూడిది గడ్డ నివాస అయిన కిన్నర ఎంటర్ప్రైజెస్ నిర్వాహకుడు చీటీల పేరుతో పేద మధ్యతరగతి ప్రజలను సుమారు 20 కోట్ల రూపాయలతో మోసం చేసి జనరి 20వ తారీఖున ఇంటి నుంచి పారిపోయాడు బాధిత కుటుంబాలు అందరూ కలిసి ఎన్ని చోట్ల తిరిగిన న్యాయం జరగలేదని ఈరోజు ఉదయం 11 గంటలకి కలెక్టర్ ఆఫీసులో అందరూ కుటుంబలతో సహా వెళ్లి వెంకటరమణ పేరు మీద కంప్లీట్ చేశారు బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు, అంతేకాదు అతడు దిశ పేపర్ టౌన్ రిపోర్టర్ అని బెదిరింపు చర్యలకు కూడా పాల్పడ్డాడనే విషయాన్ని కూడా కలెక్టర్



దృష్టికి తీసుకెళ్లారు, దానికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ బాధిత కుటుంబాలకు తగు న్యాయం చేస్తానని మాటిచ్చారు కలెక్టర్ ని కలిసిన ముఖ్యులు 1. ఎర్ర రామ్ శంకర్ 2. మల్లేష్3. రాంబాబు4. చంటి5. అయ్యప్ప రాజు 6. సాజిత్ 7. ఉమామహేశ్వరరావు 8. చంద్రకళ తదితరులు కలెక్టర్ ని కలిసిన వారిలో ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి పెండింగ్ జీతాలు ఇవ్వకుంటే సమ్మె చేస్తాం

## యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్



చొప్పదండి/కరీంనగర్, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 10.కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్, కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని సోమవారం సూపెరడెంట్ వీరారెడ్డీ కి (టియుసిసి) ప్రభుత్వ హాస్పటల్ వర్కర్స్-ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు ప్లంబర్ కార్మికులు దాదాపు 250 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి గత మూడు నెలలుగా జీతాలు రావడం లేదనీ అన్నారు. పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని అనేకసార్లు అధికారులకు, కాంట్రాక్టర్ కు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదనీ విమర్శించారు. హైదరాబాద్ లోని డిఎంఈ కి కూడా పిర్యాదు చేసిన ఇప్పటి వరకు పెండింగ్ జీతాలు ఇవ్వలేదని అన్నారు. పెండింగ్ జీతాల కోసం తప్పనిసరి పరిస్థితులలో సమ్మె నోటీస్ ఇవ్వవలసి వచ్చిందని అన్నారు. పారిశ్రామిక వివాదాల చట్టం 1947 అండర్ సెక్షన్ 22(1) ప్రకారము తేది: 24-02-2025 రోజు వరకు పిలిచి చర్చలు జరుపగలరని కోరారు. చర్చలు జరిపి పెండింగ్ జీతాలు విడుదల చేయకుంటే తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెలోకి వెళ్తాం. దానికి పూర్తి బాధ్యత కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ సూపెరడెంట్ మరియు ఏజిల్ సంస్థ యాజమాన్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పి. అరుణ్, కార్యదర్శి టి. కళావతి, నాయకులు రాజు, నరేష్, కార్మికులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా.. చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు..

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి : బిచ్కుంద మండలంలోని హస్గుల్, పుల్కల్, తదితర మంజీర పరివాహ ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుక రవాణా చేపడుతు రోజుకు పదుల సంఖ్యలో ఇసుకను ట్రాక్టర్లలలో అక్రమంగా తరలించేందుకు మాఫియా అక్రమ మార్గాలను వెతుకుతోంది. ప్రతి నెల అందాల్సిన అధికారులకు ముడుపులు ముట్టజెప్పి ఎటువంటి అనుమతులు లేకుండా మాఫియా రాత్రి పగలు అనే తేడా లేకుండా కావలసిన చోటుకు ఇసుకను తరలిస్తూ అక్రమంగా విక్రయాలు జరుపుతున్నారు. ఇసుక అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు నామమాత్రపు దాడులు చేస్తూ ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇసుక మాఫియా ట్రాక్టర్ల ద్వారా ఒక నిర్దిష్టమైన సమయాన్ని ఎంచుకొని గ్రామాల మీదుగా పగలు రాత్రి అనే తేడా లేకుండా అతివేగంతో కావలసిన చోటుకు తరలిస్తున్నారు. అక్రమంగా ఇసుకను తరలించే ట్రాక్టర్లకు కొన్నింటికి నంబర్ ప్లేట్లు, రిజిస్ట్రేషన్,



ఇన్సూరెన్స్ వంటివి లేకుండానే ఇసుక రవాణా జోరుగా సాగిస్తుండడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఆయిల్ ఫామ్ తోటల వల్ల అధిక లాభాలు జిల్లాలో 900 ఎకరాలకు పైగా ఆయిల్ ఫామ్ తోటలు

## -ఈ పంట వల్ల రైతులు అధిక లాభాలు పొందవచ్చు

## -ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ డి కృష్ణ వెల్లడి

వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక :జిల్లాలో900 ఎకరాల పైగా ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేస్తున్నామని అలాగే రైతులు మరో రెండు వేల డ్రిప్పు మొక్కలకు పైసలు వేచించడం జరిగిందని ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ కృష్ణ అన్నారు మండల కేంద్రమైన వెల్దుర్తి లోని రైతు చింతకుంట సత్యనారాయణ గౌడ్ పామాయిల్ తోటలను పరిశీలించారు అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మొత్తం జిల్లాలో 20 మండలాల్లో ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేస్తున్నామని అన్నాడు. ఆయిల్ ఫామ్ తోటల పెంపకం పై రైతులకు పలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు తమ పరిశ్రమ ముందుకు వస్తుందన్నారు ఆయిల్ ఫామ్ తోటలు ప్రతి ఒక్కరు ఏర్పాటు చేసుకోవాలని అలాగే కేంద్ర ప్రభుత్వం నుండి అన్ని విధాల గా సబ్సిడీ పొందవచ్చు అని అన్నారు ఈ పంట మూడు సంవత్సరాల నుండి మంచి దిగుబడి వస్తున్నారు.



ప్రపంచంలో ఎక్కువ ఆయిల్ ఫామ్ పంటలను రైతులు వేసుకుంటున్నారని ఈ పంటలతో ఎక్కువ ఆదాయాన్ని పొందుతున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పరిశ్రమ అధికారులు కృష్ణ రాకేష్ రైతులు పాల్గొన్నారు

# ప్రజావాణికి 121 దరఖాస్తుల రాక అర్జీలు స్వీకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సిరిసిల్ల, ఫిబ్రవరి10(తెలంగాణ పత్రిక):జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 121 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 50, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి 12, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయానికి ఆరు, వ్యవసాయ శాఖ, ఉపాధి కల్పనా శాఖలకు 5 చొప్పున, జిల్లా పంచాయతీ కార్యాలయం, ఎంపీడీవో తంగళ్ళపల్లి, ముస్తాబాద్, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయానికి నాలుగు చొప్పున, జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయానికి మూడు, వైద్య కళాశాల, డిఆర్డిఓ, మిషన్ భగీరథ, ఎంపీడీవో కోనరావుపేట, సెస్ కార్యాలయానికి రెండు చొప్పున, ఏడి మైన్స్, జిల్లా వైద్యాధికారి, డిపిఆర్ఈ, ఈవో రాజరాజేశ్వరాలయం వేములవాడ, నీటిపారుదల , జిల్లా ఎస్పీ కార్యాలయం, వేములవాడ మున్సిపల్ కార్యాలయం, ఎంపీడీవో గంభీరావుపేట, ఇల్లంతకుంట, ఎల్లారెడ్డిపేట రిజిస్టర్ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ రజక సంఘం ఆధ్వర్యంలో మండలేశ్వర స్వామి విగ్రహం ప్రతిష్ట మహోత్సవాలు



ముస్తాబాద్ ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో శ్రీ మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవా కార్యక్రమాలు రజక సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున అంగ రంగా వైభావం గా మొదలైనవి. పెద్ద చెరువు పక్కన శ్రీ మడలేశ్వర స్వామి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం నుంచి మొదలుకొని బుధవారం వరకు స్వామివారి కార్యక్రమాలు అత్యంత వైభవపీతంగా నిర్వహిస్తున్నట్లు రజక సంఘ సభ్యులు తెలిపారు. సోమవారం నాడు దేవత విగ్రహల ప్రతిష్ట దేవతామూర్తులకు అభిషేకం అలంకరణ మంత్రపుష్పం ప్రత్యేక పూజ మహోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ పూజారి హరీష్ పంతులు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి మండల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మండేలేశ్వర స్వామి కృపకు పాత్రులు కావాలని రజక సంఘ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రులు శ్రేయోభిలాషులు మానవతా దృక్పథం కలిగి ఉండాలి




కొత్తగూడెం ఆర్ సీ ఫిబ్రవరి10 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని స్వచ్ఛంద సేవకుడు నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రజలు ఏ కష్ట సుఖాల్లో ఉన్న వారిని ఆదరించి,దగ్గర చేర్చుకొని వాళ్లు ఎలాంటి సహాయం కోరిన గాని వారికి ముందుండి నడిపించే సేవకుడు,కొప్పుల సామ్రాట్ సంజీవ్, అభినందిస్తూ ఉంటున్నారు, ఎలాంటి అవసరాలు ఉన్నాగాని తమ్ముల్లాంటి సేవకున్ని గుర్తించాలని ప్రజల కోరుకుంటున్నారు, ఇది మన దేశం పరిస్థితి, ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన నిరుపేదలు, నిస్సహాయులే ప్రభుత్వ హాస్పిటల్స్ సేవలకు వస్తారు. వారికి సహకరించేవారు గానీ, సమాజంలో ఉన్నత సంబంధాలు కానీ ఉండవు. పౌష్టికాహారలోపం, అనారోగ్యం కారణంగా వారికి రక్తం అవసరం ఉంటుంది. దానికోసం రక్తదాతలుగా దాతృత్వంతో దైవ సమానులమయ్యే అవకాశం వస్తుంది. కాబట్టి రక్త దానం చేయాలను కున్నవారు బాధ్యతగా ప్రభుత్వ హాస్పిటల్స్ లో మాత్రమే చేయండి...ఇతర వ్యాపార రక్తదాన సంస్థలను ప్రోత్సహించకండి....

## కోటగిరిలో ఎమ్మెల్యే పోచారం జన్మదిన వేడుకలు



కోటగిరి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 10 కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షాహిద్ హుసేన్ ఆధ్వర్యంలో బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా కార్యకర్తలు అందరు కలిసి కేక్ కట్ చేసి స్వీట్లను పంచి పెట్టుకున్నారు. అనంతరం పోచారం శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు ఆయన ఎల్లవేళల ఆయురారో గ్యాలతో సుఖసంతోషా లతో జీవించాలని అన్నారు. ప్రజాసేవలో ఉంటూ నియోజకవర్గం ప్రజలకు అభివృద్ధి పరచటంలో తనదైన శైలిలో ప్రజలకు సేవ చేస్తారని కొనియాడారు. ప్రభుత్వపరంగా అమలయ్యే పథకాలను నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి ప్రజలకు సేవ చేస్తారని అన్నారు నియోజకవర్గంలో 11,000 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ ఏఎంసి చైర్మన్ గాయక్వాడ్ హన్మంతు మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ బర్ల మధుకర్ ఏఎంసి డైరెక్టర్ హైమద్ అఫ్జల్ ఖాన్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే సంజయ్



బీర్పుర్ మండలం(తెలంగాణ దినపత్రిక)ఫిబ్రవరి 10బీర్పుర్ శ్రీలక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే సంజయ్బీర్పూర్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహా స్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా స్వామి వారిని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే గారికి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువా తో సన్మానించారు. బీర్పూర్ మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా నిలిచిన హెడ్ కానిస్టేబుల్ వెంకోజి

ఊరుకొండ ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక) :నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రంలో గత వారం రోజుల క్రిందట పోలే సుగుణమ్మ మరణించడం జరిగింది. ఆ యొక్క కుటుంబ పరిస్థితిని చూసి ఊరుకొండ మండల హెడ్ కానిస్టేబుల్ వెంకోజీ మృతురాలి దశదినకర్మ కు తన వంతు సాయంగా వారికి రూ.5000/- విలువగల సరుకులు బియ్యం నూనె పప్పులు అలా ఆ కుటుంబానికి అందించడం జరిగింది. ఊరుకొండ మండల కేంద్రంలో హెడ్ కానిస్టేబుల్ వెంకోజి చేస్తున్న సహాయాన్ని, సేవలను చూసి ఊరుకొండ మండలం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# 22న శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు. 286వ జయంతి ఉత్సవ నూతన కమిటీ ఎన్నిక ఏకీ గ్రీవం

### - అధ్యక్షులు గా బాధవత్ శివప్రసాద్ -ప్రధాన కార్యదర్శి గా జరుపల తిరుపతి -గౌరవ అధ్యక్షులు గా రాథోడ్ శంకర్ నాయక్, గుగ్లోత్ రవి నాయక్

కొమురంభీమ్ ఆసిఫాబాద్ ఫిబ్రవరి 10,తెలంగాణ పత్రిక : కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాఎమ్మెల్యే క్వార్టర్ లోజరిగిన జిల్లా బంజారా లంబాడి మేధావుల సమన్వయ సంఘాల నాయకులు సమక్షంలో ఈసంవత్సరం శ్రీ సంత్ సద్గురు సేవా లాల్ మహారాజ్ 286వ జయంతి కార్యాచరణ గురించి చర్చించి నూతన ఉత్సవ కమిటీని ఎన్నుకోవడం జరిగింది, ఈసందర్భంగా జయంతి ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా బాధావత్ శివా ప్రసాద్ నాయక్,ప్రధాన కార్యదర్శిగా జరుపుల తిరుపతి, గౌరవ అధ్యక్షులుగా గుగులోత్ రవి నాయక్,రాథోడ్ శంకర్ నాయక్ గార్లను ఆసిఫాబాద్ జిల్లా బంజార నాయకులు జాతి పెద్దలు మేధావులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అలాగే కమిటి సభ్యులుగా ప్రతి మండల వాసులకు అవకాశం కల్పించారు, ఇదే తరుణంలో పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు అలాగే ఆసిఫాబాద్ జిల్లా లో శ్రీ సంత్ సద్గురు సేవా లాల్ మహారాజ్ జయంతి వేడుక ఫిబ్రవరి 22శనివారం రోజున నా జరుపుకోవడానికి కమిటి సభ్యులు జాతి మేధావులు పెద్దల సలహ సూచనల మేరకునిర్ణయం తీసుకున్నారు,ఈ సంధర్భంగా ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షుడు శివా ప్రసాద్ నాయక్ మాట్లడుతూ జయంతి వేడుక బాధ్యత అధ్యక్ష కార్యదర్శులకే వదిలి వేయకుండ జయంతి ఉత్సవ బాధ్యత




ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో లావుడ్యా దుప్పా నాయక్,గుగ్లోత్. రవి నాయక్, రాథోడ్ శంకర్ నాయక్, బాధవత్ ఇందులాల్ నాయక్. బాధవత్ గోపాల్ నాయక్, రాథోడ్ రవీందర్ నాయక్, జర్పుల తిరుపతి, ఇస్లావత్ అంబారావ్,బానోత్ గోపాల్ నాయక్, రాథోడ్ రూపులాల్ నాయక్, అజ్మీరా బలరాం నాయక్, రాథోడ్ సేసేరావ్,అజ్మీరా తిరుపతి నాయక్,అజ్మీరా ఆత్మరాం నాయక్, బానోత్ మంగత్య,జాటోత్ వస్రం కారోబారి,లారా మోహన్, తిరుపతి,రాథోడ్ గులాబ్ సింగ్.లావడ్యా, పల్లాస్ బానోత్ అరవింద్ జాదవ్ అర్జున్, జాదవ్ గణపత్, రాందాస్ తదితరులపాల్గొన్నారు.

# డ్వాక్రా సంఘాలలో గోల్ మాల్..! -అమాయక మహిళలే టార్గెట్

### -వివోపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 10,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గంలోని కుకునూరుపల్లి మండల కేంద్రం చిన్నకిష్టాపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ సంఘంలో జరిగిన ఇన్సూరెన్స్ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చిన్న కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఒక మహిళా జనవరి నెలలో మరణించింది. డ్వాక్రా సంఘాలలో సభ్యత్వం ఉన్న వారు చనిపోతే సంఘాల నుండి ఇన్సూరెన్స్ డబ్బులు వచ్చే నిబంధన ఉంది. అయితే ఆ ఇన్సూరెన్స్ డబ్బులు చనిపోయిన మహిళా అకౌంట్ లో జమచేయాల్సింది పోయి గడువులోగా జమ చేయకపోవడమే కాకుండా, వచ్చిన ఇన్సూరెన్స్ డబ్బుల నుండి పొంతనలేని మాటలు చెప్పి అందులో కొన్ని డబ్బులు తక్కువగా ఇచ్చిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా గ్రామంలో చదువు రాని అమాయక మహిళల లోన్ వ్యవహారంలో కమిషన్లు తీస్కుంటుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై బాధిత మహిళ కుమారుడు సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసాడు. జిల్లా కలెక్టర్ చర్యలు తీస్కొని ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేసి, వివోను విధుల నుండి తొలగించవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.



# 'దోస్తానా' కవితా సంపుటి ఆవిష్కరణ

### స్నేహం అమృత తుల్యం::డాక్టర్ సుద్దాల అశోక్ తేజ

### స్నేహాన్ని అక్షర బద్ధం చేసిన అరుదైన కవితా సంపుటి 'దోస్తానా' :: శ్రీరామోజు హరగోపాల్




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 10మనిషి జీవితంలో స్నేహం అమృత తుల్యమైందని సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ అన్నారు. స్థానిక ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా ప్రముఖ కవి చరిత్ర పరిశోధకుడు శ్రీరామోజు హరగోపాల్ కవితా సంపుటి 'దోస్తానా' ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని గ్రంధాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఐదు దశాబ్దాల స్నేహాన్ని అక్షర బద్ధం చేసిన అరుదైన కవితా సంపుటి 'దోస్తానా' అన్నారు. హరగోపాల్ కవిగా,చరిత్ర పరిశోధకులుగా తెలుగు సాహిత్య చరిత్రలో తనకంటూ ఒక పేజీని నిర్మించుకున్నారని డాక్టర్ సుద్దాల అశోక్ తేజఅన్నారు. 150 కవితలో ప్రతి అక్షరం స్నేహాన్ని ప్రతిబింబిస్తుంది న్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెండం సత్యనారాయణ,డాక్టర్ తిరునగిరి శ్రీనివాస్ డాక్టర్ పోరెడ్డి రంగయ్య అతిధులుగా పాల్గొన్నారు. మేఘ రాజు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలోబండి రాజుల శంకర్,మిట్టపల్లి విజయకుమార్, జి. కుమారస్వామి,నట్వా ప్రభాకర్,నంది పురస్కార గ్రహీత ఎండి అబ్దుల్, యంబ నరసింహులు,వంగపల్లి అంజయ్య,బొమ్మ కంటి బాలరాజు, సత్యనారాయణ ఫ్రెండ్స్ ఫర్ ఎవర్ సభ్యులు సుధాకర్,సుభాష్, జయంత్, గ ఫర్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు సాహిత్య అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిగోపాల్ ను ఘనంగా సత్కరించారు.

# మెదక్ జిల్లాలో జరిగిన భౌతిక రసాయనిక టాలెంట్ టెస్ట్ పరీక్షలు మూడో బహుమతి సాధించిన శ్రీ చరణ్ గౌడ్

వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా స్థాయిలో జరిగిన భౌతిక రసాయన టాలెంట్ టెస్ట్ లో వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జగ్గా శ్రీ చరణ్ గౌడ్ మూడవ బహుమతి సాధించారు. మెదక్ జిల్లా కేంద్రం లో జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ చేతుల మీదుగా ఆయన బహుమతి స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, పాఠశాల సిబ్బంది అభినందించారు. విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు



అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటస్వామి, చార్లెస్, అమూల్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాముల వారి బ్రహ్మోత్సవాలు



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:-10:డిచ్ పల్లి గ్రామంలోని ఖిల్లా రామాలయ బ్రహ్మోత్సవల్లో పాల్గొన్నా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి , రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి , నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి ,డీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ , పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్ , మాజీ మార్కెట్ చైర్మన్ నగేష్ రెడ్డి , డిచ్‌పల్లి మండల అధ్యక్షుడు అమృతపూర్ గంగన్న , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీను , డీసీసీ డెలిగేట్ భాస్కర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మాజీ గ్రామీణ అధ్యక్షుడు నరేష్ , గ్రామ కమిటీ సభ్యులు మరియూ ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## టియుడబ్ల్యూజెహెచ్- 143 ఎలాక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడుగా అంజుగౌడ్ (సాక్షిటీవి), జనరల్ సెక్రటరీ గా గోపి గౌడ్(టీన్యూస్)



మల్లాపూర్ ఫిబ్రవరి 10 2025 (తెలంగాణపత్రిక)తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు ఎలాక్ట్రానిక్ మీడియా (టెంజ్) అధ్యక్షుడిగా దొమ్మాటి అంజుగౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా ఎనుగందుల గోపిగౌడ్,కోశాదికారిగాపెంబి మహేశ్ (ఐ న్యూస్ )ను ఎన్నుకున్నారు. రాజన్న సిరిసిల్లా జిల్లా వేములావాడలో ఆదివారం టియూడబ్యూజే హెచ్ 143 మహాసభ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ హాజరయ్యారు,యూనియన్ నూతన కమిటీ లను ఎన్నుకున్నారు,యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు వీరితోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్,టెంజ్ రాష్ట్ర అధ్యక్షుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంఎల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి నామినేషన్ కు తరలివెళ్ళిన కాంగ్రెస్ పార్టి నాయకులు





ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 11 కాంగ్రెస్ పార్టీ ఎంఎల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సోమవారం నామినేషన్ వేసిన దర్భంగా ఎల్లారెడ్డి పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెళ్ళారు, కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కళాశాల నుండి ఇందిరాగాంధీ చౌరస్తా మీదుగా కలెక్టరేట్ వరకు జరిగిన ర్యాలీలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు దోమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాద్యక్షులు షేక్ గౌస్ బాయి, ఎ.ఎం.సి వైస్ ప్రసిడెంట్ గుండాడి రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## యూత్ నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్యే



బిర్పూర్ మండల (తెలంగాణ దినపత్రిక) ఫిబ్రవరి 10:యూత్ నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్యే బీర్ పూర్ మండల కండ్లపల్లి గ్రామ యూత్ నాయకులు రాకేష్ ఇటీవల కిడ్నీ రాళ్ళు శస్త్ర చికిత్స కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఆలయ నిర్మాణం కొరకు విరాళం..



మల్లాపూర్ఫిబ్రవరి 10:(తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట శివారులో గల శ్రీ కోటిలింగేశ్వర ఆలయ నిర్మాణం కొరకు శ్రీ కడకుంట్ల అంజయ్య 51116.00 విరాళం ఇవ్వడం జరిగింది. వీడీసీ చైర్మన్ మహబూబ్, సభ్యులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజేంద్ర చారి దంపతులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

పాలకుర్తి ఫిబ్రవరి 10(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలో ప్రముఖ వ్యాపార వేత్త,నవ్య జ్యూ వేల్లర్స్ ప్రోప్రెటర్ కందుకూరి రాజేంద్ర చారి-విజయ దంపతుల కూతురు, కుమారుని నూతన వస్త్రాలంకరణ, దోతి కట్టు కార్యక్రమానికి, వారి 20 వ పెళ్లి రోజు కార్యక్రమానికి హాజరై చిన్నారులను, వారిని ఆశీర్వధించి కేక్ కట్ చెపించిన బీఆరెస్ పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జ్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మాల మహానాడు నూతన కార్యవర్గం ఎన్నిక



పినపాక నియోజకవర్గ ప్రతినిధి,,, పిబ్రవరి 10,,తెలంగాణ పత్రిక :మాల మహానాడు ముఖ్య కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది. , ఈ సమావేశానికి మండలంలోని మాల మహానాడు పెద్దలు పాల్గొని మణుగూరు మండల మాల మహానాడు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా వేర్పుల నరేష్, ప్రధాన కార్యదర్శిగా బూర్గుల సతీష్, గౌరవ అధ్యక్షులుగా మద్దెల భద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా దాసరి వెంకట్, వేర్పుల సురేష్, ఉపాధ్యక్షులుగా బూర్గుల సంజీవరావు, సబ్బతి ఏసు రత్నం, ముల్క నరేష్, సహాయ కార్యదర్శులుగా వేమూరి రవి, పప్పుల ప్రసాద్, కోశాధికారిగా చింతమల్ల రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా తోట ప్రసాద్, చెలికాని రామకృష్ణ, ఉల్లోజు బాబురావు (బాబీ) లతో పాటు మరో 10 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు వేర్పుల నరేష్, బూర్గుల సతీష్ లు మాట్లాడుతూ మాలలకు ఎటువంటి ఆపద వచ్చిన ముందుంటామన్నారు. తమను గౌరవించి పదవి ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా రుణపడి ఉంటామన్నారు. క్రమశిక్షణతో అందరితో మమేకమై అందరి ప్రేమ అభిమానాలు పొందుతామన్నారు. మాలల సామాజిక వర్గం గురించి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామ ని మాలల అభ్యున్నతికి తోడ్పడుతామన్నారు. అన్ని గ్రామాల మాలలను ఏకం చేసి ముందుకు సాగుతామని, ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా కమిటీ దృష్టికి తీసుకోవచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో దాసరి ఏసురత్నం, కందుకూరి యాకోబు, రామకృష్ణ, గొడిశాల నాగమళు ్ళ, వేర్పుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో మహా శివరాత్రి వేడుకలు విజయవంతం చేయాలి

### - ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించాలి- ఈ నెల 25 నుంచి ఫిబ్రవరి 27 వరకు జాతర నిర్వహణ-భక్తుల నుంచి ఫిర్యాదు రాకుండా ఏర్పాట్లు చేయాలి- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా-మహా శివరాత్రి జాతర ఏర్పాట్ల పై ఎస్పీతో కలెక్టర్ కలిసి సమీక్ష సమావేశం





సిరిసిల్ల, ఫిబ్రవరి10,(తెలంగాణ పత్రిక):అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మహా శివరాత్రి జాతర వేడుకలు విజయవంతం చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఎస్పీ అఖిల్ మహాజన్, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈవో, ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి సోమవారం కలెక్టర్ జాతర సమన్వయ సమావేశం నిర్వహించారు.మహా శివరాత్రి జాతర సందర్భంగా అదనపు బస్సులు, పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, కళ్యాణ కట్ట, ధర్మ గుండం, బద్ది పోచమ్మ ఆలయం, హెల్ప్ సెంటర్ ,సి.సి.టీ.వి.ల ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల పై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు మహా శివరాత్రి జాతర వేడుకలను వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జాతర కు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో ఫోన్ సిగ్నల్స్ సమస్య దృష్టిలో ఆపరేటర్లతో చర్చించి తాత్కాలిక టవర్ల ఏర్పాటు చేయాలని అన్నారు. వివిధ డిపోల నుంచి మొత్తం 857 బస్సులు నడిపించనున్నట్లు తెలిపారు. 20 లక్షల లీటర్ల నీటిని మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. 500 మంది పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ పేర్కొన్నారు. 8 అగ్నిమాపక వాహనాలు, ఇప్పటికే 260 సీసీ కెమెరాలు ఉండగా మరో 180 కెమెరాలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

24 మంది గజ ఈత గాళ్లు సేవలు అందిస్తారని అధికారులు వివరించారు. 3 లక్షల లడ్డులు, ప్రసాదం సిద్ధంగా పెట్టనున్నట్లు ఆలయ ఈవో వెల్లడించారు. జాతర సందర్భంగా గుడి చెరువు ప్రాంతంలో భక్తులకు అల్పాహారం ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వివరించారు.పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, వేములవాడ పట్టణానికి వచ్చే అన్ని ప్రధాన రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చి వేయాలని రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. జాతర విధులు నిర్వహించడానికి వచ్చే సిబ్బందికి, ముఖ్య అతిథులకు వసతి సౌకర్యం కల్పించాలని అన్నారు. భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు చేయాలని, ప్రతి పందిరి దగ్గర అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు.జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రధాన ఆలయం, తిప్పాపూర్ బస్టాండ్, కోరుట్ల బస్టాండ్ ,జగిత్యాల రోడ్డు, పార్కింగ్ దగ్గర అవసరమైన హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. మహా జాతర జరిగే సందర్భంగా మద్యం అమ్మకాలను వేములవాడ పరిసరాలలో నిషేధించాలని అన్నారు. మహాశివరాత్రి జాగారం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని దానికోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, గతం కంటే అధికంగా పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు చేయాలని, అక్కడ పోలీసుల కోసం టెంట్, త్రాగు నీటి సరఫరా ఉండాలని అన్నారు. తిప్పాపూర్ చౌరస్తా దగ్గర సాయంత్రం ఉండే మార్కెట్ జాతర సమయంలో ఉండకుండా ముందస్తు సమాచారం సంబంధిత వ్యాపారులకు అందజేయాలని ఎస్పి మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి, ఈ.ఓ వినోద్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇంప్లాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి

### -టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీని వాస్-బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ హామీ






తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో : శంషాబాద్: ఇంప్లాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘటనకు సంబంధించి నూతన ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఫాదర్ ఆంథోనిని కలిసిన టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ హామీ,ఇంకెప్పుడూ ఇలాంటి సంఘటనలు జరగకుండా పర్యవేక్షణ మెరుగుపరుస్తామన్నారు.డ్రైవర్‌పై కఠిన శిక్ష విధించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రైవేట్ స్కూళ్లలో నెలకొన్న అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు తల్లిదండ్రులతో ప్రతి నెల పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తామన్నారు. టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీని వాస్ డిమాండ్లు ప్రైవేట్ స్కూళ్లలో విద్యా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలి. విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యం వహించిన స్కూల్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం విద్యా రంగానికి నష్టమని పేర్కొన్నారు. అనుమతి లేకుండా విహారయాత్రలకు విద్యార్థులను తీసుకెళ్లే స్కూళ్లపై కఠిన నిఘా ఉంచాలి. ప్రభుత్వం వెంటనే స్పందించాలి, భారత రాజ్యాంగం కల్పించిన విద్యార్థుల హక్కులను కాలరాయే స్కూల్ యాజమాన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీని వాస్ హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత ధర్నాలు నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్, రఘు ముదిరాజ్, సంపత్ తదితరులు పాల్గొని ప్రభుత్వాన్ని వెంటనే స్పందించాల్సిందిగా డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేద్దాం

### - మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పుదారి రమేష్



వెల్గటూర్ ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక) : ఉమ్మడి మెదక్–నిజామాబాద్– అదిలాబాద్ – కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ పుదారి రమేష్ పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ గ్రామానా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు నరేందర్ రెడ్డి కి అత్యధికంగా ఓట్లు పడేలా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరంతరం అండగా నిలుస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుద్యోగ సమస్య, పట్టభద్రులు సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు పట్టభద్రులంతా సహకరించాలని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు నిరుద్యోగులను అవసరానికి వాడుకొని వదిలేశారని మండిపడ్డారు. అలాగే బిజెపి నాయకులు పట్టభద్రుల సమస్యలను ఏ ఒక్కటి పరిష్కరించలేదని విమర్శించారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికలు రాగానే బీఆర్ఎస్, బిజెపి నేతలు కొత్త కొత్త హామీలు ఇస్తూ పట్టభద్రులపై తెగ ప్రేమ ఉలకబోస్తున్నారని పేర్కొన్నారు. వారు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు నమ్మే పరిస్థితులు లేరని తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించేందుకు పట్టభద్రులు కంకణబద్ధులై ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంతోనే నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బిజెపి మోసపూరిత హామీలను, ప్రకటనలను నిరుద్యోగులు, పట్టభద్రులు నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నాం

### - ఎంపీఓ వెంకటేశ్వరరావు- మిషన్ భగీరథ-గ్రిడ్ ఏఇ లక్ష్మి- ఆర్ డబ్ల్యూ ఇన్ట్ర ఏఇ ప్రవీణ్

పినపాక నియోజకవర్గ ప్రతినిధి,,, పిబ్రవరి 10,,తెలంగాణ పత్రిక :వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలేత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని ఎంపీ ఓ వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం నాడు వారు మండలంలోని అన్ని గ్రామాలలో తిరిగి వాటర్ ట్యాంకులను సందర్శించారు, సెక్రటరీలు తమ తమ పరిధిలో నీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించాలని ఆదేశించారు. అనంతరం (మిషన్ భగీరథ)– గ్రిడ్ ఏఇ లక్ష్మి మాట్లాడుతూ అన్నీ గ్రామ పంచాయతీలలో పరిధిలో ప్రజలకు త్రాగునీరు (మిషన్ భగీరథ) ద్వారా అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు. మండలం లో ఎక్కడైనా నీటి కొరత తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీటిని సరఫరా చేస్తామన్నారు. తాగునీటి సరఫరాను గ్రామాలలో నిరంతరం అందేలా చూస్తామని, త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా చేస్తామని అన్నారు. అనంతరం ఏఇ ప్రవీణ్ మాట్లాడుతూ బోరుబావులు, చేతిపంపుల ముందస్తు మరమ్మత్తులు చేపట్టి పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా సిద్ధం చేస్తామన్నారు.



పైప్ లైన్లు మోటార్లను కూడా సరిచూసుకోవాలని సెక్రటరీలకు సూచించారు. ఇట్టి పనులలో నిర్లక్ష్యం తగదని ఎంపీ ఓ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ లక్ష్మి, ఎంపీఓ వెంకటేశ్వర రావు, ఆర్ డబ్ల్యు ఇన్ట్రా ఏఈ ప్రవీన్, సూపర్వైజర్ సాగర్, సదా గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## మేము సైతం శేఖర్ అన్న కోసమని కదం తొక్కిన పట్టభద్రులు



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10:కరీంనగర్ జిల్లాలోని పద్మనాయక కళ్యాణ మండపం నుండి ట్రస్మా బలపరిచిన అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు నామినేషన్ ర్యాలీ ఘనంగా ప్రారంభమైంది సుమారుగా 3000 మంది పట్టభద్రులు 100 కార్లతో భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈరోజు చాలా ప్రత్యేకమైన రోజుగా గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థి ట్రస్మ బలపరిచిన శ్రీ యాదగిరి శేఖర్ రావు నామినేషన్ వేసిన శుభ సందర్భంగా అన్ని జిల్లాల నుండి వచ్చిన అధ్యక్షులు ఉపాధ్యక్షులు ముకుమ్మడిగా యాదగిరి శేఖర్ రావు ఎమ్మెల్సీగా గెలిపిస్తామని ప్రతిజ్ఞ పూనారు శేఖర్ అన్న కోసం నేను సైతం అంటూ కతం తొక్కిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు టీచర్లు ఇది కామన్ మ్యాన్ కి కార్పొరేట్ మ్యాన్ కి జరుగుతున్న ఎలక్షన్స్ అని పట్టబద్రుల ఆలోచించి మీ ఆకిట్లో ఉండే వాడినని పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి పట్టభద్రుల భవిత నిర్మాణానికి నాంది పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, సెక్రటరీ ఐ.వి రమణ రావు, ట్రెజరీ జయసింహ గౌడ్, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వెంకటేశ్వరరావు,కరీంనగర్ పట్టణ సెక్రటరీ బొమ్మ శ్రీకాంత్ గౌడ్ ,శ్రీనివాస్ పట్టణ ట్రెజరీ 33 జిల్లాల ట్రస్మా అధ్యక్షులు ఉపాధ్యక్షులు ట్రెజరీలు వైయస్సార్ యూత్ అధ్యక్షులు కేతన్ రావు, హర్షిత్ రావు,వెంకీ, నిఖిల్,అక్షయ్, అశోక్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ఎగిరిన కాషాయం గల్లీలో ఎగిరేవరకు విశ్రామించవద్దు



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:– నిజామాబాద్ భారతీయ జనతా పార్టీ అర్బన్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సి ఎన్నికల వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాదు, మెదక్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సి ఎన్నికలు కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు ఢిల్లీలో ఎగిన కాషాయ జెండా గల్లీలో ఎగిరేవరకు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేయాలనీ పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచాయని అన్నారు గత ప్రభుత్వం లక్ష ఉద్యోగాలు ఇస్తాం అంటే కాంగ్రెస్ రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఒక్క నోటిఫికేషన్ కొత్తగా వేసిన దాఖలాలు లేవు అన్నారు. గత ప్రభుత్వం 3 వేల నిరుద్యోగ భృతి అంటే కాంగ్రెస్ 4 వేలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశాయన్నారు, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ లో ఏ ఒక్క హామీ నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం అయిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పై ప్రశ్నిస్తే కాంగ్రెస్ కేసులు పెడుతుందని మండిపడ్డారు 317 జీవో, ప్రమోషన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ విషయంలో ఉద్యోగులు నానా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు లేదన్నారు. ప్రశ్నించే గొంతుకలైన పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి అంజి రెడ్డిని, టీచర్ ఎమ్మెల్సి అభ్యర్థి మల్కా కొమురయ్యను భారీ మెజారిటీతొ గెలిపించె దిశగా కార్యకర్తలు పని చేయాలనీ పిలుపునిచ్చారు.బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కుల చారి , బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, ఇందూరు బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ కొండా ఆశన్న , అసెంబ్లీ కో కన్వీనర్ నారాయణ యాదవ్ గారు,మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం కుంటుపడింది..!

- సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుంది
- ఫామ్ హౌస్ కే పరిమితమైన కేసీఆర్ కు ప్రతిపక్ష హోదా ఎందుకు..!
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో దోస్తీ కట్టిన బిఆర్ఎస్ బీజేపీ..!
- తెలంగాణలో బిఆర్ఎస్ దుకాణం బంద్..!
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి..!
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బిఆర్ఎస్ కు అభ్యర్థులు కరువు..!
- బీజేపీకి ఎనిమిది మంది ఎంపీలు ఉంటే బడ్జెట్లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు..!
- టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 10, (తెలంగాణ పత్రిక):పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం కుంటుపడిందని, దివాలా తీసిన రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటుందని, రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలు అమలవుతాయని, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ లో సేదతీరుతున్నారని, ఫామ్ హౌస్ కే పరిమితమైన కేసీఆర్ కు ప్రతిపక్ష హోదా ఎందుకని టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సూటిగా ప్రశ్నించారు. గజ్వేల్ నియోజకవర్గంలోని రాజీవ్ రహదారి రిమ్మనగూడ ఎస్ -4 వద్ద టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సోమవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఫాం హౌస్ కే పరిమితమైన కేసీఆర్ కు ప్రతిపక్ష హోదా ఎందుకని ఘాటుగా ప్రశ్నించారు. గజ్వేల్ నియోజకవర్గం ప్రజలను పట్టించుకోకుండా ఫాం హౌస్ లో సేద తీరుతున్న స్థానిక ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేత కేసీఆర్ ప్రజలకు అవసరమా అని నిలదీశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బీజేపీ రహస్య ఒప్పందంతో దోస్తీ చేస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బిఆర్ఎస్, బీజేపీలు లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయని, ఆ రెండు పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పరోక్షంగా బీజేపీకి మద్దతు ఇస్తుందని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బిఆర్ఎస్ కు అభ్యర్థులు కరువయ్యారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ దుకాణం బందు కాబోతోందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ ఎనిమిది మంది ఎంపీలు ఉంటే బడ్జెట్ లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు అని వ్యంగ్యాస్త్రాన్ని సంధించారు. ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీగా మారిందని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో మొట్ట మొదటిగా తెలంగాణలో కుల గణన సర్వే నిర్వహించడం చారిత్రాత్మక ఘట్టం అని కొనియాడారు. కుల గణన సర్వేతో దేశానికి కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని అభివర్ణించారు. పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించామని హర్షం వెలిబుచ్చారు. కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాడని, కులగనలలో పాల్గొనని కేటీఆర్ కు కులగననపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. బిఆర్ఎస్ లో కేటీఆర్, కవిత, హరీష్ రావుల మధ్య మూడు ముక్కలాట నడుస్తోందని దుయ్యబట్టారు. బీసీల గురించి బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని, వారి మాటలు విని దయ్యాలు కూడా సిగ్గుపడుతున్నాయని విమర్శించారు. కుల గణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేలకుపైగా ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు. నిరుద్యోగ నిర్మూలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోందని చెప్పుకొచ్చారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరవేర్చామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రుల చొరవతో రికార్డు స్థాయిలో రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. మీడియా సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులతో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే వెద్మబొజ్జు, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్డ్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆంక్షరెడ్డి తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కమిషన్ చైర్మన్, ఎమ్మెల్యే.



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి10(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో తెల్లాకుల సత్తయ్య-నర్సవ్వ కుమార్తె పూజిత (సునీత)-శశిధర్ ల వివాహానికి సోమవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అక్బర్ పేట భూంపల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి, దుబ్బాక పిఏసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, బిఆర్ఎస్ నాయకులు పంజాల శ్రీను, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అయితం శ్రీనివాస్, పాపని సురేష్, వడ్ల బాలచారి, దండు ప్రశాంత్, చాకలి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎం.ఎం.ఎస్ కు ప్రవీణ్ గౌడ్ ఎంపిక..



- సం.కి రూ.12 వేలు,4 సం.లు కేంద్ర స్కాలర్షిప్.
- అభినందించిన చైర్మన్ చామంతియాకామూర్తి.
- వాచ్ బహూకరించిన సోషల్ టీచర్ రాజయ్య.



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి10: కేంద్ర ప్రభుత్వ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్(ఎన్.ఎం.ఎం.ఎస్) కు మండలం లోని కోమటిపల్లి జెడ్పిహెచ్ఎస్ 8 వ,తరగతి స్టూడెంట్ గుర్రం ప్రవీణ్ గౌడ్ సెలెక్టయ్యాడు.ఎఎంసి చైర్మన్ కొట్టం చామంతి యాకమూర్తి, ఉపాధ్యాయులు సోమవారం విద్యార్థిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.స్థానిక సోషల్ టీచర్ రుద్రపాటి రాజయ్య ప్రవీణ్ కుమార్ కు వాచ్ బహుకరించి స్వయంగా చేతికి తొడిగి కితాబిచ్చారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ప్రవీణ్ కుమార్ ను అభినందించారు.ప్రభుత్వం అందజేసే స్కాలర్షిప్స్ వంటి పథకాలను విద్యార్థులు అందిపుచ్చుకోవడానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి శ్లాఘనీయమన్నారు.ఎన్నెంఎంఎస్ ఇంచార్జ్ మ్యాస్ టీచర్ ఇల్లెందుల నరేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పోటీ పరీక్షల దానికి సహకరించిన హెచ్ఎం జ్యోతి,తనతో పాటు స్పెషల్ క్లాసుల తో శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు గోలి శ్రీనివాస్ రెడ్డి, రుద్రపాటి రాజయ్య,సట్ల రంగయ్యలను అభినందించారు.ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన మద్ది మాధవ్,దయాకర్,బలరాం మధుకర్, విద్యార్థులు ఎగ్జామ్ రాయడానికి ఆటో సౌకర్యం కల్పించి ప్రోత్సహించిన చైర్మన్ చామంతియాకమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..ఉపాధ్యాయుల శిక్షణ,ప్రోత్సాహంతో తాను ఎన్నెంఎంఎస్ కు ఎంపికయ్యానన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని పట్టభద్రులు భారీ మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలి
- ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు సీఎం రేవంత్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యం
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు



కరీంనగర్ ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక) : ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ గ్రామానా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు నరేందర్ రెడ్డి కి అత్యధికంగా ఓట్లు పడేలా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. నరేందర్ రెడ్డి గెలుపునకు తన శాయశక్తుల అహర్నిశలు పాటుపడతానని పేర్కొన్నారు. సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ విద్యావేత్త విద్యా వ్యవస్థ పై పట్టు కలిగిన నరేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు పట్టం కట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరంతరం అండగా నిలుస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుద్యోగ సమస్య, పట్టభద్రులు సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు పట్టభద్రులంతా సహకరించాలని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు నిరుద్యోగులను అవసరానికి వాడుకొని వదిలేశారని మండిపడ్డారు. అలాగే బిజెపి నాయకులు పట్టభద్రుల సమస్యలను ఏ ఒక్కటి పరిష్కరించలేదని విమర్శించారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికలు రాగానే బీఆర్ఎస్, బిజెపి నేతలు కొత్త కొత్త హామీలు ఇస్తూ పట్టభద్రులపై తెగ ప్రేమ ఉలకబోస్తున్నారని పేర్కొన్నారు. వారు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు నమ్మే పరిస్థితులు లేరని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో 55 వేల ఉద్యోగాలను భర్తీ చేశారని పేర్కొన్నారు. ఒక్క ఏడాదిలో ఏ రాష్ట్రంలోనూ ఇలా ఉద్యోగాలు కల్పించిన దాఖలాలు లేవు అని తెలిపారు. కమిట్మెంట్ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని పేర్కొన్నారు. పట్టభద్రులు, నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తమకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నారని చెప్పారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించేందుకు పట్టభద్రులు కంకణబద్ధులై ఉన్నారని రాజేందర్ రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంతోనే నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బిజెపి మోసపూరిత హామీలను, ప్రకటనలను నిరుద్యోగులు, పట్టభద్రులు నమ్మవద్దని వెలిచాల రాజేందర్ రావు సూచించారు.

## గొర్రెల స్కీం పేరుతో... హరీష్ రావు కోట్లు దండుకుండు

- యాదవులను మోసం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే
- గొర్రెల స్కిం పేరుతో కోట్లు దోచుకున్న హరీష్ రావు
- సిద్దిపేట యాదవులకు హరీష్ రావు ఒరగబెట్టిందేమిలేదు
- డిడిలు కట్టించుకొని గొర్రెలు ఇవ్వకుండా జాప్యం చేసింది మీరు కాదా...?
- శ్రీ కృష్ణ యాదవ కమ్యూనిటీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మీసం మహేందర్ యాదవ్



సిద్దిపేట/చిన్నకోడూరు, ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక): గొర్రెల స్కిం పేరుతో యాదవ్ లను మోసం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వంమేనని శ్రీకృష్ణ యాదవ్ కమ్యూనిటీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి,కాంగ్రెస్ చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యాదవులకు ఒరగబెట్టింది ఏమీ లేదు అన్నారు. గొర్రెల స్కీమ్ తో కోట్లు సంపాదించుకొని యాదవులను మోసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. గొర్రెల పథకం పేరున డబ్బులు కట్టించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేవరకు కూడా డిడి డబ్బులు వాడుకుంది మీ ప్రభుత్వమే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదవులు కట్టిన డీడీ డబ్బులను తిరిగి ఇచ్చి వారిని ఆదుకున్నాడన్నారు. గొర్రెల పథకం పేరుతో కోట్లు సంపాదించుకున్న బీఆర్ఎస్ దళారీలను బతికించి, బీఆర్ఎస్ నాయకులు బతికారు అన్నారు. గొల్ల కురుమ కులాలు మాత్రం పథకం పేరుతో కాగితాలతో లబ్ధి పొందారనీ, గొర్రెలతో మాత్రం లబ్ధి పొందలేదన్నారు. అగ్రవర్ణ కులాలకు ఏసీ ఫంక్షన్ హాల్ కట్టించి, యాదవులకు రేకుల షెడ్ల అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ హయాంలో అణగారిన వర్గాలకు ఏ మేలు జరగలేదన్నారు. యాదవుల ఉసురు తగిలే బీఆర్ఎస్ కొట్టుకుపోయారన్నారు. ఇకనైనా అబద్ధాలు చెప్పడం మానుకోవాలని హరీష్ రావుకు సూచించారు. అంతేకాకుండా గత బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే పేరుతో కోడి పిల్లల లెక్కలు కూడా రాసుకొనీ అ లెక్కలు ఎం చేశారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యాదవ సమ్మేళనం జిల్లా యూత్ అధ్యక్షులు సందబోయిన పర్శరాం యాదవ్, ఉప అధ్యక్షులు బుద్ధి రమేష్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు పొన్నాల రాజేష్, కొమ్ము ప్రశాంత్, పాకాల భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కల్యాణోత్సవం...

- ప్రత్యేక పూజలు చేసిన స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక):మండల పరిధిలోని పిప్రి గ్రామంలో సోమవారం శివ పార్వతుల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. గత మూడు సంవత్సరాల క్రితం గ్రామంలో నిర్మించబడిన శివాలయంలో ప్రతి ఏటా ఆనవాయితీగా శివపార్వతుల కళ్యాణాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం మహిళలు, శివ భక్తులు మంగళ హారతులతో గ్రామంలో శోభయాత్ర నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య శివపార్వతుల కల్యాణం కనులపండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ హాజరై స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొనడంతో పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యేను శివ మాల ధరించిన భక్తులు ఘనంగా సన్మానించారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ రెడ్డి, సాంప్లీ రమేష్, తేలు విలాస్, నన్నం ముత్యం, రాజేశ్వర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ వంశీ కృష్ణ జన్మదిన వేడుకలు



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక) పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ కృష్ణ జన్మదినం సందర్భంగా నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ( %దీ%1 ) లో వేడుకలను ఘనంగా నిర్వహించారుఅనంతరం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సొతుకు సుదర్శన్ లు మాట్లాడుతూ కాకా వారసుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి వారి ఆశయాలను కొనసాగిస్తూ, పెద్దపల్లి పార్లమెంటు అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్న వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# బహుజన ఎమ్మెల్సీ అభ్యర్థుల కే పట్టభద్రులు ఓటు వేయండి

**- బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ అభ్యర్థులకు మాత్రమే పట్టభద్రులు ఓటు వేయాలి.**

**- బహుజన లెబెరల్ ఫ్రంట్ వ్యవస్థాపక చైర్మెన్ శ్రీరాం రామకృష్ణ ప్రభు.**



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి10(తెలంగాణ పత్రిక):బహుజన ఉద్యమాన్ని నేడు చదువుకున్న మేధావులైన పట్టభద్రులు మేల్కొని ఎస్సీ, బీసి, ఎస్టీ, మైనార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మాత్రమే ఓటు వేసి బహుజన సమాజానికి పునాదివేయాలని సోమవారం బహుజన లెబెరల్ ఫ్రంట్ వ్యవస్థాపక చైర్మన్ శ్రీరాం రామకృష్ణ ప్రభు అన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ ప్రభు, హైకోర్టు న్యాయవాది కాస్తి శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం బీసీ ముద్దుబిడ్డ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసే ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతామన్నరు.ఏ వర్గాన్ని కించపరిచే విధానంలో తీన్మార్ మల్లన్న మాటలు మాట్లాడలే దని బీసీలకు రావలసిన సామాజిక రాజకీయ విద్య గురించి వాటా కోసం మాత్రమేమల్లన్న ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. జాతీయ పార్టీ కాంగ్రెస్ చేసిన కుల గణన సర్వేలో తప్పులు ఉన్నాయని, ఆ పార్టీ వారే హోదాలో ఉన్న వారు మాట్లాడుతున్నరని ఆరోపించారు.స్వయంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఐదు శాతం ఉన్న ఓసి సామాజిక వర్గానికి ఎక్కువ పదవులు వద్దని, అన్ని వర్గాలకు సముచిత స్థానం అవసరం ఉన్నదని తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన నిజమైన సర్వే రిపోర్ట్ ప్రకటించాలని, దానిప్రకారంగానే బీసీల రిజర్వేషన్లు అమలుపరిచి, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజ్జ గిరి బాబు, ఉపేందర్, సిలివేరి వెంకటేశ్, పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ సందర్శించిన జిల్లా ముఖ్య పరిపాలనాధికారి ప్రావిణ్య...



ధర్మసాగర్ ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామ పరిధిలోగల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని హనుమకొండ జిల్లా ముఖ్య పరిపాలనాధికారి ప్రావీణ్య సోమవారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ముఖ్య పరిపాలన అధికారి ప్రావిణ్య మాట్లాడుతూ ఎంపీ లాడ్స్ నిధుల నుండి మంజూరైన ఎలక్ట్రికల్ బల్బ్ హైమాస్ లైట్స్ పంచాయతీరాజ్ శాఖ నుండి 25 లక్షల అప్రోచ్మెంట్ ఇంజనీర్స్ తో కలిసి చెక్ చేయడం జరిగిందనీ వాటితో పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు ల్యాబ్స్ లైబ్రరీ స్పోర్ట్స్ ఇక్విప్మెంట్స్ అదనపు సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. కేజీబీవీ లో ఫుడ్ మెనూ చెక్ చేయడం జరిగిందని విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఈ పాఠశాలలో అందుతుందని మెడికల్ ఆఫీసర్ ప్రతినెల విద్యార్థులను చెక్ చేసి బలహీనంగా ఉన్న వారికి మందులు పంపిణీ చేస్తున్నారని అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో ఇదివరకు ఎస్సీ బీసీ హాస్టల్ ఉండేదనీ ప్రస్తుతం అది హనుమకొండలో నడుస్తుందని సాధ్యాసాధ్యాలు పరిశీలించిన తర్వాత ఆ హాస్టల్ ను ఇక్కడికి తరలించి ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ధికారి డి వాసంతి జి పి సి ఓ ఎస్ సునీత మండల విద్యాశాఖ అధికారి రామ్దన్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిమండల రెవెన్యూ అధికారి జి సదానందం కేజీబీవీ ప్రిన్సిపాల్ మాధవి ఏ ఏ పి సి చైర్మన్ పార్వతి ఎ ఇ లు తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరకాలం గడిచిన ప్రారంభం కానీ మందమర్రి మార్కెట్ బస్టాండ్ లోని పబ్లిక్ టాయిలెట్స్



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక) మందమర్రి మార్కెట్లోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోనీ పబ్లిక్ టాయిలెట్స్ శంకుస్థాపన చేసి 13 నెలల గడిచిన ఇంతవరకు ప్రారంభించకపోవడంతో పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు గత సంవత్సరం జనవరి 21న లాంఛనంగా శంకుస్థాపన పనులు ప్రారంభించిన గౌరవ చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి మూడు నెలల కాలంలో అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్ తో పాటు సంబంధిత అధికారులను ఆదేశించారు శంకుస్థాపన చేసి 13 నెలల గడిచిన ఇంతవరకు ప్రారంభానికి నోచుకోవడం లేదు ఇప్పటికైనా గౌరవ ఎమ్మెల్యే పట్టణ ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే పబ్లిక్ టాయిలెట్స్ పనులను పూర్తి చేయించి అందుబాటులోకి తీసుకురావాలని పట్టణ ప్రజల తరఫున బి ఎస్ పి పార్టీ డిమాండ్ చేస్తుంది

# రహదారి పై గుంతలు పూడ్చిన ఆటో యూనియన్ సభ్యులు



వెల్గటూర్ ఫిబ్రవరి 10(తెలంగాణ పత్రిక )వెల్గటూర్ నుండి కుమ్మరిపల్లి మోడల్ స్కూల్ కి వెళ్ళే రహదారి పై గుంతలు ఏర్పడ్డాయి. రహదారి పై వెళ్లాలంటే చాలా ఇబ్బందికరంగా ఉండడం వలన రహదారి పై ఉన్న గుంతలను మోడల్ స్కూల్ ఆటో యూనియన్ సభ్యులు వాటిని పూడ్చి రహదారి పై వెళ్ళే ప్రయాణికులకు, స్కూల్ విద్యార్థుల కు సులభంగా వెళ్ళేటట్టు చేయడం జరిగింది. స్థానికులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆటోయూనియన్అధ్యక్షులుకొత్తహరీష్,ఉపాధ్యక్షులుబిడారితి రుపతి,సాయి,కేశవ్,రాయమల్లు,గట్టయ్య,మల్లేష్,రాజేందర్, మల్లేష్ ,రామ్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


# శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఘనంగా "స్వపరిపాలన దినోత్సవం




**- ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనది::బండిరాజుల శంకర్**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 10 ఈ ప్రపంచంలో ఉపాధ్యాయ వృత్తిని మించిన పవిత్రమైన వృత్తి ఇంకొకటి లేదని శ్రీ రామకృష్ణ విద్యాలయ ప్రధానాచార్య బండిరాజుల శంకర్ అన్నారు.సోమవారం రోజున పాఠశాలలో 'స్వపరిపాలన దినోత్సవం' ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత ఆ పిల్లల క్షేమాన్ని, ఉజ్వల భవిష్యత్తును కోరుకునేది విద్యాబుద్ధులను నేర్పే గురువు మాత్రమే.అందుకే గురువుకు అంతటి ఉత్కృష్టమైన స్థానాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ ఉత్సవంలో వివిధ పదవులు చేపట్టిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రిగా చరణ్ నాయక్, ఎం.పిగా అన్వార్,ఎం.ఎల్.ఏగా అఖిల్ యాదవ్,డిఇఓగా ఓ.అక్షయ,డిప్యూటి ఈఓగా సాత్విక్, ఎంఇఓగా భవాని, ప్రిన్సిపాల్ గా లోకేశ్, వైస్ ప్రిన్సిపాల్ గా మహేశ్వరి, కలెక్టర్ గా రాంచరణ్,డాక్టర్లుగా వర్షిత,శాలిని,ఉపాధ్యాయులుగా సాయిప్రసన్న,బి.అక్షయ, ప్రణీత్ కుమార్,జి.అక్షయ, ఐశ్వర్య చౌదరి, నవ్య తదితరులు తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్,ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్,బొడ్డు రమేశ్,గుగ్గిళ్ళ జయమ్మ,మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప,మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక,యెనగందుల కవిత,యానాల సరస్వతి, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని,ఎం.కృష్ణమూర్తి,వేముల భవాని,హేమలత,మౌనిక పాల్గొన్నారు.

# భీమారంలో బిఆర్ఎస్ నాయకుల పై కేసు నమోదు





భీమారం ఫిబ్రవరి 10(తెలంగాణ పత్రిక ):భీమారం: మండల కేంద్రంలో పలువురు బిఆర్ఎస్ నాయకుల పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై కే. శ్వేత పేర్కొన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ... మండల కేంద్రంలో ఆదివారం రోజున స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి పై మరియు ఆయన వ్యక్తిగత సహాయకుడు రమణ రావు పై ఉద్దేశపూర్వకంగా కించపరిచే విధంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భీమారం ఫ్లాష్ న్యూస్, తెలంగాణ యువరాజ్యం, అనే వాట్సప్ గ్రూపులలో సోషల్ మీడియాలో మినీ స్టేడియం, కోతుల బెడద, ఎస్టిపిలో యువతకు ఉద్యోగావకాశాలు ఇచ్చినట్లు అబద్ధాలు చెప్పుకొని పాలాభిషేకలు చేసుకుంటున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తూ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ని అవమాన పరిచిన విధంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులను మరియు ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా సోషలు మీడియా లో వీడియో వాయిస్ ను వైరల్ చేశారని శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియా లో పోస్టులు పెట్టడం జరిగిందని అలాంటి వ్యక్తులైన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్, మరియు కార్యకర్తలు దాసరి మదనయ్య, దాసరి మణిదీపక్, కామ్రే బబ్లు , వడ్లకొండ పవన్, డోంగి రాజలింగు, దుర్గం రమేష్ , గుడిమల్ల నరహరి, ఆకుదరి రాజం, నాయకుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతం సృజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పీ చైర్మన్ లోలం...



నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక): లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మేకల సాయెందర్ యొక్క తండ్రి మేకల సాయన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందటంతో విషయం తెలుసుకున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, బారాస ముధోల్ నియోజకవర్గ సమన్వయ కర్త లోలం శ్యాంసుందర్ సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు సిరిపురం రత్నాకర్ రావు, బారాస సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# 13 వరకు కేంద్రాల్లో పత్తి కొనుగోలు



తెలంగాణ పత్రిక రాయికోడ్ ఫిబ్రవరి 10 సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల మార్కెట్ కమిటీ పరిధిలోని అన్ని పత్తి టీవి కొనుగోలు కేంద్రాలలో ఈనెల 13 వరకు పత్తిని కొనుగోలు చేస్తారని రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి సూచించారు. మండల మండలంలోని బుదేరా చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ పత్తి కొనుగోలు కేంద్రాలు ముగిసినప్పటికీ రాయికోడ్ మార్కెట్ పరిధిలోని పత్తి మిల్లులు మాత్రం ఈనెల 13 వరకు పత్తి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశం రైతులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ సూచించారు రైతులు ఇలాంటి ఇబ్బందులు పడకుండా బుధవారం వరకు పత్తి కొనుగోలు కేంద్రాలకు పత్తి అమ్ముకునే అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు ఆయన వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేష్ ఉన్నారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవం



కథలాపూర్. తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10 కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామంలో సోమవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జాతరను ఘనంగా నిర్వహించారు దేవాలయంలో ఉదయం వేళ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు అనంతరం స్వామివారిని ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చారు అనంతరం స్వామివారి కళ్యాణాన్ని జరిపించారు ఈ ఉత్సవంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రెండోరోజు కొనసాగుతున్న భ్రమ్మోశ్చ వాలు

మఠంపల్లి, ఫిబ్రవరి 10,(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి వారి బ్రహ్మోశ్చవాలు రెండవ రోజైన సోమవారం కొనసాగినాయి.ఉదయం దేవాలయ అర్చకులచే సుప్రభాత సేవ,మండపారాధన,నిత్య హెూమం,ద్వాజారోహణం,నవగ్రహ మండపారాధన, నిత్య హెూమం,విష్ణు సహస్ర నామ పరాయణం,విశేషఅలంకరణ,అర్చన గంధంతో అలంకరణ,నీరాజన మంత్ర పుష్పం, తీర్ధ ప్రసాద వినియోగం గావించారు.సాయంత్రం నిత్య హెూమం, బలిహరణ,విష్ణు సహస్ర నామ పారాయణం,నీరాజన మంత్ర పుష్పం,తీర్ధ ప్రసాద వినియోగం గావించారు.చౌటపల్లి లో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి కల్యాణ భ్రమ్మోత్సవం సందర్బంగా గుండెపంగు నాగుల్ మీరాతండ్రి చిన సైదులు మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి వారి కళ్యాణానికి రెండు టేకు చౌక్ స్టూల్స్ చేయించి ఇవ్వడం జరిగింది.ఈకార్యక్రమంలో దేవస్థానచైర్మన్ సింగారపు సైదులు, మాజీ జడ్పిటిసి సింగారపు అరుణ, కార్యనిర్వహణ అధికారి నాగేళ్ల శంభిరెడ్డి, పాలక వర్గం సభ్యులు కంచాల వీరారెడ్డి, ఉబ్బ పెల్లి సైదులు,పుట్టపాకల మల్లేశ్వరి,ఐతగాని శివయ్య, దేవాలయఅర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## పరువుకు వైకల్యం...

సమాజంలో భాగమే%ూ%కానీ సాధారణ జీవితం గడపలేరు. అందరితో సమానమే%ూ% అయినా ఆత్మవిశ్వాసంతో మనలేరు. శారీరక సమస్యల కంటే కూడా మానసిక వైకల్యం వారికి ప్రతిబంధకమౌతుంది. న్యూనతా భావానికి గురిచేస్తుంది. 'కనబడే వికలం కన్ను/ మదిలో వైకల్యమున్న/ మహా ప్రమాదకరము/ దీన్ని ఎరిగి మసలుమన్న' అంటారో కవి. ఇదో సంక్లిష్ట వాస్తవ స్థితి. పరిజ్ఞానం, ప్రవర్తన వంటి అంశాలకు సంబంధించి కనిస్తుంది. ఏది నిజమో ఏది కాదో చెప్పలేని పరిస్థితిలో వుంటారు. ప్రతి 8 మందిలో ఒకరు చొప్పున ప్రపంచవ్యాప్తంగా 97 కోట్ల మంది మానసిక రుగ్మతతో బాధపడుతున్నారు. ఈ వైకల్యానికి వారు బాధ్యులు కాకున్నా%ూ% సామాజిక వివక్ష, మానవహక్కుల ఉల్లంఘనను ఎదుర్కొంటున్నారు. అందరూ వున్నా, అన్ని హక్కులూ వున్నా%ూ% ఏమీ వినియోగించుకోలేని వారుగా బతికేస్తున్నారు. వారేం చేస్తున్నారో వారికే తెలియని స్థితి. కొన్నిసార్లు వారికివారే హాని చేసుకోవడమో, ఇతరులకు హాని చేయడమో చేస్తుంటారు.ఏ వైకల్యం లేని మనిషి జీవితం సాఫీగానే సాగిపోతుంది. చిన్న వైకల్యం వున్నా%ూ%అది జీవితాంతం వారిని పీడిస్తుంది. కొందరు పుట్టుకతో ఆరోగ్యవంతులుగా పుట్టినప్పటికీ హఠాత్తుగా మానసిక రోగులుగా మారుతుంటారు. మొదట్లో దీన్ని తేలిగ్గా తీసుకోవడంతో సమస్య జటిలంగా మారుతుంది. చాలామందికి మానసిక వైకల్య సమస్యలపై నిశితమైన పరిశీలన లేకపోవడం, ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్య చికిత్స అందించలేకపోవడం, మానసిక వైకల్యం వున్నవారికి చికిత్స చేసే వైద్యులు అందుబాటులో లేకపోవడం వంటివి కారణమౌతున్నాయి. తమ పిల్లలకు మానసిక వైకల్యమని చెప్పుకోడానికి కూడా భయం. బంధువుల్లో పరువు పోతుందనో, చులకనైపోతామనో దాచిపెట్టే ప్రయత్నం చేస్తుంటారు. ఈ రుగ్మతలున్న వారు తేడాగా ప్రవర్తిస్తుంటారు. లేదా ఇతరుల దృష్టిలో వింత ఆలోచనలు, ప్రవర్తన వున్నవారిగా కనిపిస్తుంటారు. 'ఆన్‌లైన్ గేమ్స్ ఆడొద్దని మందలించిన తల్లిపై కత్తితో దాడి చేయడంతో, ఆమె అక్కడికక్కడే చనిపోతుంది. అతనికి మతి స్థిమితం సరిగాలేదని బంధువులు చెబుతుండగా, అప్పుడప్పుడు బట్టలు వేసుకోకుండానే ఇంట్లో తిరిగేవాడని పనిమనిషి చెబుతుంది.' ఇదొక ఉదాహరణ మాత్రమే. మానసిక వైకల్యం వచ్చిన వారిలో సగానికి పైగా 14 ఏళ్ల లోపు నుంచే ఈ సమస్య ప్రారంభమౌతుంది. మానసిక రుగ్మతలు, మానసిక వైకల్యం వంటివన్నీ ఒకేలా వుండవు. ఈ బలహీనతలు పెరిగి పెద్దదవడానికి కుటుంబ సభ్యులు కూడా కారణమౌతున్నారని కొన్ని అధ్యయనాలు వెల్లడించాయి.మానసిక వైకల్యాన్ని పరువుకు సంబంధించిన అంశంగా చూస్తున్నారే తప్ప%ూ% ఇదొక అనారోగ్య సమస్య అని, అన్ని రోగాల మాదిరిగానే చికిత్స చేయించాలన్న భావనతో చూడలేకపోతుండం కూడా ఒక సామాజిక రుగ్మత. ఆందోళన, నైరాశ్యం వంటి మానసిక రుగ్మతలు భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ప్రబలుతున్నాయి. వారి విపరీత ప్రవర్తన వల్ల ఎటువంటి అనర్థాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత కుటుంబంతో పాటు సమాజానికి వుంది. అందరిలాగే సమాన గౌరవం, జీవించే హక్కు వారికీ వుంది. మానసిక వైకల్యం కారణంగా ఎవరినీ వివక్షకు గురిచేయకూడదని ఐరాస స్పష్టంగా చెబుతోంది. ముఖ్యంగా మానసిక రుగ్మతలతో బాధపడుతున్న చాలామందికి సమర్థవంతమైన సంరక్షణ, చికిత్స అందుబాటులో లేదు. సరైన సమయంలో సరైన చికిత్స అందించడం ద్వారా వారిని మామూలు మనుషులుగా తీర్చిదిద్దవచ్చు. నోబెల్ బహుమతి గ్రహీత, అమెరికన్ కవయిత్రి లూయిస్ గ్లక్%ూ% చిన్నప్పుడు తీవ్రమైన అనారోగ్య సమస్యతో బాధపడేది. తరచూ చావు గురించి ఆలోచించేది. కొన్నేళ్లపాటు మానసిక చికిత్స కూడా తీసుకుంది. తన తల్లి వినిపించిన గ్రీకు పురాణగాథలు, ప్రకృతి ఆరాధన వంటివి లూయిస్‌ను ఎంతగానో ప్రభావితం చేశాయి. మానసిక రుగ్మతల నుంచి, చనిపోవాలన్న కోరిక నుంచి%ూ% సాహిత్యం వైపు నడిపించాయి. మనిషి తలచుకుంటే%ూ% ఏదీ అసాధ్యం కాదు. 'అలుముకున్న చీకటిలోనే అలమటించనేల/ కలతలకే లొంగిపోయి కలవరించనేల/ సాహసమను జ్యోతిని చేకూని సాగిపో' అంటారు మహాకవి శ్రీశ్రీ. మానసిక వైకల్యంతో బాధపడుతున్న వారికి సరైన చికిత్స అందించగలిగితే, కుటుంబం వారికి అండగా వుంటే%ూ% వారు కూడా సమాజంలో గొప్పవారిగా నిలబడతారు.

# నేతకాని కులానికి ప్రత్యేక కోటా మరియు కేటగిరి కేటాయించాలి

ఏటూరునాగారం ఫిబ్రవరి10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ములుగు జిల్లా ఏటూరు నాగారంలో తెలంగాణ నేతకాని మహర్ కుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేతకాని కుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కుల వర్గీకరణ చేయడం జరిగింది. ఈ కుల వర్గీకరణ మా నేతకానిలకు తీవ్ర అన్యాయం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఎస్సీ నేతకాని సామాజిక వర్గం 1,33,000 జనాభా ఉందని పేర్కొనడం జరిగింది. కానీ ఇది వాస్తవం కాదు. మా నేతకాని జనాభా ములుగు జిల్లాని ఉదాహరణగాతీసుకున్నట్లయితే మంగపేట మండలంలో 4000 జనాభా,ఏటూరు నాగారం మండలంలో 7000 జనాభా,కన్నాయిగూడెం మండలంలో 7000 జనాభా,వాజేడు మండలంలో 7000 జనాభా, నూగురు వెంకటాపురం మండలంలో 7000 జనాభా,తాడువాయి మండలంలో వెయ్యి జనాభా,గోవిందరావుపేట మండలంలో 700 జనాభా,ములుగు మండలంలో 400 జనాభా,ములుగు వెంకటాపురంలో 5000 జనాభా,సుమారుగా 40,000 జనాభా ఒక్క ములుగు జిల్లాలోనే ఉంది.అంటే ప్రభుత్వం ఒక్కసారి ఆలోచన చేయాలి.రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీగా బెల్లంపల్లి నియోజకవర్గం,చెన్నూరు,మందమర్రి,గోదావరిఖని,మంచిర్యాల,జగిత్యాల,భద్రాచలం,భద్రాద్రి కొత్తగూడెం,కాగజ్ నగర్ వివిధ ప్రాంతాలలో మొత్తం జనాభా 18 లక్షలు పైచిలుకే. దరిదాపు ఈ నేతకాని ప్రజలు గోదావరి పరివాహక ప్రాంతంలోనివసిస్తున్నారు.దీని పై ప్రభుత్వం మరొక సారి ఆలోచన చేసి, మా నేతకాని ప్రజానీకాన్ని రీ సర్వే చేసి మా నేతకాని సమాజానికి న్యాయం చేయగలరు. ఈ ఎస్సీ వర్గీకరణ మూడు విభాగాలు చేశారు దానిలో మా నేతకాని సామాజిక వర్గాన్ని




మూడవ కేటగిరీలో చేర్చడం వలన పూర్తి స్థాయిలో మా నేతకాన్ని ప్రజలు అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుంది.మూడో కేటగిరీలోకి చేర్చడం వలన మా నేతకాని సమాజానికి అభివృద్ధి గాని,సంక్షేమ ఫలాలు కానీ అందే అవకాశం లేదు.కావున నేతకాని కులానికి ప్రత్యేకమైనటువంటి ఒక కేటగిరీని కల్పించండి.అప్పుడు వారికి న్యాయం జరుగుతుంది తప్ప ఇప్పుడు చేసినటువంటి వర్గీకరణను అలానే ఉంచినట్లయితే తీవ్ర నష్టానికి గురికావడంజరుగుతుంది.పూర్తి స్థాయిలో దీనిపై ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి మా నేతకాని జనాభాకి తగ్గట్టు వారికి రిజర్వేషన్లు కల్పించి,తగు న్యాయం చేయగలరని,అదే విధంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మా నేతకాని సమాజానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ప్రత్యేక కార్పొరేషన్ ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఇట్టి హామీని ప్రభుత్వం తక్షణమే మాకు మంజూరు చేసి,మా నేతకానిలా పక్షాన నిలబడి మాకు న్యాయం చేయండి అని ప్రభుత్వాన్ని డిమాండు చెయ్యడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు బక్కయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు డిగొండ కాంతారావు,రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు కుమ్మరి చంద్రబాబు, రాష్ట్ర నాయకులు కొండగొాలర్లపోచయ్య,ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి రాంబాబు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీకాంత్,జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ జాడి బోజరావు, బసారికరి నాగార్జున్, జిల్లా నాయకులు సునరికని శ్రీరాములు,జనగం శనేశ్వర్ రావు,కుమ్మరి వెంకట్, కావిరి రాంబాబు, సోదరి వెంకటేష్, కుమ్మరి సంతోష్, జాడి నరేష్, బెడిక లక్ష్మయ్య మరియు వివిధ మండలాల నేతకానీ కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని పట్టభద్రులు భారీ మెజార్టీతో గెలిపించాలి

**- మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ విదర్షన్ రెడ్డి**

జహీరాబాద్ ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక) : ఉమ్మడి మెదక్– నిజామాబాద్– అదిలాబాద్ – కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ విదర్షన్ రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ గ్రామానా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు నరేందర్ రెడ్డి కి అత్యధికంగా ఓట్లు పడేలా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. నరేందర్ రెడ్డి గెలుపునకు తన శాయశక్తుల అహర్నిశలు పాటుపడతానని పేర్కొన్నారు. సోమవారం విదర్శన్ రెడ్డి మాట్లాడుతూ విద్యావేత్త విద్యా వ్యవస్థ పై పట్టు కలిగిన నరేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు పట్టం కట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరంతరం అండగా నిలుస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉద్యోగ ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుద్యోగ సమస్య, పట్టభద్రులు సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు పట్టభద్రులంతా సహకరించాలని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు నిరుద్యోగులను అవసరానికి వాడుకొని వదిలేశారని మండిపడ్డారు. అలాగే బిజెపి నాయకులు పట్టభద్రుల సమస్యలను ఏ ఒక్కటి పరిష్కరించలేదని విమర్శించారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికలు రాగానే బీఆర్ఎస్, బిజెపి నేతలు కొత్త కొత్త హామీలు ఇస్తూ పట్టభద్రులపై తెగ ప్రేమ ఉలకబోస్తున్నారని పేర్కొన్నారు. వారు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు నమ్మే పరిస్థితులు లేరని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో 55 వేల ఉద్యోగాలను భర్తీ చేశారని పేర్కొన్నారు. ఒక్క ఏడాదిలో ఏ రాష్ట్రంలోనూ ఇలా ఉద్యోగాలు కల్పించిన దాఖలాలు లేవు అని తెలిపారు. కమిట్మెంట్ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని పేర్కొన్నారు. పట్టభద్రులు, నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తమకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నారని చెప్పారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించేందుకు పట్టభద్రులు కంకణబద్ధులై ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంతోనే నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బిజెపి మోసపూరిత హామీలను, ప్రకటనలను నిరుద్యోగులు, పట్టభద్రులు నమ్మవద్దని వెలిచాల సూచించారు.



# జగన్ అసెంబ్లీ రూల్స్ తెలుసుకుంటే బాగుంటుంది: అయ్యన్నపాత్రుడు

**- ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు**

**- ఢిల్లీలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ ప్రెస్ మీట్**

**- 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే జగన్ పై చర్యలు తీసుకునే అవకాశం ఉందన్న అయ్యన్న**

ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు ముందు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించన్నారు. ఈ కార్యక్రమానికి రావాలంటూ ఇవాళ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు... లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను ఆహ్వానించారు. అనంతరం ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, వైసీపీ నేతలు మాటలు వింతగా ఉన్నాయని విమర్శించారు. అసెంబ్లీలో చంద్రబాబుకు ఎంత సమయం ఇస్తారో, తనకూ అంత సమయం ఇవ్వాలని జగన్ అడుగుతున్నారని వెల్లడించారు. అసలు జగన్ కు ప్రతిపక్ష నేత హోదాయే లేదు... ఆ హోదాకు తగిన సంఖ్యాబలం వైసీపీకి లేదు అని అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. జగన్ అసెంబ్లీ నియమ నిబంధనలు తెలుసుకోవాలని హితవు పలికారు. ఎలాంటి అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీ రాకుండా ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవచ్చని అయ్యన్న వెల్లడించారు. నిర్దిష్ట కారణం వల్ల అసెంబ్లీకి రాలేకపోతున్నాను అంటూ స్పీకర్ కు లేఖ ఇవ్వాలని... సభ్యుల లేఖలో సహేతుక కారణం ఉంటే స్పీకర్ అనుమతి ఇస్తారని వివరించారు. సభకు రాని సభ్యులు వ్యక్తిగతంగా లేఖలు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. అలాగని, అసెంబ్లీ హాజరు జాబితాలో నకిలీ సంతకాలు పెట్టేందుకు కుదరదని స్పష్టం చేశారు. వైసీపీలో మిగతా



ఎమ్మెల్యేలకు జగన్ మాట్లాడే అవకాశం ఇవ్వాలని, వారి నియోజకవర్గాల సమస్యలను చెప్పుకునే అవకాశం ఇవ్వాలని అయ్యన్న సూచించారు. సభకు వచ్చి సమస్యలపై మాట్లాడాలని జగన్ ను, వైసీపీ నేతలను కోరుతున్నానని తెలిపారు.

# రేవంత్ రెడ్డికి ఢిల్లీలో రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకడం లేదు: హరీశ్ రావు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఏడాది అక్టోబర్ నుండి ఇప్పటి వరకు 11 సార్లు ఢిల్లీకి వెళ్లారని, కానీ ఢిల్లీలో రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకడం లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇక్కడ ఏం చేస్తున్నారో ఢిల్లీ పెద్దలకు అర్థమైందన్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకక ఆయన వెళుతున్నారు, వస్తున్నారని ఎద్దేవా చేశారు."మీకు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకడం లేదట సర్" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మీడియా ప్రతినిధులు కూడా ప్రశ్నించారని వ్యాఖ్యానించారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నకు, నాతో మాట్లాడారు చూడండంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఫోన్ తీసి చూపించారని, అలా ఫోన్ తీసి చూపించారంటే ఆయన పరువు పోయినట్లే అన్నారు.హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌లో తెలంగాణ గ్రామీణ వైద్యుల సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులు ధర్నాకు దిగారు. ఆర్ఎంపీ, పీఎంపీలపై మెడికల్ కౌన్సిల్ దాడులు ఆపాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించారు. తమకు శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి హాజరైన హరీశ్ రావు మాట్లాడుతూ, ఆర్ఎంపీ, పీఎంపీలపై వేధింపులు ఆపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఎంపీలను భయపెడుతోందని ఆరోపించారు. వారిపై ఉన్న అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి, విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# సమ్మక్క- సారలమ్మ జాతర మహోత్సవం కు సర్వం సిద్ధం



చంద్రుగొండ మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ శివారులో శ్రీ సమ్మక్క సారలమ్మ 25 వ వార్షికోత్సవ జాతర మహోత్సవం సందర్భంగా ఈ నెల 12 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు బెండాలపాడు గ్రామ శివారు ప్రాంతంలో ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలతో ఘనంగా జరగబోయే గిరిజన ఆదివాసీల ఆరాధ్య దైవమైన సమ్మక్క సారలమ్మ ల గద్దెల యందు జాతర జరగనుంది . మినీ మేడారం జాతరను తలపించే విధంగా అంగరంగ వైభవంగా తగిన ఏర్పాట్లను సర్వం సిద్ధం చేసిన సమ్మక్క సారక్క జాతర కమిటీ మరియు భక్త బృందం, గ్రామ పెద్దలు.

# స్తంభంపల్లి బ్రిడ్జి పూర్తి నిర్మాణానికి మోక్షం ఎప్పుడు.

**-మండల సిపిఎం పార్టీ డిమాండ్.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,10)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం స్తంభం పల్లి గ్రామ సమీపాన చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రభుత్వాల అలసత్వాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నరు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లకు సరైన సమయంలో బిల్లులు విడుదల చేయకపోవడం వల్ల ఈ అభివృద్ధి కార్యక్రమం చేపట్టిన కాంట్రాక్టర్లు ఇప్పుడున్న పరిస్థితులలో ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవరిస్తూ త్వరతగితన బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని పత్రిక ముఖంగా బోయిన్పల్లి



మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# గండుగులపల్లి గ్రామపంచాయతీలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10 దమ్మపేట మండలం గండుగులపల్లి పంచాయతీలో స్థానిక ఎమ్మెల్యేజారె ఆదినారాయణ పర్యటించి రెడ్యాలపాడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు నూతనంగా నిర్మిస్తున్న ప్రహరీ గోడ పనులు పరిశీలించారు అనంతరం గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్చి 21 నుంచి పదవ తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఉదయం పూట అదనంగా క్లాసులు నిర్వహిస్తూ ఈరోజు నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేకంగా అందించే అల్పాహారం మెనూ పరిశీలించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలుతదితరులు పాల్గొన్నారు...



# కల్వకుంట్ల కవితను కలిసిన బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్

కథాలాపూర్. తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10ఈరోజు బీసీ డిక్లరేషన్ కొరకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసిన బీసీ నాయకులు ఎమ్మెల్సీ కవితక్కను రాష్ట్రంలో కుల గణన రీసర్వే జరిపించాలని,దాదాపుగా 2014లో 46శాతం ఉన్న బీసీ జనాభాను ఈ సర్వే ద్వారా 42శాతం కు తగ్గించడం జరిగింది అయితేదాదాపుగా 62శాతం ఉన్న బీసీ జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం ఫేక్ సర్వే ద్వారా మోసం చేయడం పైన ఎమ్మెల్సీ కవితక్క గారిని కలిసి మళ్లీ రీసర్వే జరిపించాలని బిఆర్ఎస్ పార్టీని మద్దతు కోరడం జరిగింది



# టోల్గేట్ యాజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలి

**-తహసిల్దార్ కార్యాలయ ఎదుట సిపిఐ ధర్నా అనంతరం వినతి పత్రం సమర్పణ.**

నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- ఫిబ్రవరి 10 మండల పరిధిలోని చిల్లేపల్లి టోల్గేటు యాజమాన్యం యొక్క నిర్లక్ష్య వైఖరి ని నిరసిస్తూ, వారిపై తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ... టోల్గేట్ ఏర్పాటు చేసిన నాడు నాకీ యాజమాన్యం మరియు ఆనాటి ప్రజాప్రతినిధులు స్థానికులకు టోల్ ఫ్రీజ్ ఉండదని బహిరంగంగా ప్రకటించారని, ఇప్పుడు ఆ నిబంధనలను ఎందుకు అతిక్రమించారో ప్రజలకు తెలియజేయాలని నిబంధనలకు వ్యతిరేకంగా, ప్రవర్తిస్తూ స్థానిక ప్రజానీ కానికి వ్యతిరేకంగా, స్థానిక రాజకీయ నాయకులకు ప్రజా ప్రతినిధులకు, వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్న టోల్గేట్ యాజమాన్యం పై తగు చర్యలు తీసుకోవాలని, టోల్ గేటుకు 20 కిలోమీటర్ల పరిధి మేరకు ఉచిత వాహన ప్రయాణ సౌకర్యం కల్పించేంతవరకు ఉద్యమిస్తామని, తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేయాలని లేని యెడల ఈనెల 15వ తేదీ నుంచి సిపిఐ పార్టీ ప్రజాసంఘాల



ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమర్రాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ , యువజన సమాఖ్య నాయకులు నక్క వెంకట్, జాన్ సైదా, జాన్ మహమ్మద్, కరిష్మా, హస్మ, శైలజ పాల్గొన్నారు.

# కుంభమేళాలో పుణ్యస్నానం ఆచరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 10ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళలో పుణ్య స్నానాల కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది.కోట్లాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు.సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుంభమేళలో పాల్గొని పుణ్య స్నానాలను ఆచరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ..మహా కుంభమేళలో పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించడంతో తన జీవితం ధన్యమైంది అన్నారు.ప్రతి ఒక్కరి జీవితంలో ఈ ఘట్టం చారిత్రాత్మక క్షణం అని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆలేరు నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని,స్వామి వారి



ఆశీర్వాదం ఉండాలని మొక్కులు చెల్లించి పుణ్య స్నానం ఆచరించడం జరిగిందన్నారు.

# ప్రజావాణిలో 30 ఫిర్యాదులు..

ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో 30 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లత ఆర్ డి ఓ లు మధుసూదన్ జివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు





**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 46 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన కలెక్టర్ కుమార్ దీపక్

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10 దండేపల్లి దండేపల్లి మండలం నెల్కి వెంకటాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించారు ప్రభుత్వ బిసి వసతి గృహమును పాఠశాల భవనాలలో ఏర్పాటు చేయడానికి పరిశీలించారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్యను ఉపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు వీరితోపాటు ఎంపీడీవో ప్రసాద్ తాసిల్దార్ సంధ్యారాణి ఆర్ ఐ భూమన్న ఉన్నారు లింగాపూర్ లోని ఆదర్శ పాఠశాలను కూడా పరిశీలించారు,,



# ఘనంగా పోచారం జన్మదిన వేడుకలు...

పోతంగల్ (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 10. పోతంగల్ మండలంలోని చెక్ పోస్ట్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుప్పాల శంకర్ ఆధ్వర్యంలో కేక్ కోసి రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుప్పాల శంకర్ మాట్లాడుతూ... బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తారని గుర్తు చేశారు. ప్రభుత్వంలో చేపట్టబోయే వివిధ శాఖలలో అమలు అయ్యే పనులను గుర్తిస్తూ ప్రజలకు పనులు చేస్తూ ఉంటారని అన్నారు. ఆయన సేవలు మరువలేమని గుర్తు చేశారు. ఆయన ఆయు ఆరోగ్యాలతో ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉంటూ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు మాజీ ఎంపీటీసీ నాగరాజుగౌడ్ హన్మంత్



రావ్ పటేల్ దిలీప్ కుమార్ దిగంబర్ పటేల్ ఏఎంసీ సభ్యులు శ్రీకాంత్ యశ్వంత్ యువ నాయకులు పుప్పాల అభిషేక్ చాంద్ పాషా వివిధ గ్రామాల మండల అధ్యక్షులు నాయకులు కొల్లూర్ నిమ్మల దిగంబర్ తదితరులు పాల్గొన్నారు..

# కొత్తకోట మున్సిపాలిటీలో హైకోర్ట్ అడ్వకేట్ చిన్నపగా చంద్రశేఖర్ కు సన్మానం

వనపర్తి ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): వనపర్తి జిల్లా పెద్దగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బడుగు బలహీన వర్గాల కోసం పోరాడే మా అన్న చిన్నపాగ చంద్ర శేఖర్ హై కోర్ట్ అడ్వకేట్ అయిన సందర్భంగా ఈ రోజు కొత్తకోట మున్సిపాలిటీ లో అన్నని ఆహ్వానించి శాలువా వేసి సన్మానం చేసిన నాయకులు వనపర్తి జిల్లా మాజి మార్కెట్ చేర్మెన్ ఎత్తం రవి కుమార్ అన్న, గాడిల ప్రశాంత్, మాజి సర్పంచ్ శ్యామ్, నమస్తే తెలంగాణ రిపోర్టార్ ధనుష్, కాంగ్రెస్ నాయకులు శేషు, వికాస్, మహేష్, దళిత నాయకుడు జనంపల్లి కిరణ్, తెరాస వినోద్, జె రాజు, సృజన్,



శ్రీనివాస్, తరుణ్, పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలి

**-స్థానిక ఎన్నికలు బ్యాలెట్ బాక్స్ ద్వారా నిర్వహిస్తారు.**

**-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): ఎన్నికల సిబ్బంది ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలి ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బందికి అనుమానాలు లేకుండా శిక్షణ ఇవ్వాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సన్నద్ధత లో భాగంగా ఐ.డి.ఒ.సి నేషనల్ ఇన్స్టిట్యూట్ సెంటర్ లో మండల స్థాయి మాస్టర్ ట్రైనర్ లకు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ లు ఇచ్చే ఎన్నికల నిర్వహణ శిక్షణను బాగా అర్థం చేసుకొని మండల స్థాయిలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అందువల్ల శిక్షణ ఏ స్థాయిలో ఉన్న ఎలాంటి అనుమానాలు లేకుండా అన్ని నివృత్తి చేసుకోవాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ మండల ట్రైనర్లకు శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహిస్తున్నందున బ్యాలెట్ బాక్సు ఏవిధంగా తెరవాలి, సీల్ ఏవిధంగా చేయాలి ఎన్నికల నిబంధనలు ఏవిధంగా ఉంటాయో ఫిజికల్ గా చూపించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డి.పి. ఒ సురేష్, మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్, మండల ట్రైనర్లు పాల్గొన్నారు.

# కోటగిరిలో సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..




కోటగిరి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 9 .కోటగిరి జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలలో 1999-2000 బ్యాచ్ కి చెందిన 10వ.తరగతికి పూర్వవిద్యార్థులు ఒకరికి ఒకరు కలుసుకొని తమ సంతోషాన్ని పంచుకున్నారు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా కోటగిరి పాఠశాల వేదికగా నిలిచింది. ఆనాటి విద్యార్థులు నాడు తాము చదువుకున్న పాఠశాలను చూసి తమ తీపి గుర్తులను నెమరేసుకున్నారు సుమారు 25 సంవత్సరాల తరువాత ఒకరిని ఒకరు చూసుకొని తమ జ్ఞాపకాలను నెమరేసుకున్నారు ప్రస్తుత పాఠశాలను చూసి ఆచార్యనికి లోనైనారు తాము చదువుకున్న పాఠశాల ఇంతగా అభివృద్ధి చెందడం చాలా అందంగా ఉందని ఇదే పాఠశాల అభివృద్ధికి నిలయం అని చెప్పడం జరిగింది. ఒకరికి ఒకరు పాలకరించుకుంటూ తమ చిన్ననాటి జ్ఞాపకాలను చెప్పుకుంటూ తమకి చదువుని నేర్పి తమ అభివృధికి పునాదులు వేసిన ఉపాధ్యాయులకి కృతజ్ఞతలు చెప్పడం జరిగింది.. పూర్వ విద్యార్థుల అభివృద్ధికి నంది వేసిన పాఠశాలకు తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని చెప్పడం జరిగింది.. పూర్వవిద్యార్థులు అందరూ కలిసి తమకు విద్యబుద్దులు నేర్పిన గురువులకి సత్కరించడం జరిగింది.. ఈ వేడుకలో పాల్గొన్నవారు ప్రధానోపాధ్యాలు శ్రీరాములు, పిఈటీ శ్యాం గోపాల్, ఉపాధ్యాయులు కొత్తపల్లి రమేష్, వెంకట్రావు, పార్వతి, విద్యార్థులు విట్టల్ బాసిద్ శివకాంత్ కాశిరాం ఇట్టే బాలయ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ శ్రీ భూలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవ కళ్యాణ మహోత్సవం

**-అంబరానంటిన జాతర సంబరాలు**



వనపర్తి ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): కొత్తకోట మండలం కానాయ పల్లి వెంకటగిరి క్షేత్రంలోని స్వయంభూ శ్రీ శ్రీ శ్రీ భూలక్ష్మి వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్న వెంకటగిరి క్షేత్రం దేవాలయం బ్రహ్మోత్సవ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి శ్రీ భూలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించి శ్రీ భూలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి శ్రీమతి రావుల వరలక్ష్మి దంపతులు వారితో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడు, మాజీ ఎంపీపీ శ్రీమతి మౌనిక మల్లేష్, సి డి సి చైర్మన్ ఆలయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు గంగు బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, ఎస్విటి శ్రీనివాసులు శెట్టి, బాలయ్య నాయుడు, గోకరయ్య , తదితరులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుంభమేళలో పుణ్య స్నానం ఆచరించినా సదాశివపేట,సంగారెడ్డి ప్రజలు...



(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 10) ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్రాజలో నిర్వహిస్తున్న కుంభమేళకు సదాశివపేట మరియు సంగారెడ్డి పట్టణానికి తోపాటు మియాపూర్ చెందిన కొందరు ప్రజలు మూడు ట్రావెల్స్ లో 120 మంది వెళ్ళినారు ఆదివారం నాడు ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరించారు. తిరుగు ప్రయాణంలో వారణాసిలోనికాశీ విశ్వనాథ్ మరియు సోమవారం నాడుఅయోధ్య రామాలయం శ్రీరాముని దర్శనం చేసుకున్నారు. వారిలో వెళ్లిన వారిలో పెద్దలు కోట రుక్మయ్య. మోట్లకుంట నారాయణ. రంగయ్య ..జై రామ్ మనోహర్. బిట్ల రాజ్. ప్రకాష్.రమేష్ డాక్టర్. పురం కరుణాకర్. ఏఎస్ఐలు. రాములు .గాలయ్య. ఎంఆర్ఎఫ్ మల్లేశం. నీలి ప్రవీణ్ కుమార్. ఫోటోగ్రాఫర్ సంగమేష్ మియాపూర్ మిత్రబృందం ఆర్ యాదగిరి గోపాల్ రెడ్డి . దుర్గేష్ స్వామి. సతీష్ తదితర కుటుంబ సభ్యులతో కుంభమేళా యాత్రకు వెళ్ళినారు కుంభమేళాలోని త్రివేణి సంఘంలో స్నానమాచరిస్తున్న దృశ్యం 2. కాశీలో బోట్ పైన గంగ స్నానానికి బయలుదేరిన దృశ్యం

# తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్.143

**-జిల్లా ప్రధాన కార్యదర్శి గా అడ్లగట్ట గంగాధర్**



కొడిమ్యాల ఫిబ్రవరి 10. తెలంగాణ పత్రిక.జగిత్యాల జిల్లా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్.143 కమిటీకి ప్రధాన కార్యదర్శి గా అడ్లగట్ట గంగాధర్ ను నియామస్తూ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ ను కొడిమ్యాల మండల నాయకులు అభినందించారు.143 యూనియన్ లో జిల్లా స్థాయి పోస్ట్ ఇచ్చి నందుకు గర్వకారణం గా ఉందని కొడిమ్యాల జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.గంగాధర్ మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్, జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ, టెంజు అధ్యక్షులు అంజుగౌడ్ గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .నా పై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించడం గర్వకారణంగా ఉందని నా వంతు యూనియన్ బలోపేతానికి ఎల్లా వేళల కృషి చేస్తానాని, జర్నలీస్ట్ హక్కుల పోరాటంలో ముందు ఉండి పోరాడతానని, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

# మోడల్ విద్యార్థుల క్షేత్ర పర్యటన...

**-స్టూడెంట్స్ కు అవగాహన పెరుగుతుంది .**



మెడికల్ ఆఫీసర్ సురేష్..(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి ఫిబ్రవరి 10:స్థానిక పీహెచ్సీని కేసముద్రం మండలం కలవల మోడల్ స్కూల్ బాలబాలికలు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ ఆదేశాల మేరకు హెల్త్ కేర్ ప్రవళిక ఆధ్వర్యంలో సోమవారం క్షేత్ర పర్యటన చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాసురేష్ మాట్లాడుతూ..క్షేత్ర పర్యటనలతో విద్యార్థులకు ఆయా విషయాలపై అవగాహన పెంపొందుతుందన్నారు. స్టూడెంట్స్ ఆసుపత్రిలో పలు విభాగాలను చూసి వాటి గురించి వైద్య ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు.ఎఎన్ఎం కవిత టెటనస్ ధనుర్వాతం గురించి విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది హరిత,సంధ్య టీచర్స్ సురేందర్,ప్రవళిక పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన వ్యక్తికి పెయింటర్స్ అసోసియేషన్ సాయం



యాదాద్రి భువన జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 10 రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన నీల పెద్దిరాజు ప్రమాదానికి గురికాగా పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం 9000 రూపాయల ఆర్థిక సాయం చేసి, పరామర్శించి మనోధైర్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు%ఎ%కలకుంట్ల చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు బొట్టు భాను. ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శేఖర్. సభ్యులు పశుల వీరేషం చల్లూరి బాలస్వామి. కలకుంట్ల అశోక్ కలకుంట్ల నాగరాజు కలకుంట్ల కలకృష్ణ భానుచందర్ పెద్ద కలకుంట్ల భానుచందర్ చిన్న కలకుంట్ల సందీప్ కుమార్ ఇటికలా క్రాంతి కుమార్ కలకుంట్ల మహేష్ కలకుంట్ల బాబు. పొన్నమైన ఉప్పలయ్య కుందనపల్లి రాజు గౌరయిపల్లి స్వామి లకుంట్ల వెంకటేష్ కలకుంట్ల రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# "భక్తి భావమే ముక్తిని ప్రసాదిస్తుంది"



యాదాద్రి భువన జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 10 ఈ ఆధునిక, యాంత్రిక యుగంలో భక్తి భావంతోటే ప్రేమ ఆప్యాయతలు కలుగుతాయని తద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఆలేరు బార్ అసోసియేషన్ చైర్మన్ జూకంటి రవీందర్ పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం బేగంపేట గ్రామంలోని శ్రీ వీర సోమేశ్వర స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ప్రజలంతా దైవారాధన, భక్తి భావంతో ఉన్నప్పుడే మానసిక ప్రశాంత చేకూరుతుందని చెప్పారు. వార్షికోత్సవం సందర్భంగా ఉదయం పుణ్యాహవాచనము,నవగ్రహ పూజ,లక్ష్మీ గణపతి హెూమము, రుద్రహెూమము, చండీ హెూమము నిర్వహించారు.శ్రీ శంకర్ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ వీర సోమేశ్వరునికి వన మూలికలు, సుగంధ ద్రవ్యాలతో ఘనంగా అభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త దీపావళి శ్రావణ్ కుమార్ రుత్వికులను, పండితులను,పూజారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో పగడాల మ శ్రీపగడాలహరినాథ్,శ్రీశైలం,శివప్రసాద్,సంపత్,సందీప్,శశాంక్,శివ శంకర్,వినయ్,శివ సాయి మాజీ ఎంపీటీసీ శ్రీ భోగ హరినాథ్ వివిధ పార్టీల నాయకులు కళ్లెం కృష్ణ,ఇంద్రారెడ్డి,అచ్యుత రెడ్డి, లింగం,శశి గౌడ్,పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని దొంతినేని యాదగిరిరావు,అంజిరెడ్డి ప్రారంభించారు.గ్రామ ప్రజలు,భజన బృందాలు పెద్ద ఎత్తున హాజరై వార్షికోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేశారు.

# కుల గణన ఎస్సీ వర్గీకరణ పై కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు**



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 10 కులగణన ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకున్న సాహెూసోపేతమైన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తపరిచారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా టిపిసిసి జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ లుమాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతిలో కుల గణన చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే దక్కిందని నిరుపేదలకు మేలు చేయాలనే లక్ష్యంతోనే బీ.సీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంబడుగు బలహీన వర్గాల బిడ్డలకు అన్ని రంగాలలో మేలు చేయాలనేలక్ష్యంతో కీలక పాత్ర పోషించిన నేత మంత్రి ఉత్తమ్ కు హుజూర్నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు పోతున్నామనిసామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ,కుల గణన సర్వే చారిత్రాత్మకం అనిఅధికారంలోకి వచ్చిన 14 నెలల్లోనే దశాబ్దాల బీసీల కులగణన ఆకాంక్షలు నెరవేర్చడం గర్వకారణమని30 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి పరిష్కారం దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేసి రిజర్వేషన్ ఖరారు చేసిందని వార అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల మల్లయ్య, సమ్మెట సుబ్బరాజు, చిట్యాల అమర్నాథ్ రెడ్డి, ఎస్.కె ముస్తఫా,తేజావత్ రాజా, శ్రీనివాస్ గౌడ్బొడ్డు గోవిందరావు, గ%శీ%జి శివ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ బై విప్రో ప్రోగ్రాం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ బై విప్రో ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మారుతున్నా ప్రపంచ పోటీ కాలానికి అనుగుణంగా ఉద్యోగ నైపుణ్య శిక్షణ అనేది అత్యంత ఆవశ్యకమని తధానుగుణంగా టాస్క్ అండ్ కెరీర్ గైడెన్స్ కన్వీనర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో సాఫ్ట్ స్కిల్స్ పై ఫైనల్ ఇయర్ విద్యార్థులందరికీ ఒకరోజు శిక్షణ ఏర్పాటు చేసినందుకు అభినందించారు ఈ కార్యక్రమానికి విప్రో హెచ్ఆర్ రిక్రూటర్ ఏం ప్రవీణ్ కుమార్ గారు బాడి లాంగ్వేజ్ సెల్ఫ్ ఇంట్రడక్షన్ ఇంటర్వ్యూ స్కిల్స్ గ్రూప్ డిస్కషన్ తదితర అంశాలపై కులం కుషంగా విద్యార్థులకు తగిన ఉదాహరణలతో వివరించారు మా కాలేజ్ మ్యాజిక్ బస్సుతో కొలాబరేషన్ లో భాగంగా మ్యాజిక్ బస్ ప్లేసెమెంట్ ఆఫీసర్ తిరుపతి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగ నైపుణ్యన్ని మెరుగుపరచుకొని అద్భుతంగా రాణించేందుకు ఇది దోహదపడుతుందని ఆశభావాన్ని వ్యక్తం చేశారు ఈ ట్రైనింగ్ లో పాల్గొన్నా విద్యార్థులకు సర్టిఫికెట్ లను అందజేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్. ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఆంజనేయులు, ధర్మపురి , డాక్టర్ అదివిష్ణు ,వి వాణి, డాక్టర్ %ఖ%. వి. బిక్షమయ్య, శ్రీనివాస్, ,సుచరణ్,కృష్ణ ప్రసాద్, మహేష్ శైలజ, దీపిక, భార్గవి తదితరులు పాలుగోన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా ఆపై విక్రయాలు..?

## గత ప్రభుత్వంలోని పదుల సంఖ్యలో కబ్జాలు చేసిన కథానాయకుడు..!?




**మొదటి పేజీ తరువాయి**

**అశ్వారావుపేట ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక)**

రాజకీయ ఒక చదరంగం ఇటువంటి దానిలో ఎక్కువగా బానిసత్వంగా బతికేది బలహీన వర్గానికి చెందిన అమాయక యువకులే ! ఇటువంటి వాటిని అలుసుగా తీసుకొని కొందరు అగ్రకుల నాయకులు ఏజెన్సీ ప్రాంతాల్లో భూములపై కన్నేసి అమాయకుల భూములను కొన్నాళ్లుగా లీజుగా (కౌలు) తీసుకొని వారికి అవసరమైనప్పుడల్లా ఎంతో కొంత ధనం ముట్టజెప్పి వారి వద్ద నుండి పూర్తిగా భూములను స్వాధీనం చేసుకునే పద్ధతిని అవలంబించుకుంటూ వస్తున్నారు. ఇటువంటి దానికి రాజకీయం అనే చదరంగాన్ని వాడుకుంటూ దాని ముసుగుసాటున పదుల సంఖ్యలో భూములను కబ్జాలు చేసి తదుపరి లక్షల్లో విక్రయాలు జరిపి దర్జాగా అనుభవిస్తున్నారు ఇటువంటి సందర్భంలో రాజకీయంలోని మంత్రి పదవి స్థాయిలో ఉన్న కొందరు ఇటువంటి కబ్జారాయులకు అన్ని రకాలుగా సహకారాలు అందించడం అటువంటి సంఘటనలో సహాయం చేసిన వారి పక్షాన నిలబడటం మంత్రి పదవిలో కొనసాగుతున్న వారు వారి వారి పదవుల కోసం పార్టీలు మారినప్పుడు కూడా మండల స్థాయి లో ఉన్న వారు సైతం పార్టీలు మారడం ఓ ఆనవాయితీగా వస్తుంది ఇటువంటి పార్టీలు మారటానికి గల కారణాలు అక్రమంగా సంపాదించుకున్న ఆస్తులను భద్రపరిచేందుకే పార్టీలను మారుస్తున్నారని తెలుస్తుంది.

**పేట మండలంలోని 104, 1216**
**సర్వే నెంబర్లు వందల ఎకరాలు కబ్జాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండల పరిధిలోని నారావారి గూడెం గ్రామ సమీపంలోని ఎక్కువగా ఏజెన్సీ ప్రాంతం కలిగి ఉంటుంది ఇటువంటి ప్రాంతంలో 104 సర్వే నెంబరు అలాగే 1216 సర్వే నెంబర్లు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతాల్లో కలిగి ఉంటాయి ఇటువంటి



భూములు ఇద్దరు కులాలకు చెందిన కొందరు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోని వందల్లో ఎకరాల భూములను తమ బంధువుల పేరు మీద ధరణి పోస్టల్ నందు పహనీలు, 1.బీ లు సైతం మార్పులు చేసినట్లు విషస్ నియర్ సమాచారం దీనికి అశ్వరావుపేట పట్టణానికి చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగు ద్వారా వందల్లో ఎకరాలను రికార్డులు తారుమారు జరిగినట్లు విశ్వసనీయ సమాచారం అది కూడా అమాయక ఎస్టి సామాజిక వర్గానికి చెందిన వారు భూములను టార్గెట్ చేస్తూ వారిని రాజకీయంలో బానిసత్వంగా చేసుకొని వారు భూములపై కన్నేసి కబ్జాలు చేసినట్లు తేటతెల్లమవుతుంది.



రెవెన్యూ అధికారులకు ధనానికి బదులుగా గిఫ్టులు బహుకరణ గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ అధికారుల లీలలు ఎంత అంత కాదని గ్రహించిన ప్రభుత్వం గ్రామ రెవెన్యూ అధికారి వ్యవస్థను రద్దు చేసిన సంగతి అందరికీ తెలిసిందే అటువంటి ప్రభుత్వ అధికారులు అప్పటి మాజీ ప్రజా ప్రతినిధుల మాటలను జమ దాటే పరిస్థితి లేకపోవటంతో చేసేదేమీ లేక ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే ఆ స్థలాన్ని వారి పేరున రాయటానికి సిద్ధపడటం దానికి ఆ మాజీ ప్రజాప్రతినిధులు అధికారులకు ధనం కంటే గిఫ్ట్ లనే ఎక్కువగా బహూకరించినట్లు గ్రామస్తులు కొందరు మీడియా ముఖంగా తెలపడం జరిగింది.

**భూములు పోయి నేటికీ కూలీలుగా**
**జీవన కొనసాగిస్తున్న అమాయకులు**

అశ్వరావుపేట మండల పరిధిలోని నారవారిగూడెం, ముద్దులగూడెం, అచ్యుతాపురం, వంటి గ్రామాలలో అమాయక గిరిజనులు( నాయకపోడు) వర్ణానికి చెందిన కుటుంబాలు తరతరాలుగా జీవన అనుకొన సాగిస్తున్నారు ఇటువంటి వారిలో రాజకీయానికి అతి దగ్గరగా ఉండే కొందరు నాయకుల ను ఆసరాగా చేసుకున్న కొందరు వారి భూముల వివరాలను తెలుసుకొని ఏ పొజిషన్లో ఉన్నాయో గ్రహించి భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయంలో వారు బంధువుల ద్వారా అన్ని రికార్డులను తారుమారు చేసి వారి పేరు మీదకు మార్పించుకున్నట్లు తెలిసింది అంతేకాకుండా ముందుగా( కౌలు) లీజుకి కొన్నాళ్లగా వ్యవసాయాన్ని చేసుకుంటూ వారికి ఎంతో కొంత నగదును చెల్లించుకుంటూ పూర్తిస్థాయిలో భూముల రికార్డులను మార్చారని తదుపరి ఆ భూములను లక్షల్లో విక్రయాలను

యదేచ్ఛగా జరుపుకోవడం అంతేకాకుండా వారినే నేటికీ బానిసప్తంగా చేసుకొని రాజకీయ ముసుగులో అమాయకుల యువకులను ఉసుగొలపటం ఓ ఆనవాయితీగా వస్తుందని దీనివల్ల ప్రశ్నించే తత్వం లేకపోవడంతో కబ్జార్ ఆయిల్ చేస్తున్న ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతుందని 104 సర్వే నెంబరు మరియు 1216 సర్వే నెంబర్లలో అక్రమాల పర్వాలకు స్వస్తి చెప్పే విధంగా ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహించాలని వందల సంఖ్యలో కబ్జాలు చేసిన నాయకులపై చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం కార్యచరణ రూపకల్పన చేయాలని అశ్వరావుపేట ఆదివాసుల హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తుంది

# అర్ధరాత్రి దాడులు.. ఆపై కేసుల నుండి తొలగింపు..?

## పట్టుబడిన వారు పదిమంది కేసులు పెట్టింది ఏడుగురుపైనేనా !

**మొదటి పేజీ తరువాయి**

**అశ్వారావుపేట ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక)**

తెలంగాణలోని పోలీసులు అంటే ప్రజలకు ఓ చులకన భావన కలుపుతుందని అందువల్ల పోలీస్ వ్యవస్థ ప్రజలకు అతి సమీపానకు వెళ్లి ఫ్రెండ్లీ పోలీస్‌గా వ్యవహరించాలని అటువంటి సమయాలలో ప్రజలకు ఎలాంటి అన్యాయం జరగకుండా ఉండేందుకు చర్యలే కాకుండా ప్రజల్లో మమకమై వారి సమస్యలపై దృష్టి సారించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను రూపకల్పన చేసింది ఇటువంటి సందర్భం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేందుకు పనిచేయాలని పై స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు కింద స్థాయి అధికారులకు ఆదేశాలు ఇస్తున్నప్పటికీ అక్కడక్కడ కొన్ని సందర్భాలలో రక్షకబటులు తమ చేతు వాటాను సైతం చూపిస్తున్నారు. అటువంటి సందర్భంలో వేల నుండి లక్షల రూపాయలు సైతం వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆయా ప్రాంతాల ప్రజలు భారీ స్థాయిలో చర్చ జరుపుకుంటున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని గాండ్ల గూడెం గ్రామ సమీపంలో గత పది రోజులు క్రితం గ్రామానికి అతిశమీపంలో ఉన్న పెద్ద చెరువు గట్టుపై పలు గ్రామాలలో సుమారు పదిమంది వ్యక్తులు ప్రభుత్వ నిషేధితమైన పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగింది ఇటువంటి దాడుల్లో ఓ ప్రభుత్వ ఉద్యోగి సైతం ఉండటంతో దాడుల్లో పాల్గొన్న రక్షకులకు కలిసొచ్చిన వరంగా మారింది. ఇటువంటి దాడుల్లో పిచ్చుకలపాడు గ్రామంలో వృత్తి విద్య ప్రభుత్వ ఉపాధ్యాయులు ఒకరు ఉండటం గమనరహం.

**పట్టుబడిన సొమ్ము యాభై వేలు పై మాటేనా !**

అర్ధరాత్రి సమయం నందు పేకాట స్థావరాలపై దాడులు పట్టుబడిన వారు పదిమంది వద్ద నుండి అక్షరాలగా 39 వేల రూపాయల నుండి 50 వేల రూపాయల ఉన్నట్లు కొందరు బాధితులే చెబుతున్న మాట కానీ స్థానిక రక్షక నిలయంలో మాత్రం కేవలం 7000 మాత్రమే లెక్కల్లో చూపించినట్లు విశ్వసనీయ సమాచారం మిగిలిన లెక్క ఏమైనట్లు తేల్చాల్సిన అధికార యంత్రాంగం వీటిపై మౌనంగా ఉండటం పట్టణంలోని భారీ స్థాయిలో చర్చలు జరుగుతున్నట్లు విశసనీయ సమాచారాలు.

**పట్టుబడిన వారి చరవాణిల లెక్క తేల్చని యంత్రాంగం..!?**

పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించడం వారి వద్ద నుండి నగదుతో పాటు చరవాణీలు సైతం రక్షకబటులు స్వాధీనం చేసుకున్నట్లు విశసనీయ సమాచారం పట్టుబడి సుమారు ఐదు రోజుల నుండి పది రోజులు వరకు ఉన్నప్పటికీ జూదగాళ్ల వద్ద నుండి స్వాధీనం పరుచుకున్న చరవాణి లు మాత్రం సంబంధిత యంత్రాంగం వద్దనే ఉన్నట్లు తెలుస్తోంది ఇటువంటి వాటిని తిరుగు పొందెందుకు మరల వారు ఎంతో కొంత ధనాన్ని చెల్లించి పొందాలని ఆంక్షలు పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా పేకాట స్థావరాల పై దాడుల నిర్వహించటం మంచిదేనని ప్రజానీకం ప్రశంసలు అందించినప్పటికీ అటువంటి దాడుల్లో అందరిపైనా కేసులు నమోదు కాకుండా కేవలం ఓ ముగ్గురు వ్యక్తులను తొలగించేందుకు భారీ స్థాయిలో ముడుపులు తీసుకొని తొలగించేయాలని అంశంపై పట్టణంలోని భారీ స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి.

**పట్టుబడిన జూదగాళ్ల చరవాణిల పై బారసారాలు...?**

మండల పరిధిలోని గాండ్లగూడెం లో పెద్ద చెరువు వద్ద రాత్రి సమయం నందు పట్టుకున్న పదిమంది వద్దనుండి రక్షకులు నగదుతో పాటు వారి చరవాణీలు స్వాధీనం చేసుకోవడం జరిగింది ఇటువంటి చరవాణీలు స్థానిక స్టేషన్ నందు భద్రపరిచి వాటిని తిరిగి ఇచ్చేందుకు కొందరు బేరసారాలు ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం ఒక్కొక్క



చరవానికి కొంత నగదును నిర్ణయించి పది చరవాణిల ధరను జూదగాలకు తెలియజేసినట్లు వినికిడి. ఏది ఏమైనా అశ్వరావుపేట మండలంలోని జరుగుతున్న అగత్యాలకు కొందరు కావాలని ప్రచారాలు చేస్తున్నారో లేదో కానీ నిందలు మాత్రం పడటం జరుగుతుందని అధికార యంత్రాంగం కొట్టిపారిస్తున్న నిజానికి బాధింపబడిన బాధ్యతలు మాత్రం అది నిజమేనని నిగ్గీ తెలిసే పనిలో ఉంటున్నారు ప్రభుత్వ నిషేధించబడిన ఆటలపై నిఘా పెంచడంతో ఇలాంటి వ్యాఖ్యలు రావటం సర్వసాధారణమైన అని మంచి జరుగుతున్న విమర్శించే వ్యక్తులు కూడా ఉంటారని ఆయా శాఖ సంబంధించిన అధికారులు సైతం కొట్టు పారేస్తున్న ఘటన లేకపోలేదు ఏది ఏమైనా రాత్రి సమయాలలో జరుగుతున్న చీకట వ్యాపారాలు మాటున వ్యాపారస్తుల రోదన నిజానికి నమ్మశక్యంగా లేకపోయినప్పటికీ నిందలు మాత్రం మోపే పరిస్థితి ఉంటుందని అశ్వరావుపేట పట్టణ ప్రజల లో గుసగుసలకు వినిపిస్తున్నాయి.

# మధుమేహమా.. మహిళలూ జాగ్రత్త!



మధుమేహం (డయాబెటిక్) ఆడా మగా, పిల్లలు, పెద్దవారు అనే తేడాలేకుండా అందరికీ వస్తోంది. ఇది రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవటం ఎంతైనా మంచిది. వచ్చిన వారు తగ్గించుకోవటానికి అందుబాటులో ఉన్న మార్గాలను అన్వేషించాలి. ఏదైమైనా పురుషులతో పోలిస్తే మహిళలు ఈ వ్యాధి బారిన ఎక్కువగా పడుతున్నారు. నియంత్రణ విషయంలోనూ పురుషులతో పోల్చితే మహిళలే ఎక్కువగా కష్టపడాల్సివస్తుంది. నిరంతర పర్యవేక్షణ కూడా చేయాల్సివస్తోంది. ఎందుకంటే మహిళల్లో షుగర్ అనేది ఓ జీవనశైలి వ్యాధి మాత్రమే కాదు.

దీని కారణంగా ఇతర ప్రమాదకరమైన వ్యాధులు కూడా వస్తుంటాయి. గుండె సంబంధిత ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి. పురుషులతో పోలిస్తే షుగర్ కలిగిన మహిళలు నాలుగు రెట్లు గుండె జబ్బులకు లోనయ్యే అవకాశం ఉంది. ఇవే కాకుండా కిడ్నీ వ్యాధులు, ఇతర మానసిక సమస్యలు కూడా మధుమేహం ఉన్న మహిళల్లో అధికంగా ఉంటాయనేది పలు అధ్యాయనాల్లో తేలింది. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలు ఈ వ్యాధి పట్ల చాలా జాగ్రత్తలు తీసుకోవటం ఉత్తమం. **కారణాలేమంటే..:** రక్తంలో షుగర్ కంట్రోల్ లేకపోవటం వల్ల మహిళల్లో ఈస్ట్రోజెన్ హార్మోన్‌కు శరీరం స్పందించే తత్వం తగ్గిపోతుంది. స్త్రీలలో సెక్స్ పట్ల ఆసక్తి సన్నగిల్లుతుంది. ఇన్సులిన్ సెన్సివిటీ కూడా మహిళల్లోనే అధికంగా ఉంటుంది. శరీరంలో శక్తి సమతుల్యత, గ్లూకోజ్ మెటబోలిజం స్త్రీ, పురుషుల్లో విభిన్నంగా ఉంటుంది. అందువల్లనే చాలామంది మహిళలు రక్తంలో వచ్చే ఇబ్బందులే కాకుండా కొన్ని ప్రత్యేకమైన ఆరోగ్య సమస్యలను కూడా ఎదుర్కొంటారు. సాధారణంగా ఇలాంటి వారికి టైప్ 2 డయాబెటిస్ అధికంగా వస్తుంది. 40 ఏళ్లు పైబడిన వారు, అధిక బరువున్నవారు, కుటుంబం లో తల్లిదండ్రులు, లేదా తోబుట్టువులకు షుగర్ ఉన్న వారు, గర్భధారణ సమయంలో, అధికంగా కొలెస్ట్రాల్, పీసీఓఎస్‌తో బాధపడుతున్న వారు, శారీరకంగా చురుకైన జీవనశైలి లేని వారు ఈ వ్యాధి భారినపడుతుంటారు.

**ఇన్ఫెక్షన్ల ముప్పు:** 100 మందిలో 50 మంది మహిళలు తమ జీవితకాలంలో ఎప్పుడో ఒకసారి వెజైనా, యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవాల్సివస్తోంది. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండటం వల్ల రక్తప్రసరణ సరిగ్గా జరగకపోవటం, మూత్రాశయంలో మూత్రం పూర్తిగా ఖాళీ కాకపోవటం వల్ల అక్కడ బ్యాక్టీరియా అభివృద్ధి చెందే ప్రమాదం ఉంది. వెజైనా దగ్గర ఈస్ట్ ఇన్ఫెక్షన్ బారిన పడే ప్రమాదం ఉంది. **పీసీఓడీ, పీసీఓఎస్‌తోనూ సమస్యలే:** మహిళల్లో చాలామంది పీసీఓడీ, పీసీఓఎస్ వంటి సమస్యలతో బాధపడుతున్నారు.

వీరిలో 40 శాతం మందికి మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. బీపీ, గుండెజబ్బులు, బ్రెయిన్ హెమరేజ్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులకు పీసీఓడీతో సంబంధం ఉంది. ప్రపంచంలోనూ, మనదేశం లోనూ ఈ సమస్యలు తీవ్రంగానే ఉన్నాయి. ప్రతి నలుగురిలో ఒక అమ్మాయి ఈ సమస్యతో బాధపడుతున్నట్లుగా గణాంకాలు ఉన్నాయి.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## డాక్టర్ భీమా నాయక్'ని పరామర్శించిన



**-రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

వనపర్తి ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):వనపర్తి పట్టణం టీచర్స్ కాలనీ కి చెందిన డాక్టర్ సుగుణావత్ భీమా నాయక్'కి ఆపరేషన్ ఆయన సందర్భంగారాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పరామర్శించడం జరిగింది. వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని ఆరోగ్య నియమాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని భీమానాయక్'కి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో స్టేట్ యూత్ కాంగ్రెస్ నాయకులు రవికిరణ్, వనపర్తి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## : ట్రంప్ ఎఫెక్ట్... నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు భారీ నష్టాల్లో ముగిశాయి. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలహీనపడింది. ఈ క్రమంలో మార్కెట్లు వరుసగా నాలుగో రోజు నష్టపోయాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 548 పాయింట్లు నష్టపోయి 77,311కి పడిపోయింది. నిఫ్టీ 178 పాయింట్లు కోల్పోయి 23,381 వద్ద స్థిరపడింది.

## శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం లో 86వ బ్రహ్మోత్సవాలు..



హుజురాబాద్ ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక)జమ్మికుంటలో శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం (బొమ్మల గుడి) లో 86వ బ్రహ్మోత్సవాలు మొదలు కావడం జరిగింది.ఇందులో భాగంగా సోమవారం రోజున స్వామివారి ధ్వజారోహణ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆలయ పరిసరాలలో శివనామస్మరణ తో మారుమోగాయి.ఆలయ ట్రస్టీలైన కొండూరు సభ్యులు అమర్నాథ్ దంపతులచే ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో ధ్వజారోహణము మరియు అగ్ని ప్రతిష్ట ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కొండూరు కుటుంబం సభ్యులచే ప్రారంభం చేయించడం జరిగింది.

## బొందుగులలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 10 రాజపేట మండలం బొందుగుల గ్రామంలో 2004- 2005 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులు,విద్యనేర్పిన గురువులతో కలిసి రోజంతా పాఠశాల ఆవరణలో సంతోషంగా గడుపుతూ చదువుకున్న సమయంలో తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని గురువుల ఆశీర్వాదం పొందారు.గురువులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అందరు కలిసి భోజనాలు చేశారు.ఈ సందర్భంగా గురువులు మాట్లాడారు.

# కాంగ్రెస్ లో చేరికలు దేనికి సంకేతం?


**-ప్రజలు తిరస్కరించిన పార్టీ నుండి చేరికలా..!!**

**-ఎర్రబెల్లి మైండ్ గేమ్ లో కాంగ్రెస్..!!**

**-స్థానిక ఎన్నికల వేళ బిఆర్ఎస్ పార్టీకి ఎర్రబెల్లికి గట్టి షాక్..!**

పాలకుర్తి/హైదరాబాద్ ఫిబ్రవరి 10(తెలంగాణ పత్రిక): పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది..ఎర్రబెల్లికి దెబ్బ మీద దెబ్బ.. నిన్న జడ్పీ కో అప్షన్ సభ్యులు ఎండి మాదర్.. నేడు జిల్లా నాయకులు బిల్లా సుదీర్. అనుచరుల పార్టీ మార్పుపై అయోమయంలో ఎర్రబెల్లి..

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అనుచరుడు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి పార్టీకి రాజీనామా చేసి, తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని ఝూన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..ఈ చేరిక గాంధీభవన్‌లో మాజీ పార్లమెంట్ సభ్యులు టి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హాజరుద్దీన్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో జరిగింది.టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ పార్లమెంట్ సభ్యులు .. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి .. ఇంచార్జ ఝాన్సీ రెడ్డి .. బిల్లా సుధీర్ రెడ్డికి, రైతు కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు కి, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు..ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గంలో అవినీతి కి మారుపేరుగా



నిలిచిందని, ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలను మోసం చేస్తూ తిరుగుతున్నారని, నమ్మిన నాయకులను వెనుక నుండి దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. పార్టీలో అందరితో కలిసి పార్టీ కోసం కష్టపడతానని అన్నారు.ఈ సందర్భంగా టి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హాజరుద్దీన్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్ఛార్జ్ ఝాన్సీ రెడ్డి . నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని, సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్, వంటి నాయకుల చేరికతో పార్టీ మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ...బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. సుధీర్ రెడ్డి, సురేందర్ రావు, వంటి నాయకుల చేరికతో నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడుతుందని తెలిపారు. కొత్త పాత అని తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా పని చేసి పార్టీ ని మరింత ముందుకు తీసుకపోవలని అన్నారు.పార్టీ లో కష్టపడ్డవారికి తగిన గుర్తింపు ఉంటుందని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు, పాలకుర్తి ప్రజలకు మా కుటుంబం అండగా ఉంటుంది అని తెలిపారు, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించి గట్టిగా దెబ్బతీయలని అన్నారు, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ అవినీతి, అక్రమాలకు కేంద్రంగా మారిందని, ప్రజలు విస్మరించిన దయాకర్ రావు తీరు మరట్లేదు అని అన్నారు, ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఉన్నారని తెలిపారు, సుధీర్ రెడ్డి, సురేందర్ రావు, వంటి నాయకుల చేరికతో పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చిందని తెలిపారు.పార్టీలో అందరికి సముచిత స్థానం కల్పిస్తాం అని అన్నారు.మా గెలుపుకోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తని కాపాడుకుంటాం అని, కొత్తగా చేరిన వారికి అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపాలని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గంలో విజయఢంకా మోగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, రాయపర్తి మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మిడియ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

# గ్రేడ్ 2 మున్సిపాలిటీగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్...


**-ఏడు పంచాయతీల ఢీనోటిఫైతో తొలగిన అడ్డంకులు..!**

**- త్వరలో వార్డుల పునర్విభజన..!**

**- 30 నుంచి 32 వరకు వార్డులు పెరిగే అవకాశం..!?**

**- ప్రభుత్వ ఉత్తర్వులు రావడమే తరువాయి..!**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ గ్రేడ్ 2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ కానుంది. మల్లన్న సాగర్ ముంపునకు గురైన ఏడు గ్రామపంచాయతీలను పంచాయతీరాజ్ శాఖ డినోటిఫైడ్ చేయడంలో మున్సిపాలిటీ పరిధి పెంపు ఇప్పటివరకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వెలువడే ఉత్తర్వులే తరువాయి వార్డుల పునర్విభజన, మున్సిపాలిటీ గ్రేడ్ పెంపు ఇక లాంచనేమే కానుంది. మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న గజ్వేల్ 2012లో మున్సిపాలిటీగా ఏర్పడింది. ప్రజ్ఞాపూర్ ముట్రాజ్ పల్లి, క్యాసారం గ్రామ పంచాయతీలు, రాజిరెడ్డిపల్లి, సంగుపల్లి, సంగాపూర్, లింగరాజుపేట, గుండన్నపల్లి చిన్న గ్రామాలను కలిపి 18 వార్డులతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో 30 883 మంది ఓటర్లు ఉండగా 20 వార్డులు ఉన్నాయి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ హెూదా పెంపుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందే గ్రాంట్లు భారీగా పెరిగే అవకాశం ఉంది. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు, రాజకీయ ముఖచిత్రం సైతం మారనుంది. ఇది ఇలా ఉండగా ఉపాధి హామీ పథకం కొనసాగే అవకాశం ఉండదని, పన్నుల భారం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులం కాకుండా పోతామని విలీన గ్రామాల ప్రజలు విలీన ప్రక్రియను వ్యతిరేకిస్తున్నారు. గజ్వేల్ మున్సిపాలిటీ గ్రేడ్ 2 అప్ గ్రేడ్ గా మరే అంశంపై తెలంగాణ పత్రిక పాఠకులకోసం అందిస్తున్న ప్రత్యేక కథనం.. గ్రేడ్ 2 మున్సిపాలిటీగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్..! ఏడు పంచాయతీల ఢీనోటిఫైతో తొలగిన అడ్డంకులు..! త్వరలో వార్డుల పునర్విభజన..!30 నుంచి 32 వరకు వార్డులు పెరిగే అవకాశం.ప్రభుత్వ ఉత్తర్వులు రావడమే తరువాయి..!గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 10, (తెలంగాణ పత్రిక): గజ్వేల్



ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ గ్రేడ్ 2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ గా మారనుంది. మల్లన్న సాగర్ ముంపుకు గురైన ఏడు గ్రామపంచాయతీలను పంచాయతీరాజ్ శాఖ డీనోటిఫైడ్ చేయడంతో మున్సిపాలిటీ పరిధి పెంపుకు ఇప్పటివరకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు అధికారికంగా వెలువడమే తరువాయి వార్డుల పునర్విభజన, మున్సిపాలిటీ గ్రేడ్ పెంపు ఇక లాంచనమే అవనుంది. మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న గజ్వేల్ 2012లో పురపాలక సంఘంగా ఏర్పడింది. ప్రజ్ఞాపూర్, ముట్రాజుపల్లి, క్యాసారం, గ్రామ పంచాయతీలు రాజిరెడ్డిపల్లి, సంగుపల్లి, సంగాపూర్, లింగరాజుపేట, గుండన్నపల్లి చిన్న గ్రామాలు కలిపి 18 వార్డులతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో 30, 883 వేల మంది ఓటర్లు ఉండగా 20 వార్డులు ఉన్నాయి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ హెూదా పెంపుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందే గ్రాంట్లు భారీగా పెరిగే అవకాశం ఉంది. మునిసిపాలిటీ పరిధిలోని ప్రజలకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు, సేవలు అందరూ బాటలోకి రావడమే కాకుండా, రాజకీయ ముఖచిత్రం సైతం మారనుంది. ఇది ఇలా ఉంటే ఉపాధి హామీ పథకం కొనసాగే అవకాశం ఉండదని పన్నుల భారం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులం కాకుండా పోతామని విలీన గ్రామాల ప్రజలు విలీన ప్రక్రియను వ్యతిరేకిస్తున్నారు. అనాడు 08..! ఈనాడు 07..!గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అంచెలంచలుగా ఎదుగుతూ వస్తుంది నగర పంచాయతీ గా ఉన్న గజ్వేల్ లో ఆనాడు ఎనిమిది గ్రామపంచాయతీలను వినీలం చేసి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేశారు. తాజాగా గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని కుకునూరుపల్లి మండలం ఎర్రవెల్లి, తిప్పారం గ్రామపంచాయతీ పరిధిలోని మధిర గ్రామమైన సింగారం, తొగుట మండలంలోని బ్రాహ్మణ బంజేరుపల్లి, లక్ష్మాపూర్, పల్లె పహాడ్, వేములఘాట్, ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామ పంచాయతీలను విలీనం చేసి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ గ్రేడ్ 2 మునిసిపాలిటీగా అప్గ్రేడ్ చేసే అవకాశం ఉంది. వార్డుల పునర్విభజన..!?గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీలో ప్రస్తుతం 30,883 ఓటర్లు ఉండగా 20 వార్డులు ఉన్నాయి. మల్లన్న సాగర్ భూనిర్వాసిత ఏడు గ్రామాలలో గల గ్రామాల పరిధిలో 12 వేల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. ఈ క్రమంలో మొత్తంగా చూస్తే విలీన గ్రామాలతో కలుపుకొని మొత్తంగా మున్సిపాలిటీ పరిధిలో 42 వేల పైచిలుకు ఓట్లు పెరిగే అవకాశం ఉంది. ఇది ఇలా ఉండగా ప్రస్తుతం ప్రతి వార్డు పరిధిలో 1400 మంది ఓటర్లు ఉన్నట్లు సమాచారం. ఈ లెక్కన చూస్తే గజ్వేల్ మునిసిపాలిటీ పరిధిలో 10 నుంచి 12 వార్డులు పెరిగే అవకాశం ఉండనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో వార్డుల సంఖ్య 30 నుంచి 32 వరకు పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.లి కొందరికి మోదం..!? మరికొందరికి ఖేదం..!?గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ హెూదా పెంపుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందే గ్రాంట్లు భారీగా పెరిగే అవకాశం ఉంది. ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెరిగే అవకాశం కూడా ఉంది. అదేవిధంగా మునిసిపాలిటీ పరిధిలోని ప్రజలకు మరిన్ని నాణ్యమైన సేవలు, మెరుగైన సౌకర్యాలు సమకూరడంతో పాటు రాజకీయ ముఖచిత్రం సైతం మారనుంది. ఇదిలా ఉండగా ఉపాధి హామీ పథకం కొనసాగే అవకాశం ఉండదని, పన్నుల భారం పెరిగే అవకాశం ఉందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులం కాకుండా పోతామని విలీన గ్రామాల ప్రజలు విలీన ప్రక్రియను వ్యతిరేకిస్తున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఇప్పటికే అన్ని విధాలుగా సెటిల్ అయిన ప్రజలు ఈ ప్రక్రియకు ఆమోదం తెలుపుతుండగా.. ప్లాట్లు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకునేవారు, ఇండ్ల నిర్మాణం చేసుకునేవారు, ఇక్కడ పూర్తిగా సెటిల్ కాకుండా ఉన్నవారు ఈ ప్రక్రియను వ్యతిరేకిస్తున్నారు. ఏది ఏమైనా అధిక శాతం ప్రజలు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ గ్రేడ్ 2 గా అప్గ్రేడ్ చెందితే అభివృద్ధిలో దూసుకుపోయే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

# మల్లమ్మ కుంట లో 90% దళితుల భూములు లాక్కొని,ప్రాజెక్ట్ నిర్మించడము దుర్మార్గ ప్రక్రియ

**-తెలంగాణ రాష్ట్ర యువ నాయకుడు %ఖమీ%. శ్రావణ్ కుమార్ రాయల్ తో గోడు విన్నవించుకున్న తనగల రైతులు**

ఫిబ్రవరి, 10గద్వాల్/నారాయణపూర్ తెలంగాణ పత్రిక జోగులాంబగద్వాల్ జిల్లా మనోపాడ్ మండలం లోని,నారాయణ పురం గ్రామంలో, తెలంగాణ స్టేట్ యూత్ లీడర్ కే ఎం ఎస్. శ్రావణ్ కుమార్ రాయల్ ని, యుహె పిఎస్,స్లీడర్ ఆంజనేయులు ఆధ్వర్యంలోకలిసి,తనగలరైతులుతమయొక్కగోడునువిన్నవించుకున్నారు.మల్లమ్మ కుంట అనే ప్రాజెక్టు పేరుతో,,మమ్ములను దుర్మార్గంగా నాశనం చెయ్యడం చాలా బాధాకరం అని, మేము అంతో కొంత,ఆత్మ గౌరవం తో బ్రతుకుతున్న, మా యొక్క భూములను,లాక్కోవడం ఎంతో దుర్మార్గం అని, ప్రభుత్వ అధికారులు ,రాజకీయ పెద్దలు,567 ఎకరాలు మల్లమ్మకుంటా కోసం సేకరించాము అని,దానిలో 500 ఎకరాలు కేవలం ఒక్క దళితుల భూమి ని లాక్కోవడంఅనే ,కుట్ర అర్థం చేసుకోగలరు అని,అదేవిధంగా,ఇక్కడ భూములు ఏవి బంజర భూములు లేవు,అన్ని సాగు భూములు,మంచి తోటలు పండే భూమిని లాక్కోవడం ఎంత వరకు సమంజసం అని,ఇక్కడ ప్రాజెక్టునుకట్టినకూడా,7కిలోమీటర్లులిఫ్ట్వారా,తీసుకెళ్లడం,చుస్తే,కావాలని ఈ కుట్ర బడా నాయకులు చేస్తున్నారు అని,తుమ్మిళ లిఫ్ట్ ఇరిగేషన్ పక్కలోనే ఉండటం వలన,ఎలాంటి నీటి ఇబ్బంది వుండదు,కానీ,కావాలనే,దళితులకు ఉన్న ఈ భూమిని లాక్కుంటే,వాళ్ళు మళ్ళీ మా కిందకు వచ్చి,జీతాలు చేస్తారు అని,బడా అగ్ర కుల నాయకులు చేస్తున్న కుట్ర అని,మల్లమ్మ కుంట భూమి కి భూమి పోతే,తనగల గ్రామంలో ని,దళిత కుటుంబాలకు,సెంటు భూమి కూడా ఉండదు అని,అక్కడ ఇందిరమ్మ 50 ఎకరాలు సీలింగ్ భూమి ఇచ్చి యున్నది,ఇచ్చిన భూమిని లాక్కుంటే,మా బ్రతుకులు ఎలా బ్రతకాలి, మళ్ళీమాకు వలస,గాసం పని మాత్రమే దిక్కు అవుతుంది,అని మా ప్రాంతంలో ని అగ్ర కుల బడా రాజకీయ నాయకుడు మాట్లాడటం, మాకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి అని,గత ప్రభుత్వం కు ఎన్నో వినతి పత్రాలు ఇచ్చాము,వాళ్ళు ఆపారు,కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా బ్రతుకులు మారుతాయి అనుకున్నాము కానీ,మళ్లీ మా బ్రతుకుల మీద నీళ్లు చల్లుతున్నారు అని,రాజకీయ పెద్దలు తో మాట్లాడి,మాకు న్యాయం చేపించగలరు,అని,గోడుని %ఖమీ%. శ్రావణ్ కుమార్ రాయల్ గారితో విన్నవించుకున్నారు.తర్వాత %ఖమీ%. శ్రావణ్ కుమార్ రాయల్ మాట్లాడుతూమీ గోడును స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి %ూూ%. సంపత్ కుమార్ దృష్టికి,స్థానిక %వీూ%.మల్లు రవి దృష్టికి తీసుకెళ్లి, ఇరిగేషన్ మంత్రి,%జవీ% దృష్టికి చేరేలా కృషి చేస్తాను అని,తెలంగాణ రాష్ట్ర యువ నాయకుడు %ఖమీ%. శ్రావణ్ కుమార్ రాయల్,వారికి భరోసాలి ఇచ్చి ,మాట్లాడటం



జరిగింది,తర్వాత తనగల గ్రామస్తులు, ఆత్మీయముగా శాలువాపూల దండ తో,సన్మానించారు.ఈ యొక్క కార్యక్రమంలో మనోపాడ్ యూత్‌కాంగ్రెస్అధ్యక్షుడుకాశపోగుశేఖర్,యూత్‌కాంగ్రెస్ఇటిక్యాలమండలంఅధ్యక్షుడుసంకటిరాజేష్,యూత్‌లీడర్నాగరాజు,వెంకటేష్,తనగలగ్రామనర్థులు,జయరాజు,ఎులియజర్,వెంకటేశ్, పురుషోత్తమ్,లబాన్,పేతురు,రాజన్న, తిరుమలేష్,గట్టన్న, రాజన్న, వరదరాజు, ఉమ్మయ్య, బీసన్న,ఎసన్న,నాగరాజు,పాల్,రాజు తదితరులు పాల్గొన్నారు

# యువత స్వసక్తితో ఎదగాలి

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 10యువత స్వసక్తితో ఎదగాలని బిఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకులు అన్నారుహుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో గల పొట్టి శ్రీరాములు సెంటర్ దగ్గర శ్రీ చందన లేడీస్ ఎంపోరియం మరియు గిఫ్ట్ ఆర్టికల్ షాపును బిఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకులు ఘనంగా ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు అయిన షాపును లేదా సంస్థను సమాజంలో పేరు గాంచిన ఎవరైనా ముఖ్య నాయకులతో ప్రారంభోత్సవము చేయిస్తారు కానీ ఈ షాప్ ను షాప్ ఓనర్ కోలాటం మాస్టర్ చిరంజీవి తల్లి వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం వారి తల్లి గారి ఋణం ను ఈ విదంగా తీర్చుకోవడం గొప్ప విషయం ఇది చక్కటి పరిణామం అని అదేవిధంగా ఈ షాపు దినదినాభివృద్ధి జరగాలని మనసారా కోరారుఈ కార్యక్రమంలో మఠంపల్లి మాజీ జడ్పిటిసి జగన్ నాయక్ మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది నగేష్ రాథోడ్, బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్, బుక్య చంద్రమౌళి, ఇస్లావత్ బాలాజీ నాయక్,కోలాటం మాస్టర్ చిరంజీవి, ములకపల్లి రాంబాబు, బాణావత్ కోట, బాలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్తదానం మహాదానం

**-డిఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు**

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 10 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో ప్రైవేటు ఆసుపత్రి నందు బుచ్చమ్మ అనే మహిళకు గర్భసంచి ఆపరేషన్ కొరకు బి పాజిటివ్ బ్లడ్ తక్కువ ఉందని డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావును సంప్రదించగా బాబురావు వెంటనే డోనార్ పరిటాల నాగరాజు కు ఫోన్ చేసి చెప్పగా కోదాడ బ్లడ్ బ్యాంక్ కు పంపించి రక్తం ఇప్పించడం జరిగింది.. ఈ సందర్భంగా పేషెంట్ తాలకు బంధువులు దగ్గుపాటి బాబురావు, డోనార్ పరిటాల నాగరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# మల్లికార్జున స్వామి ప్రతిష్ఠ , కళ్యాణ మహోత్సవము

**-గౌడ సంఘం ఆధ్వర్యంలో**

ముస్తాబాద్ ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండలం ఆవునూర్, రామలక్ష్మణపల్లె, తుర్కపల్లె గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి ప్రతిష్ట కళ్యాణోత్సవం గౌడ సంఘ ఆధ్వర్యంలో అంగరంగ అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.శుక్రవారం రోజున ఉ?గం. 10-25 ని?లకు రోహిణి నక్షత్రయుక్త సుముహూర్తమున నీ స్వయం భూ మల్లికార్జున స్వామి. విగ్రహాల ఊరేగింపు, గణపతి, పుణ్యహవాచనము, నవగ్రహ, అష్ట దిక్పాలన, మంటపారాధన, కలశ స్థాపన, మంగళ హారతి, మంత్ర పుష్పము, దేవతా విగ్రహాల ప్రతిష్ట, దేవతా మూర్తులకు అభిషేకం, అలంకరణ, షోడశోపచార పూజా. నైవేద్యం, మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వితరణ, ఆశీర్వచనములు,తదనంతరం అన్న సమారాధన. స్నానం, తెప్పోత్సవం, మంగళహారతి, తీర్థప్రసాదం. చివరి నాడు సోమవారము రోజున ఉ? గం? 4-00లకు స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు మంగళహారతులు సమర్పించారు. అనంతరం ఒగ్గు కథలతో కళాకారులు అలరించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదానము



స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘ కుల సభ్యులు, ప్రజాపతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అణు వాణిజ్యం-విదేశీ విక్రేతలకే పరిహార బాధ్యత

అణు ఇంధనం, అణు విపత్తులకు పౌర బాధ్యతల చట్టం 2010 (సి.ఎల్.ఎన్.డి.ఎ-క్లండా)ను సవ రించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. అణు ఇంధన ఉత్పత్తి రంగంలో ప్రైవేటు రంగ ప్రవేశానికి మార్గం సుగమం చేయడమే అణుశక్తి చట్టానికి సవరణ ఉద్దేశం. నిజానికి అసలే అనుచితమైన ఆలోచన అది. ఏమైనా క్లండా చట్టానికి తలపెట్టిన సవరణ మరింత ప్రమాదకరమైనది. ప్రభుత్వ రంగంలోనైనా ప్రైవేటు రంగంలోనైనా అణు ప్రమాదమే సంభవిస్తే బలైన ప్రజలకు చెల్లించాల్సిన నష్టపరిహారం మొత్తాన్ని కోత కోసేందుకు ఉద్దేశించింది ఈ సవరణ.క్లండాను పార్లమెంటు 2010లో ఆమోదించింది. ఇండియా లోకి విదేశీ అణు రియాక్టర్లను దిగుమతి చేసుకోవాలన్నట్టయితే ఆ వాణిజ్యం సరఫరాలు జరగడానికి పౌర అణు పరిహార చట్టం తప్పనిసరి. పౌర అణు ఒప్పందంలో భాగంగా 10 వేల మెగావాట్ల అణు రియాక్టర్లను కొనుగోలు చేయడానికి యుపిఎ ప్రభుత్వం వాగ్దానం చేసింది. అయితే ఆ బిల్లును పార్లమెంటులో చర్చకు స్వీకరించినప్పుడు ఈ చట్టంలో తగిన న్యాయమైన నష్టపరిహారానికి తగిన ఏర్పాటు వుండాలనే గట్టి డిమాండు వచ్చింది. ఏదైనా అణు ప్రమాదమే జరిగితే దానికి బలైన బాధితులు త్వరితంగా తగినంతగా పరిహారం పొందడానికి అప్పుడే వీలుండాలంటే అది తప్పనిసరని కూడా డిమాండు ముందుకొచ్చింది. ఇందుకోసం 17(బి) అనే ఒక కొత్త నిబంధన అదనంగా చేర్చబడింది. ఆ రియాక్టర్ ఆపరేటర్లే గాక దాన్ని సరఫరాదార్లు కూడా పరిహారం చెల్లింపునకు బాధ్యత వహించాలని ఆ నిబంధనలో పొందుపర్చబడింది. 17(బి)ని మార్చడం ద్వారా ఈ చట్టాన్ని నీరుగార్చాలని ప్రభుత్వం ప్రయత్నించింది గానీ ప్రధానంగా వామపక్ష ఎంపీల గట్టి ప్రతిఘటన వల్ల ఆ పని చేయడంలో విఫలమైంది.భోపాల్ విషాదం పాతంఆ సమయంలో ప్రభుత్వంపై ప్రజల ఒత్తిడి పెరగడానికి దారితీసిన ముఖ్యమైన అంశం ఒకటి వుంది. భోపాల్ విష వాయు లీక్ దురంతానికి బలైన వేలాది మంది బాధితులకు యూనియన్ కార్బయిడ్ కంపెనీ నుంచి మరింత పరిహారం ఇప్పించాలంటూ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించడమే ఆ విధంగా ఒత్తిడి పెరగడానికి కారణమైంది. చట్టం ప్రకారం అలాంటి డిమాండుకు ఆస్కారమే లేదని కోర్టు అభిప్రాయపడింది. క్లండా చట్టం ఆమోదించిన తర్వాత కొద్ది నెలల్లోనే జపాన్‌లో ఫుకుషిమా అణు ప్రమాదం సంభవించింది. దాంతో కఠినమైన అణు పరిహార చట్టం అవసరం మరింతగా ముందుకొచ్చింది. 17(బి) వంటి నిర్దిష్టమైన నిబంధనలే లేకపోతే ఏదైనా ప్రమాదం లేదా నష్టం జరిగినప్పుడు విదేశాల్లోని అణు పరికరాల సరఫరాదార్లు భారం వహించేలా చేయడం సాధ్యం కాదని భావించబడింది.నిరాకరణ, ఒత్తిడిక్లండా చట్టం ఆమోదించిన తర్వాత విదేశాలలోని ముఖ్యంగా అమెరికాలోని అణు రియాక్టర్ల ఉత్పత్తిదార్లు వాటిని అమ్మడానికి గానీ ఈ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి గానీ తిరస్కరించారు. సరఫరాదారులే పరిహార బాధ్యత స్వీకరించాలన్న నిబంధన అంతర్జాతీయ సూత్రాలకూ కాంట్రాక్టరు బాధ్యతలకు వ్యతిరేకమని వారు వాదించారు. విదేశీ కంపెనీలు తీసుకున్న ఈ వైఖరే భారత దేశంలో విదేశీ అణు రియాక్టర్ల స్థాపన నిర్వహణకు ప్రధాన ఆటంకమైంది.ఈ విధంగా సరఫరాదారు బాధ్యత వహించాలనే అంశాన్ని తోసిరాజనడానికి తర్వాతి సంవత్సరాలలో రకరకాల ప్రయత్నాలు జరిగాయి. 2015లో అమెరికా అధ్యక్షుడు ఒబామా భారత దేశం వచ్చినపుడు మోడీ ప్రభుత్వం క్లండా చట్టాన్ని సవరించాల్సిన అవసరం లేదనే వైఖరికే కట్టుబడింది. కావాలంటే మొత్తంగా ప్రమాద నిర్వహణ బాధ్యతలు చూడటానికి భారత అణు బీమా సమ్మిళిత నిధి ఏర్పాటు చేయవచ్చని సూచించింది. అయితే దీనికి కూడా విదేశీ అణు రియాక్టర్ల సరఫరాదారుల నుంచి సానుకూల స్పందన రాలేదు.ఈ లొంగుబాటు పర్యవసానం?క్లండా చట్టాన్ని సవరించవలసిందిగా అమెరికా ప్రభుత్వం నిరంతరాయంగా చేస్తున్న ఒత్తిడికి చివరకు మోడీ సర్కారు లొంగిపోయింది. అణు రియాక్టర్ల నిర్మాణం, నిర్వహణ చేసేందుకు ప్రైవేటు రంగాన్ని అనుమతించడమంటే అణు ప్రమాదాలకు అవకాశం మరింత పెంచుకోవడమే. ఇప్పటి వరకూ అణు రియాక్టర్లు ప్రభుత్వ రంగంలోనే భారత అణు శక్తి కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. వాటికి భద్రతా ప్రమాణాలు బాగా పాటించిన చరిత్ర వుంది. ఒకసారి గనక అణు ఇంధన ప్లాంట్లు ప్రైవేటు రంగం చేతుల్లోకి వచ్చేస్తే క్లండా చట్టం సవరణ వల్ల ఖరీదైన విదేశీ అణు రియాక్టర్ల సరఫరాకు అవకాశం కలిగిస్తుంది. అప్పుడు ప్రమాదం జరిగితే ఆ బాధ్యత మొత్తం వాటి యజమానులే చూసుకోవలసి వుంటుంది. అంతిమంగా దాని భారం, బాధ్యత భారత ప్రభుత్వంపైనే పడుతుంది. విదేశీ సరఫరాదార్లు ఎలాంటి బాధ్యత లేకుండా తప్పించుకోగలుగుతారు.క్లండా బిల్లును పార్లమెంటు చర్చించినప్పుడు ప్రమాదం బాధ్యత సరఫరాదారులపై వుండాలన్న నిబంధనను బిజెపి బలపర్చింది. కానీ ఇప్పుడు ఆ పార్టీ ప్రభుత్వం ఆ వాగ్దానం నుంచి తప్పుకుంటున్నది. ఆ విధంగా చేయడం వల్ల భారతీయుల ప్రాణాలు పోయినా పట్టించుకోవలసిన అవసరం లేదనే సంకేతం పంపిస్తున్నది.

# రైస్ మిల్లర్స్ హమాలీలకు అదనంగా 30 శాతం బోనస్ ఇవ్వాలి

**-సంఘం గౌరవ అధ్యక్షులు మేకల నాగేశ్వరరావు**

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 10 హుజూర్నగర్ హమాలి కార్మిక సంఘం రైస్ మిల్ యాజమాన్యం కు 10 డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు మేకల నాగేశ్వరావు ఆధ్వర్యంలోఇవ్వనైనది. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇప్పుడున్న ధరలపై అదనంగా 30శాతం ఇవ్వాలని, బోనస్, పిఎఫ్, గ్రాట్యుటీ, లాంటి సౌకర్యాలు కల్పించాలని లారీ దిగుమతి మామూలు ట్రాక్టర్ దిగుమతి మామూలు బోరాల దిగుమతి వలస కార్మికులకు కనీస వసతి సౌకర్యాలు కల్పించాలని పూణేల్లో పాండురంగ హడావు నాయకత్వంలో హమాలీలంతా సంఘటితమై పోరాడి అనేక హక్కులు సాధించుకున్నారని, బస్తాలు మోసి మోసి మోకాళ్ళు, వెన్నెముక అరిగిపోతున్నాయని వారికి ప్రభుత్వమే ఉచితంగా వైద్య సహాయం చేయాలని డిమాండ్ చేసి విజయం సాధించారన్నారు. ఇంకా విద్య, సహకార బ్యాంకు తదితర సౌకర్యాలతో పాటు వీటన్నిటిని చట్టబద్ధం చేస్తూ 1969 లోనే మత్తడిలాని తెచ్చిందని



ఇక్కడ కూడా ఆ రకమైనటువంటి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. హమాలీలకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత విద్య, వైద్యం పారిశ్రామిక వాడలో విశ్రాంతి భవనం నిర్మించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం అధ్యక్షులు పాత్తబోయిన గురవయ్య, రాజు, పటేల్, ప్రభు, చిన్న నాగేశ్వరరావు, ముఖేష్ రైస్ మిల్ యాజమాన్యం నుండి అధ్యక్షులు పోలిశెట్టి నరసింహారావు, మాజీ అధ్యక్షులు అప్పారావు పాల్గొన్నారు.

# నేషనల్ పిరియాడిక్ టేబుల్ డే..

**-గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహణ**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం రోజున రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకురాలు అసిస్టెంట్ ప్రొఫెసర్ వి. వాణి ఆధ్వర్యంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రభాకర్ అధ్యక్షతన నేషనల్ పిరియాడిక్ టేబుల్ డే ను సైన్స్ విభాగ విద్యార్థులతో అద్భుతంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రసాయన శాస్త్ర విభాగంలోని మూలకాల ఆవర్తన పట్టిక ఒక గుండెకాయ లాంటిదని, ఈ ఆవర్తన పట్టిక లోని మూలకాలు సృష్టిలో ఉన్న ప్రతి వస్తువులను ఆవర్తనమై ఉండి మానవ జీవన శైలి, మరియు వైద్య చికిత్స విధానంలోనూ ఈ మూలకాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకురాలు వి. వాణి,మేడం మాట్లాడుతూ ఈ ఆవర్తన పట్టిక ఎలా ఏర్పడిందో తెలుపుతూ దాని యొక్క ఆవశ్యకతను సవివరంగా తెలిపారు ఆవర్తన పట్టిక లోని మూలకాల అణు నిర్మాణాలను మరియు పిపిటి ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థిని విద్యార్థులు



మూలకాల ఆవర్తన పట్టికను వివరించారు. ఈ కార్యక్రమానికి జంతు శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్. కేవీ.బిక్షమయ్య, వృక్ష శాస్త్ర అధ్యాపకులు సుచరణ్. ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వై. ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ పి ఓ పాక ధర్మపురి, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్, స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎన్.ఆదివిష్ణు, మనోహర్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్,మహేష్, శ్రీనివాస్, భార్గవి, దీపిక, శైలజ తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల కొనుగోలు శక్తి పెరగని బడ్జెట్ ఎవరికోసం?

కేంద్ర బడ్జెట్ ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తుందా? ఉద్యోగులకు ఇచ్చిన పన్ను రాయితీ సర్వరోగ నివారిణి అవుతుందా? దేశం ఎదుర్కొంటున్న సమస్యలేమిటి? ఆర్థిక సర్వే రిపోర్టు ఏం చెప్తున్నది? ఇదే ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. గత ఆర్థిక సంవత్సరం భారతదేశ స్థూల జాతీయోత్పత్తి అంచనాల కన్నా తగ్గింది. ఇందుకు కారణాలను ఆర్థిక సర్వే లోతుగా విశ్లేషణ చేసింది. దేశంలో సరుకుల అమ్మకాలు తగ్గిపోయాయని, తగిన వేతనాలతో కూడిన ఉపాధి అవకాశాలు పడిపోయాయని, ద్రవ్యోల్బణం సమస్యగా మారిందని తేల్చింది. నెలసరి వేతన జీవులకు, స్వయం ఉపాధి కార్మికులకు గత ఐదేళ్లలో నిజ వేతనాలు దిగజారిపోయాయి. 22 కోట్ల ప్రజల దినసరి ఆదాయం కేవలం రూ.300. మోడీ ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం క్షేత్ర స్థాయి దినసరి కనీస వేతనం రూ.78 ఇస్తే చాలు. అంటే నెలకు రూ.4628 తో కుటుంబం బతకాలి! ఉపాధి హామీ చట్టం ప్రకారం కల్పించవలసిన వంద రోజుల పని దినాలు కూడా 2019 తర్వాత సగటున 45కు తగ్గాయి. వీటన్నింటి ఫలితంగానే దేశ ప్రజలు సరుకుల కొనుగోలుపై పెట్టే ఖర్చుగానీ, పొదుపుగానీ తగ్గిపోయాయి. ఈ పరిస్థితి మారాలంటే, కేంద్ర ప్రభుత్వం చెప్తున్న వికసిత భారత్‌ను సాధించాలంటే రానున్న పది నుంచి ఇరవై సంవత్సరాల పాటు స్థూల జాతీయోత్పత్తి ఎనిమిది శాతానికి తగ్గవద్దని ఆర్థిక సర్వే రిపోర్టు చెప్పింది. కానీ రానున్న ఆర్థిక సంవత్సరంలో స్థూల జాతీయోత్పత్తి 6.3 నుంచి 6.8 శాతం మధ్య మాత్రమే ఉండే అవకాశం ఉందని కూడా ఇదే రిపోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఇవన్నీ ప్రతిపక్షాల కుట్రలు కాదు. విదేశీ కుట్రలు అంతకంటే కాదు. దేశద్రోహుల ఆరోపణలు కూడా కాదు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితం. చెప్పింది భారతదేశ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్. ఈ రిపోర్టును పార్లమెంటు ముందుంచింది. సాక్షాత్తూ దేశ ఆర్థిక శాఖా మంత్రి. బడ్జెట్ ప్రతిపాదనలు ఈ సమస్యల జోలికే పోలేదు. పైగా ఇప్పటిదాకా అమలు జరుపుతున్న సరళీకృత ఆర్థిక విధానాలనే మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ప్రతిపాదించారు. ఇప్పటికే కార్మిక చట్టాలు రద్దు చేశారు. వాటి స్థానంలో కోరలు లేని లేబర్ కోడ్స్ తెచ్చిపెట్టారు. రద్దయిన చట్టాల్లో వలస కార్మికుల భద్రతా చట్టం కూడా ఒకటి. ఇప్పుడు పరిశ్రమల్లోగానీ, అసంఘటిత రంగంలో గానీ దాదాపు సగం మంది వలస కార్మికులే. యూనియన్ల ఏర్పాటు కూడా కష్టంగా మారింది. ఫలితంగా సమిష్టి బేరసారాల శక్తి కూడా తగ్గింది. వ్యవసాయ కూలీలు, పేద రైతులు, కౌలు రైతుల ఊసెత్తడానికి కూడా పాలకులు సిద్ధంగా లేరు. రైతు పండించిన పంటకు మద్దతు ధర చట్టబద్ధం చేసేందుకు మోడీ ప్రభుత్వం నిరాకరిస్తున్నది. వీటన్నింటి ఫలితంగానే ప్రజల ఆదాయాలు పడిపోయాయి. ప్రజల అవసరాలు కూడా పెరిగాయి. మోటార్ సైకిల్, సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్ సౌకర్యం నిత్య జీవితావసరాలుగా మారాయి. విద్యుత్తు వినియోగం పెరిగింది. మారుమూల గ్రామాల్లో కూడా మంచినీరు కొనుక్కోవలసి వస్తున్నది. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల ప్రజల మీద తీవ్ర ప్రభావం చూపుతున్నది. అంతిమంగా చదువు, వైద్యం కూడా ఖర్చుతో కూడినవిగా మారాయి. ఇంటి కిరాయిలూ పెరిగాయి.జనం సమస్యలతో సతమతమవుతుంటే మోడీ ప్రభుత్వం మాత్రం బడా బాబుల పంచన చేరింది. సబ్సిడీలకు 'ఉచితాలు' అని పేరు పెట్టింది. వీటిని ప్రోత్సహించకూడదని సుప్రీంకోర్టుకు తన అభిప్రాయంగా తెలియజేసింది. బడా పెట్టుబడిదారులకు, ఫామ్‌హౌజ్‌ల యజమానులకు మాత్రం ఖజానాను దోచిపెట్టింది. 'రాయితీలు' అని ముద్దుపేరు పెట్టింది. రైతుల రుణ మాఫీకి అంగీకరించని మోడీ ప్రభుత్వం, గత పదేళ్లలో బడా బాబులు బ్యాంకులకు అప్పులు చెల్లించకుండా బకాయి పెట్టిన రూ.14.46 లక్షల కోట్లు మాఫీ చేసింది. ఎగవేతదారులకు అండగా నిలిచింది. కార్పొరేట్ సంస్థలు చెల్లించవలసిన పన్ను పదిశాతం తగ్గించింది. బడా బాబులకు పండగే కదా. ఏడాది కాలంలో దేశంలో శత కోటీశ్వరుల సంఖ్య 109 నుంచి 200కు పెరిగిందని ఫోర్బ్స్ నివేదిక బట్టబయలు చేసింది. కార్పొరేట్ సంస్థల లాభాలు 22.3 శాతం పెరిగాయని ఎకనమిక్ సర్వే రిపోర్టు తేల్చింది. అంతేనా, గత పదిహేనేళ్లలో వీరి ఆదాయం అనూహ్యంగా పెరిగిందని చెప్పింది. దేశ జనాభాలో ఒక్క శాతంగా ఉన్న ధనికుల చేతుల్లో 40.1 శాతం దేశ సంపద పోగైందని ప్రపంచ అసమానతల రిపోర్టు తేల్చింది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే ఎకనామిక్ సర్వే రిపోర్టు, ప్రజల కొనుగోలు శక్తి మీద దృష్టి సారించింది. అంటే బడ్జెట్‌లో ప్రజల ఆదాయాలు పెంచే విధంగా ప్రతిపాదనలు వుండాలి. ప్రభుత్వం చేసే ఖర్చు పెరగాలి. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆర్థిక సర్వే చెప్పింది. తయారీరంగం అభివృద్ధి గురించి హెచ్చరించింది. ఆహార సరుకుల ద్రవ్యోల్బణం పెరిగిన నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు పెంచాలన్నది. పెద్దఎత్తున నిల్వ చేయాలన్నది. కొరత సమయంలో ఆహార నిల్వలను మార్కెట్ లోకి విడుదల చేయడం ద్వారా దిగుమతులను అరికట్టాలని చెప్పింది. తగిన నెలసరి ఆదాయం ఉన్న ఉద్యోగాలు కనీసం ఏడాదికి 78.5 లక్షలు కల్పించాలన్నది. కార్మిక చట్టాల రద్దుతో 8 గంటల పనిదినం స్థానంలో ఇప్పటికే పన్నెండు గంటల పనిదినం అమలులోకి వచ్చింది. దీనివల్ల కార్మికులు, వారి కుటుంబాల ఆరోగ్యాలు దెబ్బ తింటాయని, స్థూల జాతీయోత్పత్తి మీద దాని ప్రభావం ఉంటుందని ఆర్థిక సర్వే రిపోర్టు హెచ్చరించింది. పారిశ్రామికవేత్తల సంఘాలకు మాత్రం ఇది రుచించడం లేదు. ఆర్థిక సర్వే రిపోర్టు చైనా గురించి కూడా ప్రస్తావించింది.గత పదేళ్లలో చైనా ప్రజల ఆదాయాలు పెరగడం వల్ల అంతర్గతంగా సరుకుల వినిమయం బాగా పెరిగింది. తయారీరంగం బాగా అభివృద్ధి చెందింది. ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ఉత్పత్తి కూడా శరవేగంగా పెరిగింది. మరోవైపు భారతదేశం మాత్రం ఈ కాలంలో ఇటు అభివృద్ధి చెందుతున్న దేశాలతో గానీ, అభివృద్ధి చెందిన దేశాలతోగానీ పోటీ పడగల స్థితిలో లేదని గుర్తు చేసింది. రానున్న కాలం కూడా అంత ఆశాజనకంగా ఏమీ లేదని పెదవి విరిచింది. ట్రంప్ ప్రభుత్వ టారిఫ్ విధానాలు భారతదేశం ఆశల మీద నీళ్లు చల్లుతున్నాయని ఆర్థిక సర్వే హెచ్చరించింది. అంతర్జాతీయ మార్కెట్ ఒడిదుడుకులు కూడా మనకు ఆటంకమేనన్నది. దేశంలో పారిశ్రామిక సరుకుల ధరలు కూడా సమస్యగా మారవచ్చునన్నది.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



గరిడేపల్లి,ఫిబ్రవరి 10,(తెలంగాణ పత్రిక):మండల కేంద్రమైన గరిడేపల్లిలో శ్రీ భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి శాంతి కళ్యాణం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీ వెంకటేశ్వర స్వామి 21 వ వార్షికోత్సవ సందర్భంగా తెల్లవారుజాము నుండి సుప్రభాతం పంచామృతాభిషేకం,నూతన పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవం, సహస్రనామార్చన శ్రీ భూదేవి సమేత వెం కటేశ్వర స్వామి శాంతి కల్యాణాన్ని ప్రధాన అర్చకులు శ్రీ సుదర్శనం శ్రీనివాసచార్యులు,బదరీ శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.మేళ తాళాలతో స్వామివారికి అమ్మవారికి జరిగిన ఎదుర్కొల్ల ఉత్సవంలో గ్రామంలోని పెద్దలు మహిళలు యువకులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ సుజాత దంపతులు కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మందికి రూ.12,500 జరిమానా..!

### గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 10, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మందికి రూ.12,500 జరిమానా విధించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి తెలిపారు. సోమవారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 25 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 25 మందికి రూ. 12,500 జరిమాన విధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## వెంకటరావుపేట జాతర ను విజయవంతం చేయండి



మల్లాపూర్ ఫిబ్రవరి 2 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వెంకటరావుపేట గ్రామంలోతేదీ 11-02-2025 మంగళవారం రోజున ప్రతిష్ఠామూర్తుల శోభయాత్ర, సాయంత్రం స్వస్తి పుణ్య వాహనం 12.2.2025 మాఘ పౌర్ణమి బుధవారము స్వామివారి కల్యాణము మరియు ఉదయం 10 గంటలకు అన్నదాన ప్రసాదన్న వితరణ ఉంటాయని దేవాలయ కమిటీ చైర్మన్ తోట తిరుపతి మరియు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆరే పెద్దిరెడ్డి కోశాధికారి మ్యాడరపు మహేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వీరి వెంట గ్రామ ఆలయ కమిటీ సభ్యులు,మహిళా మండలి సభ్యులు, మరియు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన -జిల్లా వైద్యాధికారి శ్రీరామ్

నార్సింగి ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ నవీన్ తో పాటు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం పేద ప్రజలకు అందిస్తూ ఆసుపత్రి కి వచ్చే రోగులకు ప్రేమతో ఉత్తమంగా సేవలు అందించాలని రోగులకు మెరుగైన చికిత్స అందిస్తు వైద్య సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండి పనిచేయాలని ఆయన సూచించారు.అనంతరం ఆస్పత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు.మందుల నిల్వలు స్టార్ట్ కు పెట్టుకోవాలని టీబి నిర్మూలనకు సూచనల మేరకు సిబ్బంది ప్రత్యేక కృషి చొరవ చూపాలని అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.కార్యక్రమంలో మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రేఖ, రవికుమార్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# వెదురు సాగు చేసే రైతుల ఇంట సిరుల పంట

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : వెదురు సాగు చేయడం వల్ల రైతుల ఇంట సిరుల పంట పండినట్టేనని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఐ డి ఓ సి కార్యాలయం మినీ సమావేశ మందిరంలో ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చంద్రుగొండ, ములకలపల్లి గుండాల మండలాల ఏపిఎం లు, ఏపీవోలు, సీసీలు, ఎఫ్ పి సీలు, వివో ఏసీలు మరియు అటవీ శాఖ సిబ్బంది కి వెదురు పెంపకం పై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 6 లక్షల 18 వేల వెదురు సాగు లక్ష్యం ని కచ్చితంగా చేరుకోవాలని అందుకుగాను ఇండస్ట్రీస్ క్రాఫ్ట్ ఫౌండేషన్ వారు మన జిల్లాలో వెదురు సాగు చేయడానికి సులభమైన పద్ధతులు, వివిధ రకాల వెదురు సాగు, వెదురు సాగు వల్ల ఉపయోగాలు, వెదురు ఉత్పత్తులు తదితర వాటి మీద రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మన జిల్లాలో చంద్రుగొండ, ములకలపల్లి మరియు గుండాల మండలాలలోని భూములు వెదురు సాగుకు ఎంతో అనుకూలమని, అదేవిధంగా సాగుకు అవసరమైన నీటి వసతులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఎవరైతే ఐదు ఎకరాల వ్యవసాయం చేస్తూ బోరు సౌకర్యం వున్నటువంటి రైతులు ఒక ఎకరం వెదురు సాగు చేపట్టే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పెద్ద రైతులు వారికున్న భూముల్లో ఒక ఎకరం చిన్న రైతులు అర ఎకరం లోనైనా వెదురు సాగు చేపట్టాలని దాని ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి చెందుతారు అన్నారు. మునగ మరియు వెదురు సాగు అన్ని సమస్యలకు పరిష్కారమని కలెక్టర్ అన్నారు. మునగ సాగు ద్వారా స్వల్ప కాలంలోనే ఆదాయం సమకూరుతుందని, వెదురు సాగు ద్వారా ఎఫ్ డి లా ఒక్కసారి పెట్టుబడితో నిరంతర ఆదాయం చేకూరుతుందన్నారు. వెదురు ను ఉపయోగించి కేవలం ఫ్లోరింగ్ మరియు ప్యానలింగ్ మాత్రమే కాకుండా ఇప్పుడు థర్మల్ విద్యుత్ కేంద్రాలలో బొగ్గు వినియోగంతో ఎక్కువ వాయు కాలుష్యం ఏర్పడుతుందని, దానికి బదులు వెదురు గుళికలు వినియోగించడం జరుగుతుంది అన్నారు. తద్వారా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు భారీగా వెదురు గుళికలు అవసరం పడుతున్నాయని, ఈ అవసరమే వెదురు సాగును లాభాల బాటలో నడిపించనుంది అని తెలిపారు. అంతేకాకుండా నంద్యాలలో పెద్ద సిమెంట్ ఫ్యాక్టరీ వారు వెదురు కొనుటకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.మన జిల్లాలో జామాయిల్ సాగుకు సమానంగా వెదురు సాగు చేపట్టాలని, ఆ దిశగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ఆదివాసీల అభివృద్ధికి వెదురు సాగు ఒక్కటే మార్గమని వెదురు సాగు ద్వారా ఆదివాసీల సాంప్రదాయ వస్తువుల తయారీ చేపట్టవచ్చుని, అదేవిధంగా పోడు వ్యవసాయంలో వెదురు సాగు చేపట్టేలా అటవీశాఖ అధికారులు ఆదివాసీలను ప్రోత్సహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ రమ్య, డాక్టర్ శ్రీకాంత్, ఆపరేషన్ మేనేజర్లు అమృత, అక్షయ్, టెక్నికల్ మేనేజర్ కుసుమకుమారి, మూడు మండలాల అవి శాఖ అధికారులు, ఏ పీ ఎం లు, ఏపీవోలు, సీసీలు, ఎఫ్ పి సి లు, వివో ఏసీలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

# - దాదాపు నాలుగు లక్షల ఆస్తి నష్టం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, బొల్లెపల్లి గ్రామంలోని ధర్మ నాయక్ తండాలో, భానోత్ బద్రు ఇల్లు, కరెంటు సర్క్యూట్ షాక్ తో దగ్ధమైనది. ఆ ఇంటిలో కొత్త ఇల్లు నిర్మాణానికి అవసరమైన, కిటికీలు, దర్వాజలు, ఎలక్ట్రిక్ సమానులు, ఇంటికి సంబంధించిన సామాగ్రితో పాటుగా, లక్ష రూపాయల నగదు కూడా దగ్ధమైనవి. దాదాపుగా నాలుగు లక్షల రూపాయల వరకు, అపారమైన ఆస్తి నష్టం జరిగింది. అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేసి, ఫైర్ ఇంజన్ వాహనం వచ్చేసరికే పూర్తిగా దగ్ధమైనట్టు స్థానిక తండావాసులు తెలిపారు. స్థానిక తహసిల్దారు సంగు శ్వేతాకు ధర్మతాండవాసులు చరవాణిలో సమాచారం ఇవ్వాలనే తాపత్రయంతో పలుమార్లు ఫోన్ చేసిన, స్పందించలేదని స్థానికులు తెలిపారు. ఆ సమాచారం తెలుసుకున్న తహసిల్దార్ కార్యాలయం రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎండి. షబానాభాను ధర్మ తండకు విచ్చేసి, ఇల్లు దగ్ధానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ జరిగిన విషయానికి స్పందించి, వారికి జరిగిన ఆస్తి నష్టాన్ని, పైఅధికారుల దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. అంతలోనే స్థానిక గూడూరు పోలీస్ స్టేషన్, పోలీసు అధికారులు వచ్చి, జై దుర్ఘటనకు గల కారణాలను, ఆస్తి నష్టం వివరాలను అడిగి తెలుసుకొని, పొందుపరుచుకొని వెళా. రెక్కాడితేగాని డొక్కనిండని నిరుపేద గిరిజన కుటుంబం, కొన్నేళ్ల క్రితం బ్రతుకుతెరువు కోసం హైదరాబాదు వలస వెళ్లి జీవనం సాగిస్తున్నారని, తమకున్నంతలో ఒక చిన్నపాటి గృహాన్ని నిర్మించుకోవలేననే సంకల్పం తోటి, ఇంటి నిర్మాణానికి సంబంధించిన సామాగ్రిని తయారు చేయించుకున్న నేపథ్యంలో, ఇలాంటి దురదృష్ట సంఘటనతో, రోడ్డున పడ్డ, ఈ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, వారికి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని, బొల్లెపల్లి గ్రామ, ధర్మ తండావాసులు అందరూ కోరుతున్నారు.

## ఐసిడిఎస్ వెంకటాపురం ప్రాజెక్ట్ పరిధిలో

# అక్రమ బిల్లులపై విచారణ జరపాలి!

### ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్.

వెంకటాపురం( తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి.10 వెంకటాపురం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం నందు ప్రాజెక్ట్ పరిధిలో అక్రమ బిల్లులపై విచారణ జరిపించాలని సోమవారం ములుగు జిల్లా పర్యవేక్షణ అధికారి కి మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ పర్శిక సతీష్ మాట్లాడుతూ వెంకటాపురం అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి సిబ్బంది సమయపాలన పాటించాలని, మరియు చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని,0-6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల ఉన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు మరియు పాలిచ్చే తల్లులకు ఐసిడిఎస్ పథకం కింద నాణ్యమైన పోషకాహారం మెనూ ప్రకారం అందించాలని కోరారు.ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో కొన్ని అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడి టీచర్లు సిబ్బంది, సకాలంలో సమయపాలన పాటించడం లేదని సూపర్వైజర్స్,డి డబ్ల్యు ఓ,2023సం, నుండి 2024 సం,వరకు ఐసిడిఎస్ వెంకటాపురం ప్రాజెక్ట్ పరిధిలో అక్రమ బిల్లులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, నాగరాజు, సురిటీ నవదీప్, బొగ్గుల రాజ్ కుమార్, సోర్లం మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# వైశ్యులు సేవల్లో ముందుంటారు..!

## - ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త

## - ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ఫ్రీజర్ అందజేత



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 10, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నియోజకవర్గం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సోమవారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు గోలి వెంకటేశం, కీర్తిశేషులు తోట భూమలింగం, కీర్తిశేషులు ఆదిమూలం రాములు జ్ఞాపకార్థం, ఫ్రీజర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని వైశ్యులు వ్యాపార రంగంతో పాటు సేవారంగంలో ముందు ఉంటారని, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో గజ్వేల్ వైశ్య నాయకులు తోట బిక్షపతి, గోలి సంతోష్, ఆదిమూలం నారాయణ సౌజన్యంతో ఫ్రీజర్ అందజేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు సేవ నిరతిని కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరి సత్యనారాయణ, కొడిప్యాక నారాయణ, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నేతి శ్రీనివాస్, యువజన అధ్యక్షులు ఎన్సీ సంతోష్, కైలాస ప్రభాకర్, అత్తెల్లి కిషన్, ఉత్తనూరి సంపత్, దొంతుల సత్యనారాయణ, బ్రాహ్మణపల్లి బిక్షపతి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో విజయవంతంగా ముగిసిన ఏబీవీపీ క్రీడోత్సవ్ ఆటలపోటీలు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 10, (తెలంగాణ పత్రిక):అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గజ్వేల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేలో భారత్ క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమం స్థానిక బీఎంఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా సామాజిక సమరసతా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆకుల నరేష్ బాబు, ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య పాల్గొని ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నవయువ విద్యార్థులే మన దేశ భవిష్యత్తు, కానీ నేటి యువత మానసిక ఒత్తిడిలకు గురై మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవాలంటే విద్యార్థులంతా మొబైల్ ఫోన్లను విడిచి క్రీడల్లో పాల్గొనాలనే ఉద్దేశంతో ఏబీవీపీ ఖేలో భారత్ క్రీడోత్సవ్ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడల్లో పాల్గొని దేశ భవిష్యత్తుకై ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవులపల్లి మహేందర్, మహిళా కన్వీనర్ లలితఅఖిల, ఖేల్ కన్వీనర్ కళ్యాణ్, చందు, గురు మహేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫైరింగ్ రేంజ్ కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన ఏ ఆర్ డిఎస్పి రంగనాథ్



నార్సింగి ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల పరిధిలోని మల్లన్న గుట్ట వద్ద 5 ఎకరాల భూమిని జిల్లా పోలీసులు ఫైరింగ్ రేంజ్ కోసం గతంలో కేటాయించారు.అట్టి భూమిని సోమవారం రోజున ఏ ఆర్ డి.ఎస్.పి రంగనాథ్,స్థానిక ఎస్సై అహ్మద్ మోహినుద్దీన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ సర్వేయర్ శ్రీకాంత్ తోపాటు కేటాయించిన స్థలాన్ని పరిశీలించి హద్దులను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా పోలీసులకు ఫైరింగ్ అభ్యాసం కోసం సిద్దిపేటకు వెళ్ళవలసి వచ్చేదని కానీ ఇప్పుడు జిల్లాలోని స్థలం కేటాయించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. అనంతరం పై అధికారుల ఆదేశాల మేరకు మల్లన్న గుట్ట వద్ద త్వరలోనే జిల్లా పోలీసుల కోసం ఫైరింగ్ అభ్యాసం మొదలు పెడతామని అన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీ కొట్టిన కారు



నార్సింగి ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల పరిధిలోని జాతీయ రహదారి 44 సరోజినీ నగర్ వద్ద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టగా ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం జప్తి శివునూరు గ్రామానికి చెందిన బోయిన బాల మల్లయ్య (60) తండ్రి వెంకయ్య ఆదివారం నందగోకుల్ గ్రామంలో శుభ కార్యక్రమానికి హాజరయ్యి సాయంత్రం తిరుగు ప్రయాణం అయ్యాడు.మార్గ మధ్యంలో నార్సింగి మండల శివారులోని సరోజినీ నగర్ వద్ద జాతీయ రహదారి చేరుకోగా నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న కారు ను కూకట్పల్లి హైదరాబాద్ కు చెందిన కారు డ్రైవర్ ఉప్పు ప్రవీణ్ కుమార్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ బలమల్లయ్య ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీ కొట్టాడు. దీంతో బాలమల్లయ్య రోడ్డు పై పడి తలకు తీవ్ర గాయం తో పాటు ఎడమ కాలు విరిగింది. క్షతగాత్రుని కి చికిత్స నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ఎంపీ వంశీకృష్ణ జన్మదిన వేడుకలు

మందమర్రి టౌన్ ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక)పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని సోమవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మందమర్రిలో నీ గర్ల్స్ హైస్కూల్లో టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్, నోట్ బుక్స్, పెన్సు లను మందమర్రి మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాయ తిరుపతి అందజేశారు. అలాగే యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న యువ కెరటం గడ్డం వంశీకృష్ణ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంపీకి ఆయన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఇసుక క్వారీలు పట్టాల పేరుతో భారీ అక్రమాలకు దారి

## జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి. 10:ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఇసుక క్వారీలు నిర్వహణ జరుగుతుందని పూనెం సాయి ఆరోపించారు.వెంకటాపురం మండల కేంద్రంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ సమావేశంలో ములుగు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అధ్యక్షతన వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన,ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని నూగూరు వెంకటాపురం మండలంలో వివిధ ఆదివాసి గ్రామాల్లో ఇసుక క్వారీలు ఫైలు చేస్తూ (డిఎల్ఎస్సి) నిర్వహించకుండా ఇసుక ర్యాంపుల కార్య నిర్వహణలు జరుపుతున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు సైతం ఏజెన్సీ ప్రాంత చట్టాలను పాతర వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గిరిజన ఇసుక సొసైటీల పేరుతో గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని, పట్టా భూముల క్వారీలకు ఎటువంటి సర్వేలు నిర్వహించకుండా అనుమతులు ఇస్తున్నారని ఇది రాజ్యాంగాన్ని కూని చేయటమేనని అన్నారు. జిల్లా అధికారులు కూడా గిరిజన ఇసుక సొసైటీ డి,ఎల్,ఎస్,సి నిర్వహించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఇది కేవలం గిరిజన అభివృద్ధినీ అడ్డుకోవడానికి తావిస్తుందని వాపోయారు. ఇకనైనా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు నిద్ర మత్తు వదిలి వెంటనే (డిఎల్ఎస్సి) నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఏటూర్ నాగారం (ఐటిడిఏ) వ్యాప్తంగా పట్టా భూముల పేర్లతో అక్రమంగా ఇసుక క్వారీలకు అనుమతులు ఇస్తున్నారని,ఇప్పటివరకు పట్టా భూముల్లో ఇసుకను మేటలను తొగించి ఎంత భూమి సాగు చేశారని ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడిగారు.పట్టా భూములకు ఇసుక మేటలు తొలగిపులకు అనుమతులు ఇవ్వాలంటే,మరల వ్యవసాయ అభివృద్ధికి అనుకూలంగా ఉంటేనే వాటికే అనుమతులు ఇవ్వాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు అందవలసిన ఫలాలు గిరిజనేతరుల చేతులకు వెళ్తున్నాయని,ఇసుక ర్యాంపులో బినామీ వ్యవస్థను నిర్మూలించే విధంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ యువత నరేష్,చంటి, రవి తదితరులు ఉన్నారు.

# నేషనల్ హైవే పనులు వేగంగా పూర్తి చేయాలి

## - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక) :నేషనల్ హైవే రోడ్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి నేషనల్ హైవే అధికారులు మరియు కాంట్రాక్టర్ ని ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కాన్ఫరెన్ హాల్ లో నేషనల్ హైవే ఇంజనీర్ మరియు కాంట్రాక్టర్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ ఎల్క తుర్తి నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా సిద్దిపేట నుండి జిల్లా పరిధి చివరి ప్రాంతం వరకు నేషనల్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చెయ్యాలని తెలిపారు. ముఖ్యంగా హుస్నాబాద్ టౌన్ లో వాటర్ పైప్ లైన్, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేసి జంక్షన్ డెవలప్ మెంట్ పనులు మొదలు పెట్టాలని తెలిపారు. మున్సిపల్ శాఖ అధికారులు కాంట్రాక్టర్ లకు ప్రోత్సాహం అందించాలని తెలిపారు. అలాగే పందిల్ల దగ్గర బ్రిడ్జి పనులు నిర్మాణంలో వేగం పెంచాలని బ్రిడ్జి నిర్మాణం పూర్తనా పనులలో స్ట్రెంచ్ వర్క్ ఒక వారం లో పూర్తి చెయ్యాలి. పందిల్లా-కుచన్ పల్లి వద్ద టోల్ గేట్ నిర్మాణానికి రెవెన్యూ అధికారుల సహకారంలో భూసేకరణ పనులు పూర్తి చెయ్యాలని, గ్రావెల్ ఫిల్లింగ్ కొరకు ఇతరాత్ర శాఖల నుండి అన్ని అనుమతులు తీసుకోవాలని తెలిపారు. రోడ్ వెంబడి దేవాలయాల వలన కొంత పనులు ఆగడం వలన వాటి గూర్చి స్థానిక ప్రజ లతో సానుకూలంగా చర్చించి ప్రోసిజర్ ప్రకారం షిఫ్ట్ చెయ్యాలని తెలిపారు. అందరు అధికారుల సమన్వయము తో నేషనల్ హైవే పనులు పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా లో హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, నేషనల్ హైవే ఏఈ లు అనురాగ్, శ్రీనివాస రావు, కాంట్రాక్టర్ నేమి చందు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులు అన్ని రంగాల్లో రాణించాలి

## - మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ జక్కుల బాబు..

## - మత్స్య పారిశ్రామిక సహకార సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ...



చిగురుమామిడి,ఫిబ్రవరి10 (తెలంగాణ పత్రిక)::ముదిరాజులు రాజకీయ, ఆర్థిక,సామాజిక సేవా రంగాలతోపాటు విద్య రంగాల్లో రాణించాలని జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ జక్కుల బాబు పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో సోమవారం కరీంనగర్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం 2025వ నూతన సంవత్సర క్యాలెండర్ ను జక్కుల బాబు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల సొసైటీ అధ్యక్షులతో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా డైరెక్టర్ జక్కుల బాబు మాట్లాడుతూ మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ముదిరాజ్ కుల బంధువులు అన్ని రంగాల్లో మెరుగైన ప్రతిభ కనబరిచి గొప్పగా రాణించాలని పేర్కొన్నారు.ముదిరాజులు ఐక్యతగా ఉంటూ హక్కులను సాధించుకోవాలని,ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుండి సహకరిద్దామని అన్నారు. అనంతరం డైరెక్టర్ గా ఎన్నికైన జక్కుల బాబును శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఉమెన్ ఫిషరీస్ జిల్లా చైర్మన్ ఎన్నికైన పోలు స్వప్న శ్రీనివాస్ దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు పెసరి రాజేశం,మాజీ సర్పంచులు జక్కుల రవీందర్,సన్నిల్ల వెంకటేష్,మాజీ ఎంపీటీసీ కాశబోయిన నరసయ్య,వివిధ గ్రామాల సంఘాల అధ్యక్షులు జెట్టి తిరుపతి,గందె చిరంజీవి,గందె సంతోష్,గూళ్ళ బాలయ్య,గట్టు శ్రీనివాస్,ఏంగ్రా నారాయణ, పొగాకుల రమేష్, బరిగెల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలని డిమాండ్ చేస్తూ

## స్వగ్రామామైన నల్లబెల్లిలో రైతుల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



నల్లబెల్లి ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక) బోనస్ హామీ బోగస్ అని తేలిపోయింది.రుణమాఫీ కాక రైతు బ్రతుకు రణంగా మారింది.కాంగ్రెస్ పాలనలో రైతన్నది భరోసా లేని బ్రతుకైంది.వ్యవసాయ కూలీలను బానిసలుగా చూస్తున్న కాంగ్రెస్ సర్కార్.బీఆర్ఎస్ ఆద్వర్యంలో ఏక కాలంలో 179 గ్రామ పంచాయితీల్లో రైతన్న నిరసనగళం.కర్షకులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కారుపై తమ గళం విప్పి గర్జించిన రైతులు,రైతు కూలీలు.రుణమాఫీ,రైతుభరోసా,బోనస్,రైతుకూలి సాయం పేరుతో రైతన్నకు డోకా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.రోడ్లపైకి వచ్చి రేవంత్ సర్కారుపై మెరుపు నిరసన తెలిపిన రైతులు.నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యక్షంగా నిరసనలో పాల్గొన్న 20 వేల మంది రైతులు.సర్కారు అసమర్థతను నిలదీసేందుకు కదంతొక్కిన 179 పల్లెలు.హామీలు అమలు చేయ్.లేదంటే దిగిపో అంటూ గర్జించిన రైతులు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# పశువైద్య శిబిరాలకు విశేష స్పందన

## -వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వెల్లడి





వనపర్తి ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాలలో ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తూ రైతులకు చేతోడు వాదోడుగా మార్కెట్ కమిటీ పనిచేస్తుంది, ఇప్పటికే అనేక గ్రామాలలో పశువైద్య శిబిరాలను నిర్వహించిన మార్కెట్ కమిటీ తిరిగి దశలవారీగా గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పశువులకు ఉచితంగా మందులు వివిధ రకాల రోగాలకు టీకాలు అందిస్తున్నారు, సోమవారం నియోజక వర్గం లోని ఖిల్లా గణపురం మండలం మామిడి మాడ గ్రామంలో నిర్వహించిన పశు వైద్య శిబిరం ప్రజల నుంచి రైతుల నుంచి అపూర్వ స్పందన లభించింది, వనపర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే మేఘారెడ్డి రైతు కష్టాలు నష్టాలు తెలుసుకున్న వ్యక్తిగా రైతుల సంక్షేమం కోసం ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆయన సలహాలు సూచన మేరకే గ్రామాలలో ఉచిత పశువైద్య శిబిరాలను మార్కెట్ కమిటీ ఏర్పాటు చేస్తుందని ఆయన సందర్భంగా తెలిపారు, ఈ ఉచిత పశువైద్య శిబిరం కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకట్రావు, సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్యాంసుందర్ రెడ్డి, రాము నాయక్, పశువైద్య శాఖ జయింట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సరోజనమ్మ తదితర గ్రామాల రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు, ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం పశుసంపదను కాపాడుకోవడానికి గ్రామీణ ప్రాంతాలలో పశు సంరక్షణ పశుపోషణ, పశుసంతతి వంటి అనేక విషయాలను రైతులను చైతన్యం చేస్తూ కనుమరుగైన పశు సంపాదనను కాపాడుకోవడమే లక్ష్యంగా మార్కెట్ కమిటీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామంలోని రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత పశువైద్య శిబిరాలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# హెల్త్ మినిస్టర్ అదేశాలతో సిద్దార్థ్ హస్పీటల్ కు చేరుకున్న అధికారులు..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,ఫిబ్రవరి 10,(తెలంగాణ పత్రిక):హైదరాబాద్ మియాపూర్ సిద్ధార్థ్ ఆసుపత్రిలో శవానికి మూడురోజుల చికిత్స ఘటన సంచలనం రేపిన విషయం విధితమే అయితే శవానికి ట్రీట్మెంట్ చెయ్యడం పై విచారణకు ఆదేశించిన తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలతో సోమవారం నాడు ఆరోగ్యా శాఖ అధీకారులు మియాపూర్ లోని సిద్ధార్ధ అసుపత్రికి చేరుకొని తనిఖీలు మొదలు పెట్టారు అయితే సిద్ధార్ధ ఆసుపత్రి యాజమాన్యం సెక్యూరిటీ.మీడియా ను లోపలికి అనుమతించలేదు కడప జిల్లాకు చెందిన సుహాసిని (26) కండ్లు తిరిగి పడిపోవడం తో నెలరోజుల క్రితం ఈ యొక్క ఆసుపత్రికి తీసుకొచ్చారు అయితే చికిత్స పేరుతో 13 లక్షలవరకు వసూలు చేశారని ఇంకా డబ్బులు కావాలని అడగడం తో. డబ్బులు కట్టలేని పరిస్థితిలో లో ఉన్నమనడంతో నిమ్స్ కు తీసుకెళ్లండనీ చెప్పారని మహిళా కుటుంబ సభ్యులు చెప్పారు నిమ్స్ కు తరలించగా మహిళా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ చెప్పారని పేర్కొన్నారు దీంతో శనివారం నాడు సుహాసిని కుటుంబ సభ్యులు సిద్దార్థ ఆసుపత్రి ముందు బైఠాయించి ఆందోళన చేశారు మూడు రోజుల క్రితమే చనిపోయిన తమకు సమాచారం ఇవ్వకుండా చికిత్స పేరుతో డ్రామాలడుతూ ఇబ్బందులకు గురి చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ థియేటర్ సీజ్ చేసిన అధికారులు. సిద్దర్థ్ ఆసుపత్రిలో జరిగిన సంఘటన పై డీఏంహెచ్ఓ వెంకటేశ్వర్లు డీ డీఏంహెచ్ఓ విజయా పూర్ణిమ ఇతర అధికారులతో కలసి ప్రాథమికంగా దర్యాప్తు చేశారు ఆసుపత్రి నుండి చికిత్స కు సంబందించిన పత్రాలు తీసుకోని పేషంట్ ఏ రోజు ఆసుపత్రికీ వచ్చింది ఎలాంటి పరిస్థితిలో అడ్మిట్ అయ్యింది అనే వివరాలను ఏండీ సిద్దార్థ్ ను అడిగి తెలుసుకున్న అధికారులు అనంతరం మీడియా తో మాట్లాడిన రంగారెడ్డి జిల్లా డీఏంహెచ్ఓ వెంకటేశ్వర్లు పేషంట్ మృతికి డాక్టర్ల నిర్లక్షమే కారణం అని నిర్ధారణ అయితే ఆసుపత్రి యాజమాన్యం పై చర్యలు తప్పవని అన్నారు ప్రాథమిక దర్యాప్తు ఆధారంగా చర్యలు తీసుకుంటున్నామని సిధార్థ న్యూరో ఆసుపత్రిలో ప్రస్తుతం 28 మంది పేషంట్లు ఉన్నారని వారు తప్ప కొత్తగా వచ్చే పేషంట్లను చేర్చుకోవద్దని అదేశించారు ముందస్తు చర్యగా థీయేటర్ ను మూసివేస్తున్నామని తెలిపారు ఆపరేషన్ థీయేటర్ ను నిబంధనల ప్రకారం లక్కతో సిజ్ చేశారు మరోసారి పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగిస్తామని అధికారులు తెలియజేశారు..

# గ్రామ పంచాయితీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

## - అధికారులను ఆదేశించిన జిల్లా ఎన్నికల అధికారి ఎం.మనుచౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక): జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటించాలని జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రిపరేషన్ లో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి సమక్షంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, ఈ డిస్టిక్ మేనేజర్ ఆనంద్ గ్రామపంచాయతీ మొదటి విడత మరియు రెండో విడత ఎన్నికల పోలింగ్ అధికారులు మరియు అధర్ పోలింగ్ అధికారులను మండలాల వారీగా మొదటి విడత ర్యాండమైజేషన్ నిర్వహించి మొదటి విడత 14 మండలాలకు 2750 మంది పోలింగ్ అధికారులు, 3342 మంది అధర్ పోలింగ్ అధికారులను, రెండవ విడత 12 మండలాలకు 2659 మంది పోలింగ్ అధికారులు, 3115 మంది అధర్ పోలింగ్ అధికారులు మొత్తం 11867 మంది అధికారులను కేటాయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో పాల్గొనే అధికారులు మరియు సిబ్బందికి ఎన్నికల విధులపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎన్నికల మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, జిల్లా పంచాయితీ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమం కోసం పనిచేస్తున్నదే సఖి సెంటర్ - కౌన్సిలర్ విజయలక్ష్మి

## మహిళలకు సఖి సెంటర్ సేవలు గూర్చి అవగాహన సదస్సు



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( ఫిబ్రవరి10):హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలో కన్నూరు గ్రామంలో మహిళా సంఘాలకు,వివో కమ్యూనిటీ హాల్ లో సఖి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సఖి యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు అందించిన సేవలను తెలియజేస్తూ సఖి సెంటర్ కౌన్సిలర్ విజయలక్ష్మి మరియు కేసు వర్కర్ అనూష సఖి సెంటర్ అందించిన సేవలను మహిళలకు వివరించరు. సఖి సెంటర్ ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ మరియు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. అని వివరిస్తూ కౌన్సిలింగ్ సహాయం వైద్య సహాయం పోలీస్ సహాయం తాత్కాలిక వసతి న్యాయ సహాయం ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన ఉండాలని విజయలక్ష్మి మహిళలకు తెలిపారు. సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు తెలుపుతూ గృహ హింస లైంగిక వేధింపులు పనిచేసేచోట వేధింపులు అత్యాచారాలు ఇలాంటి రక్షణ పొందడానికి సఖి సెంటర్ ఎల్లప్పుడూ అందుబాటులో పనిచేస్తుందని తెలిపారు.సఖి సెంటర్ హనుమకొండ సిబ్బంది 24 గంటలు పని చేస్తామని సమస్య ఉన్నప్పుడు 181 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని అదేవిధంగ 08702452112, 7382983088 అనే నెంబర్ లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు సహాయం అందించ బడుతుంది అని వివరించారు.ఈ కార్యక్రమంలో సీసీ సాధలక్ష్మి గారు, వివో అధ్యక్షులు సరిత, విజయ విఓబీ రేణుక, పద్మ మరియు ఎస్ యెచ్ జి గ్రూపు లీడర్స్ మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థికి ప్రధాని మోదీ ప్రశంస పత్రం



వనపర్తి ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): వనపర్తి చాణక్య హై స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి బి.ప్రణయ్ కుమార్ కు భారత ప్రధాని నరేంద్ర మోడీ నుండి ప్రశంసా పత్రం పంపించడం జరిగిందని చాణక్య హై స్కూల్ ప్రిన్సిపాల్ సాజు పాల్ తెలిపారు. గత సంవత్సరం దసరా సెలవుల సమయంలో గుజరాత్ వడ్ నగర్ లో ప్రేరణ అనే వ్యాసరచన శిక్షణ కార్యక్రమం వారం రోజులపాటు జరిగింది. ఈ కార్యక్రమానికి దాదాపుగా 600 మంది విద్యార్థులు పాల్గొని శిక్షణ పొందగా, వనపర్తి జిల్లా నుంచి వెల్లిన ప్రణయ్ కుమార్ కు ప్రశంసా పత్రం రావడంతో చాణక్య హై స్కూల్ ప్రిన్సిపల్, తోటి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శివ కళ్యాణం పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ మంత్రి వర్యులు, వనమా వెంకటేశ్వరరావు





కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాలవంచ మండల పరిధిలోని పెద్దమ్మ తల్లి గుడి వద్ద శివాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దీనికి వనమా వెంకటేశ్వరవు కుటుంబ సభ్యులు. శివాలయంలో స్వామి వారి విగ్రహాలు మరియు ప్రతిష్ట సందర్భంగా విగ్రహాల ఊరేగింపుగా తీసుకువచ్చిన కుటుంబ సభ్యులు, పట్టు వస్త్రాలు సమర్పించిన విద్యార్థులకు వనమా రాఘవ, ఈ నియోజకవర్గ%శీ% మీద శివుడు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను.

## మియాపూర్ ఘటనపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీరియస్.




రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక)మియపూర్ సిద్ధార్థ ఆసుపత్రి లో చనిపోయిన మహిళా కి చికిత్స అందించిన ఘటనపై బంధువుల ఆరోపణల నేపథ్యంలో ఆసుపత్రి నిర్వాహకులపై తెలంగాణ రాష్ట్రా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు వెంటనే ఆయన అధికారులను విచారణకు ఆదేశించారు ఇలాంటి ఘటనలు మళ్లీ పునరా వృత్తం కాకూడదని సిద్ధార్థ్ ఆసుపత్రి నిర్వహుకులపై విచారణ జరిపి చర్యలు చేపట్టాలని ఆదేశించారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రాయికోడ్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి10 రాయికోడ్ మండలం పరిధి లోని సింగితం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002 -03 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివా రం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని నిర్వహించు కొని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 22 సంవత్సరలా క్రితం విడిపోయిన విద్యార్థులు ఒకేచోట కలిసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలకు బీరువా ను బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాలు, ఉపాధ్యాయులు వివిధ గ్రామాలకు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు



## మనస్థాపంతో మహిళ ఆత్మహత్యాయత్నం

# కాపాడిన లోకేశ్వరం పోలీసులు...



నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక): పాడైపోయిన తన చరవాణి బాగు చేయించడం కోసం భర్త డబ్బులు ఇవ్వలేదనే కారణంగా మనస్థాపం చెంది ఆత్మహత్యయత్నానికి పాల్పడిన మహిళను పోలీసులు కాపాడిన ఘటన సోమవారం లోకేశ్వరం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లక్ష్మీ నగర్ తండాకు చెందిన మూడ్ సురేఖ(28) పాడైపోయిన తన చరవాణిని బాగు చేయించడం కోసం లోకేశ్వరంలోని ఒక సర్వీస్ పాయింట్ లో ఇవ్వడం జరిగింది. అందుకోసం భర్త మౌలాను 1500 రూపాయలు కావాలని అడగడంతో భర్త ఇవ్వకపోవడంతో మనస్థాపం చెందిన సురేఖ సోమవారం సాయంత్రం లోకేశ్వరం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించగా గమనించిన జాలర్లు లోకేశ్వరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన బ్లూ కోల్ట్ కానిస్టేబుళ్ళు రాజ్ కుమార్,సప్ధర్ హుస్సేన్ లు సంఘటన స్థలానికి చేరుకొని జాలర్ల సహాయంతో మహిళని కాపాడి పోలీస్ స్టేషన్ కు తీసుకురావటంతో ఎస్సై అశోక్ కౌన్సిలింగ్ నిర్వహించి సురేఖను భర్త మౌలాకు అప్పగించటం జరిగిందని తెలిపారు. బాధితురాలికి నలుగురు పిల్లలు ఉండటంతో క్షనికావేశంలో నిర్ణయాలు తీసుకునే ముందు ఒక్క క్షణం ఆలోచించాలని భార్యభర్తలకు ఎస్సై సూచించారు. తక్షణమే స్పందించి మహిళ ప్రాణాలు కాపాడిన కానిస్టేబళ్ళు రాజ్ కుమార్, సప్ధర్ హుస్సేన్ లను ఎస్సై అశోక్ అభినందించారు.

## కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్

# సహకారంతో రేకుల షెడ్ నిర్మాణం...

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) ఫిబ్రవరి 10 :పెందలకడనే లేచి చదివితే చదువులో వెనుక బడిన వారు మొద్దులు కూడా బుద్ధుడు లా తయారు అవుతారని ప్రముఖ కవి,గాయకుడు చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రాంరెడ్డి అన్నారు.ఆయన సోమవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డిల ఆధ్వర్యంలో 20వేల రూపాయల ఆర్థిక సహాయంతో విద్యార్థుల కు మధ్యాహ్న భోజన వంటశాల కోరకు నిర్మించిన రేకుల షెడ్ ను చంద్రకళ, వెంకట్ రాంరెడ్డి,ప్రధానోపాధ్యాయులు కే రఘురాం రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థిని విద్యార్థులు మంచి పట్టుదలతో చదివి ర్యాంకులు సాదించాలని,మంచి ర్యాంకులు సాదించిన వారికి చేయూత, కంది పౌండేషన్ ల ఆధ్వర్యంలో తగిన పారితోషికం అందించనున్నట్లు తెలిపారు.ప్రధానోపాధ్యాయులు కే రఘురాం రెడ్డి మాట్లాడుతూ కంది శశిధర్ రెడ్డి పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన రేకుల షెడ్ విద్యార్థులకు బాగా ఉపయోగపడుతుందని,గత రెండు సంవత్సరాల నుంచి ఈ షెడ్డు నిర్మాణానికి చూస్తున్నామని ఎండకు వానకు కోతుల బెరదతోటి చాలా




ఇబ్బందులు పడ్డామని నిర్మాణానికి సహకరించిన కంది పౌండేషన్ ఇంతింతై వటుడింతై అన్నట్లు బాగా అభివృద్ధి చెంది మండలంలోనే కాకుండా జిల్లా,రాష్ట్ర స్థాయిలో చదివే పేద విద్యార్థులకు బాసటగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కంది అనిల్ కుమార్ రెడ్డి డైరెక్టర్ ఏనుగు నాగిరెడ్డి శ్వేతా రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి

### - జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక): జిల్లాలో 26 మండలాల్లో ఎంపిక చేసిన ఒక్కో గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన వారి ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అధికారులకు తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఎంపిడిఓ, పంచాయతీ రాజ్ మరియు ఆర్ అండ్ బి ఇంజనీర్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26వ తేదిన మండలాల వారిగా ఎంపిక చేసిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణి దాదాపు 2543 మందికి అందజేశామని తెలిపారు. గ్రామాల్లో గ్రామ స్పెషల్ అదికారుల సమక్షంలో ఎంపిడిఓల నేతృత్వంలో పంచాయతీ సెక్రటరీల తో అసలైన లబ్దిదారులకు అందించేందుకు మరోసారి లబ్దిదారులతో చర్చించి వారి ఎంపిక స్థలంలో ఇంజనీరింగ్ ఎఈ లతో ఇందిరమ్మ మాడల్ హౌసింగ్ మ్యాప్ ను చుపించి పనులు మొదలయ్యేలా చర్యలు



తీసుకోవాలని తెలిపారు. వారికి ఆయా స్థాయిల ప్రకారం పూర్తైన విధంగా ఎఈ లు ఎంబి రికార్డు చెసి అప్లోడ్ చేస్తే డబ్బులు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియకు ఎంపిడిఓ నోడల్ అధికారి మరియు ఇంజనీర్ ఎజెన్సీ పంచాయతీ రాజ్ వారు ఉంటారని తెలిపారు. ఇదిలా ఉండగా జిల్లాల్లో ప్రోగ్రెసివ్ లో ఉన్న పిఎచ్ సి, సబ్ సెంటర్ పనులను త్వరగా పూర్తి చెయ్యాలని తెలిపారు. స్థల సేకరణ కోరకు ఆర్డీఓలను సంప్రదించాలని వైద్య ఆరోగ్య శాఖ మరియు ఇంజనీర్ శాఖ అధికారులకూ తెలిపారు. అలాగే మండలాని ఒక మోడల్ ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం కోరకు స్థలాన్ని సేకరణ చేసి మాడల్ హౌస్ త్వరగా పూర్తైయ్యేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి దామోదర రావు, డిఎం అండ్ ఎచ్ఓ పల్వన్ కుమార్, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డిఈ చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు

# సమీక్షించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా

**-జాతరకు వచ్చే భక్తులకు విస్తృత ఏర్పాట్లు -త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య సౌకర్యాలు భక్తులకు 24 గంటలపాటు అందుబాటులో ఉంచుతాం-జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అదనంగా బస్సులు ఏర్పాటు చేస్తాం-పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షణ చేపడుతుంది**



పాలకుర్తి ఫిబ్రవరి 10(తెలంగాణ పత్రిక): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 25వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు పాలకుర్తి లోని శ్రీ సోమేశ్వరలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జాతర నిర్వహిస్తున్నందున డిసిపి రాజమహేంద్ర నాయక్ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి సంబంధిత అధికారులతో ఆలయ ప్రాంగణ మందిరంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వారం రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నందున జాతరకు వచ్చే సుమారు లక్షకు పైగా వచ్చే భక్తులకు ఇటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఎలక్షన్ కోడ్ ను దృష్టిలో ఉంచుకొని జాతర లో ప్రచారాల కొరకు ఎటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని ముందస్తుగా తెలియజేశారు.నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, అవసరమైతే జనరేటర్ను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అత్యవసరమయ్యే మందులు అందుబాటులో ఉంచుకోవాలని, డాక్టర్లు, వైద్య సిబ్బంది భక్తులకు నిరంతరం సేవలందిస్తూ 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. శానిటేషన్ విస్తృతంగా చేపట్టి బ్లీచింగ్ చేయించాలని, త్రాగునీరు క్లోరినేషన్ చేయించాలని, దోమల నియంత్రణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు.భక్తుల కొరకు ఆర్టీసీ అధికారులు తొర్రూరు, సూర్యాపేట, హనుమకొండ బస్సు డిపోలనుండి అదనంగా బస్సులను వేయాలన్నారు.పోలీస్ శాఖ గుర్తించిన ఐదు పార్కింగ్ ప్రదేశాలలో ప్రైవేట్ వాహనాలను నిలుపుదల చేయించాలని అందుకు భక్తులు సహకరించాలన్నారు. ఇంజనీరింగ్ శాఖ అధికారులు ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా బార్ కేడింగ్ చేపట్టాలన్నారు. అదేవిధంగా ఘాట్ రూట్ లో త్రాగునీరు ఇబ్బందులు కలగరాదన్నారు. జాతరకొచ్చే భక్తులు వాహనాల వేగాన్ని నియంత్రించేలా స్పీడ్ లిమిట్ సూచికలు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు తెలిపారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జాతరకు సుదూర ప్రాంతాల నుండి ఎడ్లబండ్లపై భక్తులు తరలిరానున్నందున పశువులకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ఉచితంగా వైద్యం అందించాలన్నారు. జాతర నిర్వహిస్తున్న వారం రోజులు ఆలయం విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా కనిపించాలని, ఆలయ ప్రాంగణమంతా లైట్లు ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఉత్సవ నిర్వహణ అధికారులు ఈనెల 22వ తేదీన మరొకసారి సమావేశం కావాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమన్వయ సమావేశంలో డిసిపి రాజమహేంద్ర నాయక్ ఏసీపీలు, జాతర నిర్వహణ నోడల్ అధికారి ఆర్డీవో వెంకన్న, డిఆర్డిఓ వసంత, జిల్లా వైద్య అధికారి మల్లికార్జున్ రావు, డిపిఓ స్వరూప, పోలీస్, ఎక్సైజ్, దేవాదాయ శాఖ అధికారులు, తాహసిల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థిని అదృశ్యం



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి10:– నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం స్వర్ణ గ్రామంలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఆపోల్ల గాయత్రి అనే విద్యార్థిని ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో బయటకు వెల్లిందని ఎంతసేపైనా తిరిగి రాకపోయేసరికి ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ సంగీత రాణి ముందుగా విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారాన్ని అందించింది. విద్యార్థిని స్వస్థలం బైంసా అని తెలిసింది. తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో పాటు ఆదివారం ఉదయం 11 గంటలకు అదృశ్యమైన అమ్మాయి ఎంతసేపటికి తిరిగి రాకపోయేసరికి సారంగాపూర్ పోలీస్ స్టేషన్ లో ప్రిన్సిపల్ సంగీత రాణి ఫిర్యాదు చేశారు. ప్రిన్సిపల్ ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసుకునే విచారణ ప్రారంభించినట్లు ఏఎస్ఐ వసంత్ తెలియజేశారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ.



గుండాల, తెలంగాణ పత్రిక:గుండాల మండలం లోని మాసాన్ పల్లి సుద్దాల గ్రామంలో ఇటీవల మృతి చెందిన మండల సాక్షి పాత్రికేయులు అట్ల మల్లారెడ్డి తండ్రి అట్లా సత్తిరెడ్డి, బడక సత్తమ్మ అనారోగ్యం తో మృతి చెందగా సోమవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎండి.ఖలీల్, మాజీ జెడ్పిటిసిలు గడ్డమీది పాండరి, మందడి రామకృష్ణారెడ్డి, బబ్బురి సుధాకర్, మద్దుల బాల్రెడ్డి మహెూదయ్, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారులపై ధాన్యం ఆరబెట్టడం చట్టరీత్యా నేరం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం జాతీయ రహదారి భూపతిపేట సమీపంలో, రైతులు పండించిన మొక్క జొన్న ధాన్యాన్ని అరబెట్టడం వలన ప్రమాదాలు జరుగుతయాని, గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. సూర్య ప్రకాష్ సూచన మేరకు, పోలీస్ సిబ్బంది ఆయా రైతులకు అవగాహనా కల్పించారు. రోడ్ల పై ధాన్యాన్ని ఆరబెట్ట వద్దని, దీనివలన ప్రమాదాలు జరుగుతాయని, గతంలో చాలా మంది వాహనదారులు ప్రాణాలు కూడా కోల్పోయారు అని తెలపడం తో, అరబెట్టిన ధాన్యాన్ని రైతు లు తొలగించారు.

## నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజి కార్పొరేటర్ ని సన్మానించిన కాలనీవాసులు



నిజాంపేట్ ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 6వ మాజీ కార్పొరేటర్ మార్తా వాణి ప్రసాద్ సేవలకు ఘన సన్మానం మరియు అభినందన సభ లేక్ వ్యూ కాలనీవాసులు మరియు అంబీర్ లేక్ వాకర్స్ అసోసియేషన్ మైత్రి లేక్ వ్యూ అపార్ట్మెంట్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు, ఈ కార్యక్రమంలో మార్తా వాణి ప్రసాద్ మాట్లాడుతూ నేను విన్ అయిన కాంచి కాలనీలో వాటర్ లైన్లు డ్రైనేజీ లైన్లు సిసి రోడ్లు మిగతావి వేరే ప్రాబ్లమ్స్ కాలనీ వాసులు చెప్పగానే మాక్సిమం చేయడం జరిగింది అని మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో రమేష్ మరియు మైత్రి అసోసియేషన్ సంజయ్ ,ఇండియా లింక్ వ్యూ ఫ్రెంట్ రేవతి , హరిబాబు , కాంగ్రెస్ పార్టీ లీడర్ మధుసూదన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ లీడర్ జస్వంత్ పాల్గొనడం జరిగింది.

## మూగజీవాలకు మేత

ఎల్లారెడ్డిపేట : బీఆర్ఎస్ పాలనలో నిరందీగా సాగు చేసిన రైతన్న, కాంగ్రెస్ పాలనలో ఆగమవుతున్నాడు. పంటలు సాగు చేసేందుకు అరిగోస పడుతున్నాడు. ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్ట తండా, రాజన్నపేటలో సాగునీటి కష్టాలు మొదలు కాగా, పంటలను కాపాడుకునేందుకు రైతులు తండ్లాడుతున్నారు. అయినా ఫలితం లేక కండ్లముందే పంటలు చూడలేక విలవిలలాడుతున్నారు. చివరకు చేసేదేమీ లేక పొలాల్లో మూగజీవాలను వదులుతున్నారు. మేకలను వదులుతున్నారు. మల్కపేట రిజర్వాయర్ నీటిని కాలువ ద్వారా నాలుగైదు రోజుల వరకైనా చెరువులు నింపితే పంటలు దక్కుతాయని చెబుతున్నారు. అయినా పట్టించుకునేవారు లేక సర్కారు తీరుపై మండిపడుతున్నారు.మేం నాలుగెకరాల్లో పొలం ఏసినం. మంచిగ పంట పండుతుందనుకుంటే మొత్తం ఎండిపోతున్నది. చూడలేక పొలంల మేకలనిడిసిపెట్టినం. రెండెకరాల దాక ఎండిపోయెటట్టుంది. ఇప్పటికైనా నీళ్లిడిస్తే ఉన్న పంటనన్న పండుతది. అసలు ఇంతగనం ఇబ్బంది నేను ఎప్పుడూ సూడలే. కరెంటు గూడ సక్కగ ఉంటలేదు. నీళ్లు లెవ్వు. అసలు ఈ సర్కారోళ్లు రైతుల గురించి ఏంజేస్తుర్రో అర్థమైతలేదు. ఎట్లనన్న జేసి మా మైశమ్మ సెరువును నింపాలె. అట్లయితెనే రైతులకు ఏమన్న మేలైతది.

# న్యాయమైన డిమాండ్ల సాధనకు ఢిల్లీలో ఎన్పీఆర్డి మహాధర్నా

**- "సబ్ కే సాత్, సబ్ కా వికాస్ అంటున్న మోడీకి... వికలాంగుల వికాస్ కనబడదా?- కేంద్ర బడ్జెట్లో 5% వాటా దివ్యాంగులకు కల్పించాలి-- 5 వేలు పెన్షన్ పెంపు, అంత్యోదయ కార్డులు, ఉపాధి హామీ, రైల్వేలో రాయితీ కల్పించాలి- ఢిల్లీలో జంతర్ మంతర్ చౌక్లో మహాధర్నాలో- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక డిమాండ్**




తెలంగాణ పత్రిక షాద్ నగర్ ప్రతినిధి:-దేశవ్యాప్తంగా వేలాదిమంది వికలాంగులు తమ హక్కుల సాధన కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నేషనల్ ప్లాట్ఫామ్ ఫర్ ది రైట్స్ ఆఫ్ ది డిసేబుల్డ్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. వారు ప్రధానంగా పెన్షన్ హక్కుగా చట్టబద్ధత, కేంద్రం వాటా రూ. 5,000 పెంపు, ఉపాధి హామీ పథకంలో ఉద్యోగాలు, అంత్యోదయ రేషన్ కార్డుల కేటాయింపు, బడ్జెట్లో 5% నిధుల కేటాయింపు వంటి డిమాండ్లను ప్రస్తావించారు. ఈ ధర్నాకు సీపీఎం ఎంపీలు జాన్ బ్రిటస్, శివదాసన్, రహీమ్, డీఎంకే ఎంపీ తిరుచ్చి శివ, సీపీఐ ఎంపీ వికాస్ రంజన్, టీఎంసీ ఎంపీ మౌషన్ నూర్, సమాజ్వాదీ పార్టీ ఎంపీ జావెద్ అలీఖాన్, ఇండియన్ ముస్లిం లీగ్ ఎంపీ హరీష్ బిరెన్, ఇతర పార్లమెంట్ సభ్యులు మద్దతు తెలిపారు. వికలాంగుల హక్కుల సాధన కోసం పార్లమెంట్లో కేంద్రాన్ని ప్రశ్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.....2011 జనగణన ప్రకారం 2.68 కోట్ల మంది వికలాంగులు ఉన్నారని చెబుతున్న కేంద్రం, డబుల్ఎచ్ఓ లెక్కల ప్రకారం 16% జనాభా వికలాంగులేనని నిర్లక్ష్యంగా చూస్తోందని వక్తలు మండిపడ్డారు. 2012 నుంచి కేంద్ర పెన్షన్ వాటా కేవలం రూ. 300గానే కొనసాగుతోంది. పెరుగుతున్న ధరలకు ఇది సరిపోదని, దీన్ని రూ. 5,000కు పెంచాలని డిమాండ్ చేశారు. ఇందిరా గాంధీ వికలాంగుల పెన్షన్ కేవలం 3.8% మందికే వర్తింపచేయడం సరికాదని, ఇది అందరికీ వర్తించేలాచేయాలని కోరారు. సుగమ్య భారత్ అభియాన్ కోసం బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం కేంద్ర ప్రభుత్వ అసమర్థతను బయటపెడుతోందని విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో వికలాంగుల సంక్షేమం కోసం కేవలం 0.025% కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. పెన్షన్ చట్టబద్ధత కల్పించి, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రూ. 300 మాత్రమే ఇస్తోంది. ఇది రూ. 5,000కు పెంచాలి. వికలాంగులకు ప్రత్యేకంగా అనువైన పనులను గుర్తించి ఉపాధి హామీ పథకంలో 200 రోజుల పని హామీ ఇవ్వాలి. అర్హులైన దివ్యాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు అందజేయాలని, వివాహ స్థితిని పరిగణనలోకి తీసుకోకుండా అందరికీ రేషన్ కార్డులు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రత్యేక నిధుల కేటాయింపుకు 2025-26 కేంద్ర బడ్జెట్లో 5% నిధులు వికలాంగుల సంక్షేమానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. రైళ్లలో రాయితీ పునరుద్ధరణ కల్పించి రాయితీలను తిరిగి అమలు చేయాలి. తమిళనాడు, మహారాష్ట్ర మాదిరిగా ప్రత్యేక విద్యా విధానం రూపొందించాలి. పారా క్రీడల ప్రోత్సాహం కోసం వికలాంగుల క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహం కల్పించాలి. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్లు పెంపొందించి పార్లమెంట్లో చట్టం ద్వారా వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలి. 2016 ఆర్పిడి చట్టం, మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్, యూ ఎన్ ఒప్పందాలు పటిష్ఠంగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లుకు బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలి. "మోడీ ప్రభుత్వానికి పెట్టుబడిదారులంటే ప్రేమ, కానీ వికలాంగులపై దయ కూడా లేదా?" అంటూ వక్తలు మోడీ ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శించారు. పెన్షన్లు పెంచాలని ప్రశ్నిస్తే "సామర్థ్యమైన భారత్" అంటూ హక్కులను కాలరాస్తున్నారన్నారు. మోడీ పాలనలో కేటాయించిన నిధుల్లో 2020-21లో 64%, 2021-22లో 86%, 2022-23లో 79%, 2023-24లో 93% నిధులు విడుదల కాకపోవడం తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. వికలాంగుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకుంటే ప్రతి రాష్ట్రంలో ఆందోళనలతో పాటు, పార్లమెంట్లోనూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. "సబ్ కే సాత్, సబ్ కా వికాస్ అంటున్న మోడీకి వికలాంగుల వికాస్ కనబడదా?" అని ప్రశ్నించారు. తమ హక్కులు నెరవేర్చకపోతే వికలాంగుల హక్కుల సాధన కోసం పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి జాతీయ ఉపాధ్యక్షులు జాన్సీ రని, శ్యామ్య గంగూలీ, కోశాధికారి చక్రవర్తి, సహాయ కార్యదర్శి రిషికేష్, కేంద్ర కమిటీ సభ్యులు కే వెంకట్, ఆర్ వెంకటేష్, జె రాజులతో పాటు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి స్వామి, అరిఫా, ఉపేందర్, కాషాప్ప, సహాయ కార్యదర్శులు దశరథ్, బాలేశ్వర్, గంగాధర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆశన్న గారి భుజంగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## భూపతిపూర్లో మామిడి సస్యరక్షణలపై రైతులకు అవగాహన



రాయికల్, ఫిబ్రవరి 10 : రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలోని రైతువేదికలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి తోటలలో ప్రస్తుతం చేపట్టే సస్య రక్షణ చర్యలపైరైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొలాస కీటక విభాగ శాస్త్రావేత్త స్వాతి మాట్లాడుతూ తేనెమంచు పురుగు రాకుండా తయోమెతోక్సిమ్ 4గ్రాములు లేదా ఫిప్రోనిల్ 20 ml లేదా ఇమిడాక్లోప్రిడ్ 4ml 10 లీటర్ల నీటిలో కలిపి స్పే చేయాలన్నారు. పొలాస తెగుళ్ల విభాగ శాస్త్రావేత్త బలరాం మాట్లాడుతూ.. బూడిద తెగులు ఆశిస్తే హెక్సకొనాజోలు 20 %ఎశ్రీ% 10 లీటర్ల నీట్లో కలిపి స్ప్రే చేయాలని, బంక తెగులు రాకుండా ట్రైకోడర్మా విరిడే భూమిలో వేయాలని తెలిపారు. పిందెలు బఠాణి సైజు దశలో ప్లానోఫిక్స్ 2ml, 10 లీటర్ల నీటిలో కల్పి స్ప్రే చేయడం ద్వారాపిందెలు రాలడాన్ని అరికట్టవచ్చన్నారు. చెట్లకు కంపోస్ట్, యూరియా, పోటాష్ ఎరువులు ఇవ్వాలన్నారు. పిందెలు నిమ్మకాయ సైజు దశలో 100 లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేయడం ద్వారా కాయ సైజు త్వరగా పెరుగుతుందన్నారు. పిందె దశలో సక్రమంగా నీటి తడులు అందించాలి. లేదా డ్రిప్ ద్వారా ఇవ్వాలన్నారు. పెంపకం కూడా చేబడితే అధిక శాతం పిందెలు కడతాయని తెలిపారు. కొత్తగా పండ్ల తోటలు పెట్టె రైతులకు మామిడి, జామ, నిమ్మ, బొప్పాయి, అరటి, డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటలకు పథకం ద్వారా రాయితీ ఇస్తారని పేర్కొన్నారు.

# పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపొందేలా చర్యలు చేపట్టాలి

**- హాస్టల్లో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు విద్యుత్ లైట్ల ఏర్పాటు తప్పనిసరి**

**- వన మహోత్సవానికి నర్సరీ లో పెరుగుతున్న మొక్కలను సిద్ధం చేయాలి-కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 10:- సోమవారం ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో కలెక్టర్ పర్యటించి, నిర్వహిస్తున్న పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 10నుంచి ఈ నెల 15వ తేదీ వరకు జిల్లాలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వార్డుల్లో మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు మురికి కాలువలను శుభ్రం చేసిన తర్వాత ఆయా వార్డులోని ప్రజలతో సంబంధిత రిజిస్టర్ లో సంతకాన్ని తీసుకోవాలన్నారు. వార్డులో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు, మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజల సహకారం అవసరమన్నారు. తడి, పొడి చెత్తను వేరుగా సేకరించి చెత్త బండ్లలో వేయాలని, పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందవచ్చునన్నారు. ఎప్పటికప్పుడు పిచ్చి మొక్కలు, పొదలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 9వ వార్డు సమీపంలో గల కుంటను కలెక్టర్ పరిశీలించి, మురికి నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో కుంట చుట్టూ మొక్కలు నాటి, సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. కుంటలో మురికి నీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందడం ద్వారా అనేక రకాల రోగాలు వ్యాపిస్తున్నాయని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం మస్కాపూర్ కేజీబీవీ పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. కేజీబీవీ లోని వంటగది, సరుకుల నిల్వగది, విద్యార్థుల వసతి గృహాలను తనిఖీ చేశారు. కేజీబీవీ పరిసరాల్లో నిరంతరం పారిశుద్ధ్యని కొనసాగించాలన్నారు. రాత్రి వేళలో సరైన లైటింగ్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల ఆవరణలో అందమైన మొక్కలను నాటాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులను పలు సబ్జెక్టు ల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. విద్యార్థులు సమాధానాలు చెప్పడంతో విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో గణితం లెక్కలను చేయించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున సరైన సమయపాలన పాటిస్తూ విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ఎప్పటికప్పుడు చదవాల్సిన సిలబస్ పూర్తి చేసుకుంటూ మంచి ఫలితాలను సాధించాలన్నారు. అనంతరం సత్తెనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో చేపట్టిన శ్రమదాన కార్యక్రమంలో అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొని పిచ్చి మొక్కల్ని తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. నేటి నుంచి ఈ నెల 15వ తేదీ వరకు జిల్లాలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులందరూ శ్రమదాన కార్యక్రమాలను చేపట్టి, కార్యాలయాలను, కార్యాలయ పరిసరాలను శుభ్రపరచుకోవాలన్నారు. నర్సరీని పరిశీలించి నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వన మహోత్సవంలో మొక్కలు నాటెందుకు సిద్ధంగా ఉంచాలన్నారు. నర్సరీ నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమాలలో డీఈఓ పి.రామారావు, డిపిఓ శ్రీనివాస్, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసిల్దార్ సుజాత, సిపిఓ జీవరత్నం, ఎంపీడీవో సునీత, ఎంపీఓ రత్నాకర్, కేజీబీవీ ప్రధానోపాధ్యాయులు సునీత , విద్యార్థులు, ప్రజలు,అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగ గా మల్లన్న స్వామి బోనాల జాతర



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10 దండేపల్లి దండేపల్లి మండలం లోని గూడెం గ్రామంలోని మల్లన్న స్వామి దేవాలయంలో సోమవారం బోనాల జాతర కనుల పండుగ జరిగింది. ఆలయం ముందు ఒగ్గు పూజారులు పట్నం వేశారు అగ్నిగుండంలో నడిచారు శివసత్తుల పూనకాలు ఆకట్టుకున్నాయి మహిళలు ఆలయ ఆవరణలో బోనాల వంటలు చేశారు బోనాలను నెత్తిన ఎత్తుకొని మల్లన్న స్వామి ఆలయం చుట్టూ మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రదర్శన చేశారు ఆలయం ముందు బోనాలు పెట్టి మల్లన్న స్వామికి నైవేద్యం సమర్పించారు భక్తులు మల్లన్న స్వామి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయ పరిసర ప్రాంతం భక్త జనంతో నిండింది గూడెం రంగంపల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు,

## ఇసుక తరలిస్తే కఠిన చర్యలు: డీసీపీ

పాలకుర్తి ఫిబ్రవరి 10(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని ముత్తారం గ్రామ శివారులోని వాగులో నుండి అక్రమంగా ఇసుక తరలించకుండా వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఆదేశాల మేరకు పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి మరియు ఎస్సై దూలం పవన్ కుమార్ జెసిబి సహాయంతో ఇసుక ట్రాక్టర్లు వాగులోకి వెళ్లకుండా గుంతను తొవ్వించడం జరిగింది. నిబంధనలను అతిక్రమించి గుంతను పూడ్చి అక్రమంగా ఇసుకను తరలించినచో చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ మహేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యాకోబ్ హుస్సేన్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# మండలంలో ఏరులై పారుతున్న మద్యం తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు విక్రయాలు

## చర్యలు తీసుకోవాలంటున్న పేసా కమిటీ





కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక ): సుజాతనగర్ ( ) ఎనీ టైమ్ మద్యం పచ్చని సంసారంలో చిచ్చు పెడుతుంది. సుజాతనగర్ మండలంలో ఎటు చూసిన బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా తయారవుతున్నాయి. దీంతో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి విచ్చేస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహిస్తుండడంతో యువత పెడదారి పడుతున్నారు. అనేకమంది పేరుకే కిరణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిజ్ లలో పెట్టుకొని మరి విక్రయిస్తున్నారు. బెల్ట్ షాపులపై చర్యలు తీసుకునే తీరిక లేదా సుజాతనగర్ మండలంలోని 2 వైన్ షాపులు నిబంధనలు గాలికి వదిలేసి అక్రమ ధనార్జనే ధ్యేయంగా విచ్చలవిడిగా బెల్ట్ షాప్ లను ఏర్పాటు చేశారని పెసా(పంచాయతీరాజ్ ఎక్స్టెన్షన్ షెడ్యూల్డ్ యాక్ట్) కమిటీ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ ఆరోపిస్తున్నారు. వైన్ షాపుల్లో ఎంఆర్పీ ధరలకు అమ్మితే వచ్చే లాభాల కన్నా బెల్ట్ షాపుల ద్వారా అధిక లాభాలు గడించే అవకాశం ఉండటంతో వైన్ షాప్ ల యజమానులు ఆటోల ద్వారా మద్యాన్ని మండలంలో ఊరూరా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం పేరు మోసిన బ్రాండ్లను పంపించి సొమ్ము చేసుకుంటున్నారు. కొన్ని బెల్ట్ షాపులకు వైన్ షాపుల పార్టనర్స్ లే బినామీ గా ఉండి నయా దందాకు తెరలేపినట్టు తెలుస్తుంది. మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని, గతంలో ఈ గొడవలు కొట్లాటలకు కూడ దారి తీసిందని ఆయన ఆరోపిస్తున్నారు. గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుందనీ ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. గతంలో జిల్లా కలెక్టర్ కు 5, జిల్లా ఎక్సైజ్ అధికారి 2 సార్లు స్వయంగా, రాష్ట్ర కమిషనర్ కు రిజిస్టర్ పోస్ట్ ద్వారా 2 సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిబంధనలు పాటించని నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి

**వేములకొండ మాజీ సర్పంచ్ ఆకుల వెంకటేశం.**



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం. ఫిబ్రవరి 10. మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి 16 నెలల కాలంలో ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను ఏ ఒక్కటి అమలు చేయలేదనీ. రాష్ట్రంలో ప్రజా ఉద్యమ నాయకుల మీద అక్రమ కేసులు జైలునిర్బంధాలను మరో ఎమర్జెన్సీని విధించే విధంగా కాంగ్రెస్ పరిపాలన కొనసాగుతుందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్కటి వాగ్దానం ఇంతవరకు పూర్తిగా అమలు చేయకపోవడం శోచనీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాట్లాడినారు.

## పెద్దపల్లి జిల్లాలో మేకల దొంగల అరెస్ట్



కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 10 : కాల్వశ్రీరాంపూర్, మల్యాలలో మేకలను ఎత్తుకెళ్లిన దొంగలనుఅరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ వెంకటేశ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మానుపాటి శేఖర్( కరీంనగర్), శివరాత్రి రమేశ్, (కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట), మానుపాటి సంజీవ్కుమార్ (చొప్పదండి) తో పాటు మరికొంత మంది కలిసి అప్పుడప్పుడు మద్యం పార్టీలో కలుసుకునేవాళ్లు. విలాసాల కోసం రాత్రి పూట ఇళ్లలో దొంగతనాలు చేయాలని పథకం వేశారు. అక్కడ మనుషులు ఉండడం చూసి అక్కడే ఉన్న మేకల కొట్టం నుంచి 3, మేకలను దొంగిలించి, వారి వాహనాల్లో ఎక్కించుకొని, తరువాత అదే రాత్రి మల్యాల గ్రామానికి వెళ్లి బొల్లి రాజ య్య ఇంటిలో చొరబడి 2 మేకలను ఎత్తుకెళ్లి చొప్పదండికి పారిపోయారు. చొప్పదండి చేరుకున్న తరువాత 5మేకలను నిందితుడు మానుపాటి సంజీవ్ కుమార్ కొట్టంలో ఉంచారు. ఈనెల 9న మళ్లీ దొంగతనం చేద్దాం అనుకొని కాల్వశ్రీరాంపూర్ కు నిందితులు శివరాత్రి రమేశ్, మానుపాటి సంజీవ్ కుమార్ ఎర్టికా కారులో వస్తుండగా గంగారం క్రాస్ రోడ్డు వద్ద పక్కా సమాచారం మేరకు నిందితులను కున్నామని ఎస్ఐ తెలిపారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

## బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నల్లబెల్లి ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక) నర్సంపేట నియోజకవర్గంలో బలపడుతున్న బీజేపీ.కేంద్రపథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరిక.కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు రాజీనామా బీజేపీలోకి చేరికలు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు, మహిళలు బీజేపీలో చేరుతున్నారని పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు.నల్లబెల్లి బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన నందిగామ బూత్ అధ్యక్షులు ఇంగోలి రాజమల్లు ఆధ్వర్యంలో నందిగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మోర్తాల చెన్నయ్య, తిప్పరపు శివ,బిఆర్ఎస్ నాయకులు జంగిలి పద్మ,భూక్యా రాజేందర్ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా నియోజకవర్గంలో పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేసే విధంగా కార్యచరణ రూపొందించి రాబోయే స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకునే విధంగా ప్రణాళిక సిద్ధం

# కోంపల్లి మున్సిపాలిటీలో రూ.1.2 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):కోంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఛాంద్ర విలాస్, సిల్వర్ లీఫ్, అపర్ణా పాల్మ్ గ్రోవ్స్, రాయల్ పార్క్-2 మరియు వడ్డేర బస్తీ ప్రాం తాల్లో రూ.1.2 కోట్లతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఈ రోజు విప్పు ఎమ్మెల్యే శ్రీ వివేకానంద ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వివేకానంద మాట్లాడుతూ,నగరాభివృద్ధిలో మౌలిక సదుపాయాల ప్రాధాన్యత ఎంతో ఉంటుందని, ప్రజలకు మెరుగైన పారిశుధ్య నీటి పారుదల సౌకర్యాలను అందించడానికి ఈ UGD ప్రాజెక్టు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందిని. ప్రజలకు అధునాతన వసతులు అందించేందుకు తాను అన్నివిధాల కృషి చేస్తున్నానని అన్నారు.అనంతరం త్వరితగతిన ఈ పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా కృషి చేయాలని సంబంధిత అధికారు లను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేవేందర్ యాదవ్, రవీందర్ యాదవ్, వినోద్, ప్రవీణ్ రావు, డప్పు కిరణ్, లక్ష్మణ్, సంగీత రెడ్డి, కాలనీవాసులు, అధికారులు పాల్గొన్నారు

## కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

# నామినేషన్ ర్యాలీకి పోటెత్తిన జనం





కరీంనగర్ (తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10)కరీంనగర్ జిల్లాలోని ఎస్.ఆర్.ఆర్ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీలో ముఖ్య అతిథిగా టిపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కరీంనగర్ కలెక్టరేట్ లో ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ సమర్పించిన నరేందర్ రెడ్డి. ఈ సందర్భం గా వారు నాలుగు ఉమ్మడి జిల్లాల నుంచి పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెపించాలని, గత ప్రభుత్వం నిరుద్యోగులను నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలల్లో ఉద్యోగాలు భర్తీ చేసిందని, రానున్న రోజుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను పూర్తి చేస్తామని, బీజేపీ మతతత్వ ఎజెండాతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని, ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ గ్రాడ్యుయేట్ పరిధిలోని నియోజక వర్గ కార్యకర్తల సమావేశంలో టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి పాల్గొన్న మంత్రులు. పట్టభద్రుల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ నేతలకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన నేతలు. ఈ కార్యక్రమంలో నాలుగు ఉమ్మడి జిల్లాల డిసిసిలు, ఇంచార్జిలు, ఎన్ఎస్యుఐ నేతలు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీసీలంతా రాజకీయంగా ఎదగడానికి మంచి అవకాశం.

## కంచన పెల్లి గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు జక్క జంగారెడ్డి

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 10. మీడియాతో మాట్లాడుతూ,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కులగణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని. ప్రజలకు సంక్షేమ అభివృద్ధి సామాజిక న్యాయం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తూ దమ్మున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడినారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రానున్న బీసీ లంత రాజకీయంగా ఎదగడానికి అవకాశం లభిస్తుందని, రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా అసెంబ్లీలో నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తూ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ బీసీలంతా రుణపడి ఉంటారని మాట్లాడినారు .



# బాధిత కుటుంబానికి బీమా నగదు అందజేత



సైదాపూర్ : పురుషుల పొదుపు సమితి పరిధిలోని వెన్కేపల్లి శ్రీ శివ రామకృష్ణ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు ఎగుర్ల సంపత్ ఇటీవల మృతి చెందాడు. కాగా, అతడి భార్య రేణుకకు బీమా నగదును పొదుపు సంఘం ఆధ్వర్యంలో సోమవారం అందించారు. బీమా నగదు 6,9113రూపాయలను మండల సమితి అధ్యక్షుడు పైడిపల్లి రవీందర్ గౌడ్ వెన్కేపల్లి సంఘం అధ్యక్షుడు వెల్ది రాజు, ఉపాధ్యక్షులు దొంత కిరణ్ అందించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు ఆలేటి శ్రీనివాస్, కొండ వెంకటేశ్వర్లు, ఆలేటి రాములు, గుంటి స్వామి, లంకసిరి రాజు, తూటి శ్రీనాథ్ ,అయినాల రాజు, దొంత శ్రీనివాస్, అంతడుపుల విజయేందర్ సమితి గణకులు అనగోని వీరన్న, సంఘం గణకులు గుర్రం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జరిగిన లక్ష్మీ నృసింహ స్వామివారి కళ్యాణ మహోత్సవం





కొడిమ్యాల. ఫిబ్రవరి 10:తెలంగాణ పత్రిక.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో నల్లగొండ పురాతన ఆలయం శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనృ సింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఈ రోజు స్వామి వారి కళ్యాణ మహోత్సవము ఆలయ ప్రధాన అర్చకులు కంజర్ల శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ పండితులు, అధికారులు స్వామివారిని ఆలయ ముఖ ద్వారం నుండి కళ్యాణ ప్రాంగణము వరకు ఆనందోత్సాహాలతో ఎదురుకో లు కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు.అనంతరం కళ్యాణ వేదికపై భక్తుల గోవిందా నామ స్వరాలు ధ్వనించగా,అధిక జనవాహిని తిలకించగా ఆలయ అర్చక పండితులు స్వామివారి కల్యాణాన్ని కనుల పండుగగా జరిపించారు.కళ్యాణ వేదిక ముందు వేద పండితులు స్వామి పురాణాన్ని భక్తులకు వివరిస్తూ కళ్యాణం నిర్వహించారు.స్వామి వారిది అచ్యుత గోత్రమని, అచ్యుత అంటే అందరిని కాపాడే వారని, ప్రతి జీవిని రక్షించడాన్ని అని అర్థం.అమ్మ వారిది సౌభాగ్య గోత్రమని, సౌభాగ్యం అంటే స్త్రీలు, లక్ష్మి అని,అష్టఐశ్వర్యాలు కలిగి ఉండాలని అర్థం.భూదేవి అమ్మవారిది లావణ్య గోత్రమని, లావణ్యం అంటే అందం అని అర్థం, మత్స్యగిరి కొండ నుంచి భూదేవి అందాలు పచ్చని పంటచేలు, కాలువలు, చెరువు అందాలను వీక్షించి పులకించి మనఃశాంతి పొందుతామని అన్నారు. కళ్యాణ వేడుకలు చూపరలను ఆకట్టుకున్నారు.డోలు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా వేలాది మంది భక్తుల సమక్షంలో స్వామి వారి కళ్యాణం జరిగింది.ఈ కళ్యాణ ఉత్సవ మాలధారణ కార్యక్రమంలో



అర్చకులు అంగరంగ వైభవంగా పూలబంతులాట ఎగురుతూ ఆడగా భక్తులు కన్నుల పండుగగా చూసారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్యులు మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాల విశిష్టతను వివరిస్తూ ఈ పౌర్ణమి బుధవారం రోజు సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారి రథోత్సవ కార్యక్రమం ఉంటుందని,తెలుపుతూ అందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఆలయ ఈవో ఉడుత వెంకన్న తెలిపారు. బ్రహ్మోత్సవాలలో ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, అర్చక పండితులు, ఆలయ సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి పూర్వవిద్యార్థుల చేయూత

## -రూ.లక్ష పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయ శ్రీ కి అందజేత

## -రానున్న రోజుల్లో కూడా పాఠశాల అభివృద్ధికి మరింత సహకారం



యాచారం ఫిబ్రవరి 10( తెలంగాణ పత్రిక):-పలువురు పూర్వ విద్యార్థులు చదువుకున్న పాఠశాలను మరువలేదు,విద్యాబుద్ధులు నేర్పిన బడికి ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ఏదైనా మంచి చేయాలని సంకల్పించారు.ఉద్యోగరీత్యా ఎక్కడెక్కడో స్థిరపడినా పాఠశాలలో సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్న వారు చదువుకున్నప్పుడు లేని వసతులను నేటి తరానికి అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారు. యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి 1992-1993 లో పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు వారు చదివిన పాఠశాలను అభివృద్ధి చేసుకుంటాము అని ముందుకు వచ్చి ప్రస్తుతం రూ.1,00,000/-(ఒక లక్ష) పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయ శ్రీ కి అందజేశారు.ఈ సంధ్బంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాల అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తామన్నారు.ప్రస్తుతం తమ బ్యాచ్ రూ.1లక్ష రూపాయలు అందించినట్లు తెలిపారు.రానున్న రోజుల్లో కూడా పాఠశాల అభివృద్ధికి మరింత సహకారం అందిస్తామన్నారు.ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు హెడ్ కానిస్టేబుల్,రాచకొండ కో ఆపరేటివ్ సొసైటీ డైరక్టర్ దేరంగుల జంగయ్య,మంజుల రెడ్డి,జ్యోతి రెడ్డి,జైపాల్ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి,శ్రీనివాస్,భూపాల్ రెడ్డి,జంగారెడ్డి, జంగయ్య,ఆర్టీసీ డ్రైవర్ బాలయ్య,శేఖర్ రెడ్డి,జంగయ్య,వెంకట్ రెడ్డి,జగన్ నాయక్,చంద్ర శేఖర్ రెడ్డి,బాలామణి,విశ్రాంతి ఉపాధ్యాయులు పాపి రెడ్డి,బన్నె శ్రీశైలం,రవీందర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# భక్త రామదాసు జర్నలిస్టుల ఐక్యవేదిక గా ప్రెస్ క్లబ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమంనేలకొండపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎల్లుట్ల సైదులు ఉపాధ్యక్షుడిగా పంబ సూర్యకార్యదర్శిగా సంజయ్ సహాయ కార్యదర్శిగా ముక్కంటి కోశాధికారిగా టీ వీరభద్రం ఏకగ్రీవ ఎన్నిక భక్త రామదాసు జర్నలిస్టుల ఐక్యవేదిక గా ప్రెస్ క్లబ్ ఏర్పాటు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎదురవుతున్న సవాళ్లపై జర్నలిస్టులు స్థానిక బౌద్ధ క్షేత్రంలో ఆదివారం సుదీర్ఘంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు కార్యాలయం నిర్వహణ సభ్యత్వం లాంటి ప్రధాన విషయాలపై సీనియర్ జర్నలిస్టులు పలు సూచనలు చేశారు. అనంతరం ఏకాభిప్రాయం సాధించి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. పత్రికా విలేకరులు వార్త సేకరణలో ఎదుర్కొంటున్న సమస్యలు బెదిరింపులు లాంటి సంఘటనలు పునరావృతం అయితే సంఘటితంగా ఐక్యంగా ముందుకు సాగాలని భక్త రామదాసు జర్నలిస్టుల ఐక్యవేదిక తీర్మానించింది. మండల కేంద్రంలో ఆఫీస్



నిర్వహణ.. త్వరలో బ్రోచర్ ఆవిష్కరణ జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటికి వినతి పత్రం అందించాలని సమావేశం తీర్మానించింది అందించి ప్రెస్ క్లబ్ కు ఆహ్వానించడం జరుగుతుందని సమావేశంలో నిర్ణయించడం జరిగింది. ఎన్నికకు సహకరించిన విలేకరుల మిత్రులకు శ్రేయోభిలాషులకు నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లుట్ల సైదులు ఒక ప్రకటన విడుదల చేశారు.

# డిజటల్ ఏరియల్ భూ సర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

- హెలికాప్టర్ ద్వారా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధి లో భూసర్వే...
- కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స్ నుండి కొనసాగుతున్న సర్వే....
- సెయింట్ గ్యాబ్రియల్ మైదానంలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్.సత్య శారద....



వరంగల్ జిల్లా ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక) హెలికాప్టర్ ద్వారా నిర్వహిస్తున్న డిజటల్ ఏరియల్ భూసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ఖాజీపేట లోని సెయింట్ గ్యాబ్రి యల్ మైదానంలో సోమవారం క్షేత్ర స్థాయి లో పరిశీలించి సర్వే నిర్వహణ తీరును సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స్ ద్వారా 'నక్ష' పథకంలో ప్రణాళికలు లేని పట్టణాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి సర్వే నిర్వహించడం జరుగుతున్నదని, వరంగల్ జిల్లాకు సంబంధించి వర్ధన్నపేట మున్సిపాలిటి పైలెట్ ప్రాజెక్టు లో భాగం గా ఎంపిక చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి ఏరియల్ ఫోటోగ్రఫీ టెక్నాలజీ (2-డి)ను వినియోగిస్తూ సర్వే కొనసాగిస్తారనిదీనివల్ల పట్టణ (అర్బన్) ప్రాంతాలలో ఉన్న నిర్మాణా లను, చెరువులు, కాల్వలు, రోడ్లు, హై టెన్షన్ విద్యుత్ వైర్లు నమోదు (క్యాప్చర్) చేసి ఆఆకాంక్షలు, రేఖాంశాలను నమోదు జరుగుతుందని, దీని వల్ల భూమికి సంబంధించిన నిజమైన యజమానులు ఎవరో గుర్తించడం



సులభమవుతుందని టైటిల్ యజమానులు (హక్కుదారులు) ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ తీరును గుర్తించవచ్చునని మున్సిపాలిటీల్లో ప్రాథమిక సమాచార సేకరణ లక్ష్యం (థీమ్)గా కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స్ నుండి ఈ సర్వే కొనసాగుతుందని వర్ధన్నపేట మున్సిపాలిటీ మొత్తం ఏరియా 41 కి.మీ ఉందని నేటి (మంగళవారం)లోగా సర్వే పూర్తి చేస్తారని వారం రోజుల తర్వాత వీటికి సంబంధించిన చిత్రాలను (ఇమేజెస్) అందజేస్తారని, తదుపరి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యాచరణ సిద్ధం చేసి అమలుచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.అనంతరం హెలికాప్టర్ లో అమర్చిన సర్వే సంబంధిత పరికరాలు వాటి పనితీరును గురించి కలెక్టర్ సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలి

### ముదిరాజులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్ష హన్మాండ్లు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ముదిరాజ్ ఫంక్షన్ హాల్లో గంభీరావుపేట ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు శాత్రబోయిన లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించిన ముదిరాజ్ జిల్లా అధ్యక్ష పాలకవర్గానికి సన్మాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు నూతనంగా ఎన్నికైన జిల్లా పాలకవర్గంతో పాటు మండల పాలకవర్గంతో పాటు గ్రామ శాఖ అధ్యక్షులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్ష హన్మాండ్లు పెద్దమ్మ తల్లి ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చోక్కల రాములు మాట్లాడుతూ ముదిరాజులను బీసీ డీ నుండి ఏ గ్రూపులోకి మార్చేంతవరకు పోరాటం ఆగదు అని ముదిరాజులు అందరూ ఐక్యంగా ఉండి పోరాటం చేస్తేనే బీసీ డీ గ్రూపు నుండి ఏ గ్రూపులోకి మారుతుందని అనుకున్నది నెరవేర్చే వరకు పోరాటం చేయాలని అందరి ఐక్యమత్యం తోనే అనుకున్నది సాధించగలమని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం చేస్తే తన సామాజిక వర్గం తన వెంట ఐక్యంగా ఉంటేనే నేడు అనుకున్న లక్ష్యానికి చేరుకోవడానికి మార్గం సుగమైందని అదే స్ఫూర్తితో ముదిరాజ్ కుల బాంధవులు ముందుకు సాగాలని తెలిపారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ వార్డ్ మెంబర్ ఇలా ఏదైనా సరే పోటీలో ఉంటే ముదిరాజులు ఎవరైనా సరే గెలుపు కోసం ఐక్యతతో ముందుకు సాగాలని అందుకు సమయం ఆసన్నమైందని అన్నారు ఫిషరీష్ జిల్లా చైర్మన్ చొప్పరి రామచంద్రం మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల ముదిరాజులకు మత్స్య పరిశ్రమ సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు ఇంతవరకు సభ్యత్వం తీసుకుని వారు అవసరమైన పత్రాలు అందిస్తే ప్రతి ఒక్కరికి సభ్యత్వం వచ్చేలా కృషి చేయడమే కాకుండా మత్స్య పరిశ్రమకి వచ్చే పథకాలను అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు చాత్రబోయిన లక్ష్మణ్ ముదిరాజ్ శ్రీ పెద్దమ్మతల్లి ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చోక్కల రాము ముదిరాజ్ మహారాజ్ సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్ష హన్మాండ్లు మత్స్య పరిశ్రామిక సహకార సంఘం జిల్లా చైర్మన్ చొప్పరి రామచంద్రం బీసీ స్టడీ సర్కిల్ జిల్లా డైరెక్టర్ వెంకటస్వామి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు నూతనంగా ఎన్నికైన జిల్లా ప్రధాన కార్యదర్శి సారుగు నరేష్ జిల్లా ఉపాధ్యక్షులు సివంది దేవేందర్ పంబాల దేవరాజు జిల్లా కార్యదర్శి పెరుమల్లి రమేష్ గొడుగు శంకర్ తునికి నరేష్ మరియు సంయుక్త కార్యదర్శి జంగంపల్లి శేఖర్ మండల ఉపాధ్యక్షులు ముచ్చ ఆనందం మరియు పిట్ట నరసయ్య కోశాధికారి తోక దేవదాస్ సంయుక్త కార్యదర్శి రంగు దేవయ్య గౌరవ మండల అధ్యక్షులు వీరబోయిన రమేష్ మండల మాజీ అధ్యక్షులు ఓరుగంటి నరసింహులు మత్స్యశాఖ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు నాగారం దేవేందర్ రైతుబంధు మండల అధ్యక్షులు జ్ఞానబోయి రాజేందర్ మరియు ఏఎంసీ మాజీ చైర్మన్ సుతారి బాలవ్వ గంభీరావుపేట గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల నరసయ్య మరియు మండల సంఘం డైరెక్టర్స్ తో పాటు 15 గ్రామాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మెప్మా ఆధ్వర్యంలో నిర్మల్ లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టిన అధికారులు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 10 :–** సోమవారం నుంచి జిల్లాలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాలు ఈనెల 15వ తేదీ వరకు అధికారులు నిర్వహించనున్నారు. ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా, సోమవారం నిర్మల్ పట్టణంలోని 3 వ వార్డు రామ్ రావ్ బాగ్, 33 వ వార్డు భాగ్యనగర్ కాలనీలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా సంఘాల మహిళలు రోడ్లపై చెత్తను తొలగించారు. పారిశుద్ధ్య కార్మికులు మురికి కాలువల్లోని చెత్తను తొలగించి శుభ్రం చేశారు. మురికి కాలువల వెంబడి బ్లీచింగ్ పౌడర్ ని చల్లారు. ఆయా వార్డుల్లో పరిశుద్ధం పై ప్రజలకు అవగాహన కలిగే ర్యాలీలను నిర్వహించారు. వార్డు ప్రజలతో అధికారులు మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు. ఇండ్లలో తప్పనిసరిగా తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ప్రత్యేక అధికారి మోహన్ సింగ్, మెప్మా పీడీ సుభాష్, శానిటరీ ఇన్స్ పెక్టర్ దేవదాసు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహా చికెన్ అక్రమాలపై విచారణ జరపండి

### - భూకబ్జాలు, జలదోపిడీతో దౌర్జన్యం కంపెనీకి సహకరిస్తున్న ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలి
### - బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):** స్నేహ చికెన్ పరిశ్రమ జలదోపిడి భూ ఆక్రమణలపై విచారణ జరిపి కంపెనీపై చర్యలు తీసుకోవడంతో పాటు వారికి సహకరిస్తున్న ఇరిగేషన్ రెవెన్యూ శాఖ అధికారులను సస్పెండ్ చేయాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వనపర్తి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలోని శంకర సముద్రం రిజర్వాయర్ నుంచి స్నేహ చికెన్ ఇండస్ట్రీస్ అక్రమంగా నీటిని తీసుకెళ్తుందని, అనధికారికంగా పెద్ద ఎత్తున నీటిని తోడుకోవడం వల్ల తాగునీరు, సాగునీటి అవసరాల కోసం రిజర్వాయర్‌పై ఆధారపడిన స్థానిక రైతులు నష్టపోతున్నారన్నారు. నీటిపారుదల శాఖ నిబంధనల ప్రకారం, రిజర్వాయర్ నీటి పారిశ్రామిక వినియోగం తాగు, వ్యవసాయ అవసరాలకు ద్వితీయంగా ఉండాలని, అయినప్పటికీ కంపెనీ అవసరమైన అనుమతులు లేకుండా ప్రతిరోజూ 10 లక్షల లీటర్లకు పైగా నీటిని వెలికితీస్తూనే ఉందన్నారు. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో స్నేహ చికెన్ ఇండస్ట్రీస్ ప్రభుత్వ భూమిని పారిశ్రామిక విస్తరణ కోసం ఆక్రమించిందని, రెవెన్యూ రికార్డుల ప్రకారం, ఈ భూమిని ప్రైవేట్ పరిశ్రమల అవసరాలకు కేటాయించలేదని, అయినప్పటికీ సరైన అనుమతి లేకుండా కంపెనీ ఆక్రమించుకుని వినియోగిస్తోందన్నారు. వ్యవసాయం సమాజ ప్రయోజనాల కోసం ఉద్దేశించిన ప్రభుత్వ భూములను ప్రైవేట్ వాణిజ్య ప్రయోజనాల కోసం చట్టవిరుద్ధంగా స్వాధీనం చేసుకుంటున్నారని రైతులు మరియు స్థానిక నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. కంపెనీ పారిశ్రామిక వ్యర్థాలు కాలుష్య కారకాలను సరైన శుద్ధి చేయకుండా విడుదల చేస్తోందని, తద్వారా గాలి, నేల నీరు కలుషితం అవుతోందన్నారు. కంపెనీ కార్యకలాపాల వల్ల దుర్వాసన, శ్వాసకోశ సమస్యలు, సమీపంలోని నీటి వనరులు కలుషితమవుతున్నాయని స్థానికుల నుంచి అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నుండి స్నేహ చికెన్ పరిశ్రమ అవసరమైన పర్యావరణ అనుమతులు కాలుష్య నియంత్రణ చర్యలను పొందిందా లేదా అనే సందేహాలు కలుగుతున్నాయన్నారు. రెవెన్యూ చట్టాలు, నీటి వనరుల నిర్వహణ చట్టాలు పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించినందుకు కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్,రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్,దేవర శివ, అక్కల మల్లేష్ గౌడ్, మ్యాదరి రాజు, దుప్పల్లి మహిందర్, సంద శివ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరేయాలి..!

### - మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పిలుపు..!- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు గజ్వేల్ లో ఘన స్వాగతం..!

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 10, (తెలంగాణ పత్రిక):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయాలని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గజ్వేల్ ప్రజలకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మైనంపల్లి హనుమంతరావు కరీంనగర్ నుండి హైదరాబాద్ వెళ్తూ గజ్వేల్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శ్రీకాంత్ రావు సైన్యం మైనంపల్లి హనుమంతరావుకు ఘన స్వాగతం పలికారు. గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హనుమంతరావును శాలువాలతో పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండాను ఎగరవేసేంతవరకు కాంగ్రెస్ కార్యకర్తలు కంకణ బద్దులై పని చేయాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కోసం బండారు శ్రీకాంత్ రావు సైన్యం ఒక పరీక్షల భావించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈరోజు నుంచే మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, టీపీసీసీ కార్యదర్శిలు నాయిని యాదగిరి, గోపాలరావు పంతులు, గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు మోహన్ అన్న గారి రాజిరెడ్డి, గజ్వేల్ పట్టణ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, రెండో వార్డు అధ్యక్షులు కప్ప భాస్కర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల ప్రవీణ్, మహమ్మద్ ఫరూక్ జానీ, మామిడి కృష్ణ నాయకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో వికలాంగుల మహా ధర్నా..



**కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10.**సోమవారం నాడు దేశ రాజధాని కొత్త ఢిల్లీలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం జరిగింది ఈ ధర్నాకు దేశవ్యాప్తంగా ఉన్నటువంటి రాజకీయ పార్టీల ఎంపీలు వచ్చి మద్దతు ఇవ్వడం జరిగింది సిపిఐఎం పార్టీ ఎంపీలు సిపిఐ ఎంపీలు డిఎంకె పార్టీ ఎంపీలు ఎన్సిపి పార్టీ ఎంపీలు మమతా బెనర్జీ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ముస్లిం లీగ్ పార్టీ ఎంపీలు తదితర పార్టీల ఎంపీలు వచ్చి మద్దతు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా నుంచి వికలాంగులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర సహాయ కార్యదర్శి యే.శాల గంగాధర్ మాట్లాడుతూ. కేంద్ర బిజెపి ప్రభుత్వం సబ్కా వికాస్ సబ్కా సార్ అనే నినాదంతో మూడుసార్లు అధికారంలోకి వచ్చినప్పటికీ దేశంలో ఉన్నటువంటి వికలాంగుల పట్ల వివక్షత చూపుతూ చిన్న చూపుతో నెలకు 300 మాత్రమే పెన్షన్ ఇస్తూ పెద్దపెద్ద మాటలు చెబుతూ దేశాలు తిరుగుతున్నారు ప్రధానమంత్రి గారు కానీ దేశంలో ఉన్నటువంటి వికలాంగుల సమస్యలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేదలైనటువంటి వీరి సమస్యల పట్ల సరైన దశ దిశలో పనిచేయటం లేదు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి 300 స్థానంలో నెలకు 5000 పెన్షన్ ఇవ్వాలి ప్రతి వికలాంగుడికి సంవత్సరానికి 200 ఉపాధి హామీ పని దినాలు కల్పించాలి పట్టణాలలో కూడా ఉపాధి హామీ పనిని కల్పించాలి ప్రతి వికలాంగుడికి అంతోదయ కార్డు ద్వారా నెలకు 35 కిలోల బియ్యాన్ని ఇవ్వాలి వికలాంగులకు ప్రతి వికలాంగుడు ఇల్లు నిర్మించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇవ్వాలి తదితర సమస్యలు పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గంపల శంకర్ జిల్లా కోశాధికారి రామ్ పటేల్ జిల్లా నాయకులు నాగనాథ్ పటేల్ సాయిలు సాయినాథ్ చింటూ ఎల్లయ్య జగన్ రాజు రాములు తదితరులు పాల్గొన్నారు....




## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు

### కార్యక్రమానికి హాజరైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆత్రం సుగుణక్క



**నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10:–** ఉమ్మడి కరీంనగర్– మెదక్– నిజామాబాద్– ఆదిలాబాద్ జిల్లాల శాసనమండలి పట్టభద్రుల స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు. అభ్యర్థి నరేందర్ రెడ్డికి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. అంతక ముందు సుగుణక్కను నరేందర్ రెడ్డి శాలువాతో సన్మానించి తన విజయంలో భాగస్వాములు కావాలని కోరారు. నామినేషన్ కార్యక్రమం అనంతరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క నేతృత్వంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం సుగుణక్క మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన చేపడుతోందని, ప్రధానంగా డీఎస్సీ ద్వారా 11 వేల ఉద్యోగాల భర్తీ, ఉద్యోగ నోటిఫికేషన్లు, టీచర్లకు ప్రమోషన్లు, టీచర్ల బదిలీలు చేపట్టటం జరిగిందని అన్నారు. విద్యార్థులు నిరుద్యోగులు, ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల హామీలు నెరవేర్చడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక అద్భుతమైన విద్యా వ్యవస్థను ఏర్పాటు చేయటానికి ప్రత్యేక కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగ, ఉద్యోగ, పట్టభద్రుల సమస్యలపై పోరాడే వ్యక్తి నరేందర్ రెడ్డి కి పట్టభద్రులు అందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసనమండలికి పంపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, రాష్ట్ర నాయకులు, కరీంనగర్ గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీమంత్రి వేణుగోపాల చారి, ఆదిలాబాద్, బోథ్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ లు కంది శ్రీనివాస్ రెడ్డి, ఆడే గజేందర్, మాజీ ఎంపీ సోయం బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దేవాలయాల నిర్మాణం కోసం భూమిపూజ

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 10, (తెలంగాణ పత్రిక):**గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శివాలయం, రామాలయం ఆలయాల నిర్మాణం కోసం మనోహరాబాద్ మండలం లోని ముప్పిరెడ్డిపల్లి లో భూమిపూజ నిర్వహించారు. సోమవారం గ్రామంలో తాజా మాజీ సర్పంచి ప్రభావతి పెంటన్న గ్రామస్థులతో కలిసి వేద పండితులు వేణు శర్మ తో కలిసి ముగ్గుపోసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో శివాలయం, రామాలయం ఏర్పాటు చేసుకోడం సంతోషంగా ఉందని తెలిపారు. గ్రామస్థులు మాజీ సర్పంచ్ సంజీవ్ రెడ్డి, నర్సింలు, సత్యనారాయణ, మహిపాల్, వెంకటేష్, నాగరాజు, పద్మయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## 25 క్విం.ల పిడిఎస్ రైస్ పోలీసులు పట్టివేత

### బియ్యం,బొలెరో స్వాధీనం
### -4.పై కేసు నమోదుఎస్సై రమేష్ బాబు

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 10: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు అక్రమ పిడిఎస్ రైస్ ను సోమవారం పట్టుకున్నారు. ఈ మేరకు ఎస్సై రమేష్ బాబు వివరాలు వెల్లడించారు.నమ్మదగిన సమాచారం మేరకు మండలంలోని వావిలాల క్రాస్ రోడ్డు వద్ద పిడిఎస్ రైస్ తో వెళ్తున్న బొలెరో వాహనం అడ్డగించి పట్టుకున్నాం.
పరిశీలించగా 50 బస్తాల(25 క్వింటాల్)ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యం లభ్యమయ్యాయి.బొలెరో తో పాటు బియ్యాన్ని స్వాధీనం చేసుకుని బానోతు రాము,గుగులోతు ప్రశాంత్, కావటి శ్రీనివాస్, మార్త యుగంధర్ అనే నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.



# గూడూరు మండలంలోని పాఠశాలలలో ఆకస్మిక తనిఖీలు

## జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ. రవీందర్ రెడ్డి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ. రవీందర్ రెడ్డి, నేడు గూడూరు మండలంలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా జ్యోతిబాపూలే బాలికల గురుకులం సందర్శించి, 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. అపార్ జనరేషన్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. తదుపరి ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి, పదవ తరగతి విద్యార్థుల సన్నద్ధతను పరిశీలించారు. ఆ తర్వాత ప్రైవేట్ పాఠశాల అరవింద విద్యాలయాన్ని సందర్శించి, విద్యార్థులకు అపార్ ఐడి సమకూర్చడంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని కరస్పాండెంట్ కు సూచించారు. అదేవిధంగా పొనుగోడు ఉన్నత పాఠశాలను సందర్శించి, పిల్లల సామర్థ్యాలను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల పరీక్షల సన్నద్ధతకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గూడూరు మండలంలో అన్ని ఉన్నత పాఠశాలలు పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలని, 10/10 గ్రేడ్లను సాధించాలని విద్యార్థులకు ఉ




పాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ క్రమంలో ఎం జే పి. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రాధిక, ఆశ్రమ బాలికలు ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ లలితా కుమారి, ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ పింగిలి శ్రీనివాస్, పొనుగోడు పాఠశాల హెడ్మాస్టర్ సురేష్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి చంద్రశేఖర్ అజాద్, మండల విద్యాశాఖ అధికారి రవికుమార్, జిల్లా స్టాటిస్టికల్ అధికారి పూర్ణచందర్ డీఈఓ గారి వెంట ఉన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

## ఇద్దరి వ్యక్తుల అరెస్టు రిమాండ్
## గంభీరావుపేట ఎస్ ఐ ఎల్ శ్రీకాంత్

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో తక్కువ ధరకు ప్రభుత్వం సరఫరా చేయు పిడిఎస్ బియ్యం కొని ఎక్కువ ధరలకు అమ్ముకునేందుకు తీసుకు వెళుతున్న కొత్తపల్లి గ్రామానికి చెందిన దిడ్డి స్వామి తండ్రి రాజ మల్లయ్య, వయస్సు 44 కులం పేరుక గ్రామం రాజుపేట ఇంకొకరు మురికి శ్రీనివాస్ తండ్రి లక్ష్మయ్య, వయస్సు 54 కులం వైశ్య, గ్రామం కొత్తపల్లి అను వారి ఇద్దరిని పట్టుకుని వారి వద్ద నుండి ఒక క్వింటాల్ పిడిఎస్ బియ్యం ను




మరియు యాక్టీవ వాహనం ను స్వాధీన పరుచుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసి ఇద్దరిని రిమాండ్ కు పంపించడం జరిగిందని ఎస్సై శ్రీకాంత్ తెలిపినారు

# షాపింగ్ మాల్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 10, (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని గజ్వేల్ పట్టణంలో సోమవారం టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావుతో కలిసి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఎస్సార్ షాపింగ్ మాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్ నిర్వాహకులు బండ్ల వేణుగోపాల్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనతి కాలంలోనే షాపింగ్ మాల్ ప్రజాదరణ పొంది మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శులు నాయిని యాదగిరి, గోపాల్ రావు పంతులు, మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సిద్దిపేట నియోజకవర్గం ఇన్చార్జి పూజల హరికృష్ణ, దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షులు మోహన్ అన్న గారి రాజిరెడ్డి, గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ పట్టణ సేవాదళ్ అధ్యక్షులు



సయ్యద్ బాబా, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ రెండో వార్డు అధ్యక్షులు కప్ప భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి కృష్ణ, మన్నే కృపాకర్, నాయకం శ్రీనివాస్ ఎస్సార్ షాపింగ్ మాల్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివపార్వతుల కల్యాణోత్సవం...

## - ప్రత్యేక పూజలు చేసిన
## స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్

**నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక):**మండల పరిధిలోని పిప్రి గ్రామంలో సోమవారం శివ పార్వతుల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. గత మూడు సంవత్సరాల క్రితం గ్రామంలో నిర్మించబడిన శివాలయంలో ప్రతి ఏటా ఆనవాయితీగా శివపార్వతుల కళ్యాణాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం మహిళలు, శివ భక్తులు మంగళ హారతులతో గ్రామంలో శోభయాత్ర నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య శివపార్వతుల కల్యాణం కనులపండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ హాజరై స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొనడంతో పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యేను శివ మాల ధరించిన భక్తులు



ఘనంగా సన్మానించారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ రెడ్డి, సాంప్లీ రమేష్, తేలు విలాస్, నన్నం ముత్యం, రాజేశ్వర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# దిగువన గోదారి.. ఎగువకు చేరేనా?
# ఆందోళనలో జిల్లా రైతులు..?

సిరిసిల్ల: దిగువన గోదావరి జలాలు ఎల్లంపల్లి ఎత్తిపోతల ద్వారా మధ్యమానేరుకు వచ్చి చేరుతున్నాయి. కాళేశ్వరం లింక్-3లో మధ్యమానేరు నుంచి ఎగువమానేరుకు నీటి తరలింపులో అసంపూర్తి పనులతో సింగసముద్రం వరకు తరలించే వీలుంది. వర్షపాతంలోనూ జిల్లాలో నేటికి 430.7మి.మీ.లు కురవాల్సి ఉండగా 345.7 మి.మీ. మాత్రమే కురిసింది. మెట్ట ప్రాంతంలో వర్షాధారంగా ఎక్కడా చెరువులు నిండలేదు. గోదావరిలోకి వరదనీరు వచ్చిచేరుతుండటంతో ఎత్తిపోతల ద్వారా నంది పంపుహౌస్ నుంచి మధ్యమానేరుకు నీటిని తరలిస్తున్నారు. ప్రస్తుతం మధ్యమానేరులో 7.66 టీఎంసీల నీరుంది. ఇది 15 టీఎంసీలు చేరిన తర్వాతే దిగువ మానేరు, అన్నపూర్ణ జలాశయాలకు తరలించే వీలుంది. ఎగువమానేరు జలాశయం సామర్థ్యం రెండు టీఎంసీలు. ప్రస్తుతం దీనిలో నీటి నిల్వ 0.42 టీఎంసీలు మాత్రమే ఉంది. దీనిలోకి వరదనీరు అంతంత మాత్రమే. గతేడాది ఈ సమయానికి జలాశయంలో ఒక టీఎంసీపైన నీరుంది. ఈఏడాది చెప్పుకోదగ్గ నీటిధారలే లేవు. ఈ జలాశయం కింద గంభీరావుపేట,ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మండలాలల్లో 40వేల ఎకరాలకు సాగు విస్తీర్ణం ఆధారపడి ఉంది. మల్లన్నసాగర్ ప్రధాన కాల్వకు యూటీ నుంచి కూడెల్లివాగులోకి నీటిని విడుదల చేయడం ద్వారా ఎగువమానేరుకు నీరు చేరే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం మల్లన్నసాగర్కు నీటి తరలింపే సందిగ్ధంలో ఉంది. జిల్లా మొత్తం 666 చెరువులున్నాయి. వేములవాడ, వేములవాడ గ్రామీణ, కోనరావుపేట మండలాల్లోని 27 చెరువుల్లో మాత్రమే 75శాతం నీరుంది. మిగతా వాటిలో 25శాతం కూడా నీరు చేరలేని పరిస్థితి ఉంది. చందుర్తి మండలంలో అత్యధికం, బోయినపల్లి, వేములవాడ, సిరిసిల్ల, తంగళ్లపల్లి, ముస్తాబాద్, ఇల్లంతకుంట మండలాల్లో మాత్రమే సగటుకు మించి వర్షపాతం. మిగతా మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. కాళేశ్వరం ప్రాజెక్టు లింక్-3లో ప్రధానమైన తొమ్మిదో ప్యాకేజీలోని మల్కపేట పంపుహౌస్లో గతేడాదే



మే, జూన్ నెలలో రెండు మోటార్ల ట్రయల్ రన్ ప్రారంభానికి సిద్ధం చేశారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో దీని ఊసేలేకుండా పోయింది. మధ్యమానేరులో 15 టీఎంసీల పైన నీరు చేరితే.. వెనక జలాల నుంచి మల్కపేట పంపుహౌస్కు నీటిని తరలిండం సులభం అవుతుంది. అక్కడి నుంచి కాల్వ ద్వారా ఎల్లారెడ్డిపేట మండలంలోని మైసమ్మ చెరువు, అక్కడి నుంచి గంభీరావుపేటలో సింగసముద్రం చెరువుకు కాల్వ ద్వారా నిటిని తరలించవచ్చు. ఇక్కడి వరకు కాల్వ పనులు పూర్తయ్యాయి. ఫేజ్-2లో సింగసముద్రం నుంచి ముస్తాఫానగర్లో 2 టీఎంసీల సామర్థ్యం ఉన్న బట్టల చెరువులోకి తరలించే పనులు అసంపూర్తిగా ఉన్నాయి. మెట్టప్రాంతం కావడంతో జిల్లాలో జలాశయాలు, చెరువులకు నీరుచేరితే భూగర్భజలాలు నిలకడగా ఉంటాయి. వాటిపైనే పంటల సాగు ఆధారపడుతుంది.

# అధికార పార్టీ మంత్రులకు ఒక న్యాయం, సామాన్యులకు ఒక న్యాయమా?

## స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక)** :కరీంనగర్ పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ నామినేషన్ ప్రక్రియ ఉద్రిక్తతకు దారి తీసింది. నామినేషన్ వేయడానికి వెళ్లిన అధికార పార్టీ మంత్రులకు ఒక న్యాయం సామాన్యులకు ఒక న్యాయమాని మండిపడ్డ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్. రెండు వర్గాల మధ్య పోటా పోటీగా ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులు నామినేషన్లు వేసే క్రమంలో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ నామినేషన్ దాఖలు చేసి బయటికి వస్తున్న క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ సమర్పించడానికి పీసీసీ ప్రెసిడెంట్,మంత్రులతో కలిసి కలెక్టర్ కార్యాలయం లోపటికి వాహనాలలో వెళ్లడంపై సర్దార్ రవీందర్ సింగ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రెండు వర్గాల కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేసిన కార్యకర్తలు. పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టి, నామినేషన్ల ప్రక్రియ యదావిధిగా కొనసాగేలా చర్యలు తీసుకున్నారు. అధికార పార్టీ మంత్రులకు ఒక న్యాయం, సామాన్యులకు ఒక న్యాయం అంటూ సర్దార్ రవీందర్ సింగ్ విమర్శించారు. ఎన్నికల నియమాలని ఉల్లంఘించిన మంత్రులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎన్నికల



రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా ఎమ్మెల్సీ స్థానాన్ని గెలుపొందాలని అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నిర్మల్ నడిబొడ్డున వెలగని విద్యుత్ దీపాలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 10:-** నిర్మల్ పట్టణంలో వెలగని విద్యుత్ దీపాలు చాలా చోట్ల దర్శనమిస్తూ కనిపిస్తుంటాయి ఎన్నిసార్లు పత్రికల్లో వచ్చిన అధికారులు మాత్రం విద్యుత్ దీపాలు ఎక్కడ వెలగడం లేదో అక్కడ సరి చేసే ప్రయత్నాలు మాత్రం చేయడం లేదు. పట్టపగలే దొంగలు పేట్రేగిపోతున్న సందర్భంలో రాత్రుల్లో అసలు ఎవరు ఎక్కడ ఎలా సంచరిస్తూ ఉంటారో తెలియని పరిస్థితి. పట్టణంలో చాలా చోట్ల విద్యుత్ దీపాలు వెలగవు లక్షల వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలకు చేపడుతున్నాం అని గతంలో అనేకసార్లు మున్సిపల్ కార్యాలయ అధికారులు తెలిపినప్పటికీ ఇప్పటికీ చాలా చోట్ల వెలగని విద్యుత్ దీపాల కిందే వాహనాలు, పాదచారుల రాకపోకలు మరోవైపు పశువుల సైతం సంచరిస్తూ ఉంటాయి. అలాంటిది ఏకంగా మంచిర్యాల చౌరస్తా గా పిలవబడే శివాజీ చౌక్ లో వేల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసినటువంటి విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో రాత్రి ఆరు దాటింది



అంటే చీకటి మయంగా మారిపోతుంది అదే రూట్ లో అధికారులు సైతం వారి వాహనాలతో వెళుతుంటారు తప్పితే పట్టణవాసులకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి రాత్రి వేళల్లో కలిగే ఇబ్బందులను మాత్రం పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచిర్యాల చౌరస్తాలో ఉన్న విద్యుత్ దీపాలు వెలిగేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# అర్చకుని పై దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

## ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు
## గంభీరావుపేట గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గ్రామ పురోహితులు జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ జిల్లా అర్చక సంఘం పాలకవర్గంతో కలిసి పత్రిక సమావేశంలో మాట్లాడుతూ చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు రంగ రాజన్ పై జరిగిన దాడి అమానుషమని దాడిని తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ, గౌరవ అధ్యక్షులు కొండమాచార్య, వేములవాడ మండల అధ్యక్షులు లక్ష్మీకాంత శర్మ, సీతారాములు, ఉపాధ్యక్షులు బిట్టుకూరు



గోపి, జిల్లా ప్రధాన కార్యదర్శి పరాంకుశం రమేష్, కోశాధికారి కందాలై వెంకటరమణాచార్యుల తోపాటు పలువురు పాల్గొన్నారు.

# రుణ లక్ష్యం భళా.. మంజూరులో డీలా!



కొత్తగూడెం: ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతులకు పెట్టుబడి.. భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం పంట రుణాలందిస్తోంది. వార్షిక రుణ ప్రణాళికల్లో పంట రుణ లక్ష్యాలను భారీగా నిర్ణయిస్తున్నా.. వాటిని సాధించటంలో బ్యాంకర్లు తడబడుతున్నారు. పంట రుణాలను సర్కారు మాఫీ చేస్తుందని రైతులు తమ ఖాతాలను పునరుద్ధరించుకోవటం లేదని, అందుకే కొత్త రుణాలు ఇవ్వలేకపోతున్నామని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది ప్రభుత్వం పంట రుణాలు మాఫీ చేయటంతో నిర్దేశించిన లక్ష్యం మేరకు బ్యాంకర్లు రుణాలిస్తారనే ఆశతో అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ వానాకాలంలో 5.74 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతాయని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. ఇప్పటికే పత్తి పంట అంచనాలకు మించి సాగైనట్లు చెబుతున్నారు. ఇతర పంటల సాగుకు అన్న దాతలు సన్నద్ధమవుతున్నారు. కొన్నేళ్లుగా ప్రభుత్వం పంట రుణాలను మాఫీ చేస్తుందనే ఆశతో రైతులు తమ ఖాతాలను పునరుద్ధరించుకోలేదు. పెట్టుబడి సాయానికి వడ్డీ వ్యాపారులను ఆశ్రయించారు. జిల్లాలో 28,018 రైతుల ఖాతాలకు సంబంధించి రూ.లక్షలోపు రుణాలను ప్రభుత్వం ఇటీవల మాఫీ చేసింది. ఈనెలాఖరులోపు రూ.లక్షన్నర లోపు, పంద్రాగస్టు నాటికి రూ.2లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో వానాకాలం, యాసంగి సాగుకు కలిపి రైతులకు రూ.2,477.27కోట్ల పంట రుణాలివ్వాలని లక్ష్యం నిర్ణయించగా.. రూ.1,354.31 కోట్లు (54.67శాతం) మాత్రమే ఇచ్చారు.

# కుక్కల నియంత్రణ చర్యలు శూన్యం!

కరీంనగర్:కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో వీధి కుక్కలు పరుగులు పెట్టిస్తున్నాయి. ఉదయం, సాయంత్రం పూట వీధులలో తిరుగుతూ రాకపోకలు సాగించే వృద్ధులు, పిల్లలు, మహిళల వెంట పడుతున్నాయి. రాత్రి అయితే అరుపులుతో గోల చేస్తున్నాయి. నగరంలోని బోయవాడ, సిక్కువాడీ, వావిలాలపల్లి, సప్తగిరికాలనీ, కట్టరాంపూర్, భగత్‌నగర్, శివాజీనగర్, కిసాన్‌నగర్ ప్రాంతాల్లో పలువురిపై దాడికి దిగాయి. ఓ డివిజన్ కార్పొరేటర్ నడుచుకుంటూ వెళ్తుండగా వెనక్కి నుంచి వచ్చి కరుస్తుండటంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. పురపాలక శాఖ ఆదేశాల మేరకు వీధికుక్కల నియంత్రణకు కమిటీ వేయాలని, శస్త్ర చికిత్సలు ప్రారంభించాలని ఆదేశించినా ఆ దిశగా ఎక్కడా చర్యలు కనిపించడం లేదు. యానిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ), జంతు సంరక్షణ బోర్డు ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం వీధి కుక్కల సంఖ్య తగ్గించేందుకు శస్త్ర చికిత్సలు చేస్తారు. గతేడాది మార్చిలో టెండర్లు పిలవగా ఆ సమయంలో 821 శునకాలకు సంతానోత్పత్తి కలగకుండా ఆపరేషన్లు చేశారు. దీనిపై ఫిర్యాదు అందడంతో అప్పటి నుంచి



ఇప్పటివరకు పూర్తిగా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలోనే ఫిర్యాదులు అధికంగా వస్తుండటం, ప్రభుత్వం ఆదేశించడంతో ఇటీవల కమిషనర్ పశు వైద్యశాలలో ఉన్న ఏబీసీని పరిశీలించారు. అక్కడ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. మరో వైపు టెండర్ ప్రక్రియ కూడా చేయాల్సి ఉంది. కుక్కల నియంత్రణకు మూడు, నాలుగు రోజులలో శస్త్రచికిత్సలు ప్రారంభిస్తాం. సంబంధిత ఏజెన్సీతో మాట్లాడాం.